అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 23-8-2023

సంపుటి : 9 | సంచిక : 234 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

కమ్యూనిస్టులం కలిసే నడుస్తాం

వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక శక్తులతో ముందుకెళ్తాం

- బీఆర్ఎస్ ఏకపక్షంగా అభ్యర్థులను ప్రకటించడం సరికాదు
- కమ్యూనిస్టులేకుంటే మునుగోడులో గెలిచే వారా?
- ఆ రోజు బీజేపీ గెలిస్తే ఈరోజు మీ పరిస్థితి ఎలా ఉండేది...
- సీఎం కేసీఆర్ వివరణివ్వాలి : సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడి డిమాండ్
- బీజేపీ పట్ల బీఆర్ఎస్ వైఖరేమిటీ : తమ్మినేని
- బీఆర్ఎస్‌ది రాజకీయ అవకాశవాదం : కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసే పోటీ చేస్తాయని ఆ పార్టీల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. కలిసొచ్చే వామపక్ష, లౌకిక, అభ్యుదయ, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ముందుకెళ్తామని చెప్పారు. ఏకపక్షంగా బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడం సరైంది కాదన్నారు. సీఎం కేసీఆర్ అవకాశవాదంతో పొత్తు ధర్మాన్ని పాటించలేదనీ, దీనిపై వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల్లేకుంటే మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచేవారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ రాజకీయ వైఖరిలోనే మార్పు వచ్చిందనీ, లేదంటే పొత్తు వైఫల్యానికి కారణాలేంటో చెప్పాలని కోరారు. ఈ పరిణామాలను ప్రజలు అర్థం చేసుకుని వామపక్ష పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో మంగళవారం సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర ...11లో



రాజకీయంగా మేం పూర్తి స్పష్టతతో ఉన్నాం. మతోన్మాద, ప్రజా వ్యతిరేక బీజేపీని గద్దె దింపడం మా లక్ష్యం. మునుగోడు ఉప ఎన్నికలో మేం దీనికి కట్టుబడే బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చాం. బీఆర్ఎస్ కూడా బీజేపీని వ్యతిరేకిస్తున్నామని ప్రకటించడంతో కలిసి నడవాలని భావించాం. భవిష్యత్‌లో కూడా కలిసే నడుస్తామని స్వయంగా సీఎం కేసీఆరే అనేక వేదికలపై చెప్పారు. ఇప్పుడు ఆపార్టీ వైఖరిలో ఎందుకు మార్పు వచ్చిందో, వామపక్షాలతో పొత్తు ఎందుకు వద్దనుకున్నారో స్పష్టత నివ్వాల్సింది, ప్రజలకు సమాధానం చెప్పాల్సింది బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆరే. బుధవారం జరిగే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, ఈనెల 27న జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దీనిపై కూలంకషంగా చర్చించి, భవిష్యత్ రాజకీయ వ్యూహాన్ని ఖరారు చేసుకుంటాం. అప్పుడూ, ఇప్పుడూ మా వైఖరి బీజేపీ ప్రమాదం నుండి దేశాన్ని రక్షించడమే...దానిలో ఎలాంటి మార్పు లేదు.

\- వామపక్షాలు

కాంగ్రెస్సే గెలుస్తుంది

రూ.4 వేల పెన్షన్ ఇస్తుంది

- రూ. 500లకే గ్యాస్ సిలిండర్
- రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- రైతులకు రెండు లక్షల రుణమాఫీ
- పేదల ఇంటికి నిర్మాణానికి రూ.5లక్షలు
- ఆరోగ్య శ్రీ ద్వారా ఐదు లక్షలు
- కేసీఆర్ రైతు వ్యతిరేకి
- ఆయన సీఎం అయ్యాక 88 వేల మంది రైతులు చనిపోయారు
- రాజధాని చుట్టు పదివేల ఎకరాలు ఆక్రమించుకున్నారు
- తన కుటుంబానికి లక్షల కోట్లు దోచి పెడుతున్నారు: రేవంత్‌రెడ్డి




నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నెలకు రూ.4వేల పెన్షన్ ఇచ్చి తీరుతామన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడి కార్మికులకు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు, ఫైలేరియా, డయాలిసిస్ రోగులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసంలో చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, బీజేపీ మాజీ జెడ్పీటీసీ రవీందర్, పలువురు మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయన్న కేసీఆర్... పేదల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర హామీలిచ్చినా ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించని పరిస్థితి నెలకొందన్నారు. 'వరి వేస్తే ఉరే' అని చెప్పిన రైతు వ్యతిరేకి కేసీఆర్...ఆయన సీఎం అయ్యాక రాష్ట్రంలో 88వేల మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ...5లో


కారుచిచ్చు

తుమ్మల అనుచరుల మంతనాలు

- కాంగ్రెస్‌లో చేరాలని మాజీ మంత్రిపై ఒత్తిడి
- మైనంపల్లి దారెటు.. • రాజయ్య కంటతడి.. విధేయుడిగానే ఉంటా..!
- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ కాంగ్రెస్‌కు దరఖాస్తు
- వ్యూహాత్మకంగా కేసీఆర్ అడుగులు
- పొంగులేటిని దెబ్బతీసేందుకు పన్నాగం!
- కొత్తగూడెం బీజేపీ నేత కోనేరుకు గాలం
- సత్తుపల్లి కాంగ్రెస్ నేతకు 'కమ్యూనిటీ' బ్రేక్



బీఆర్ఎస్ వందరోజుల ముందుగానే టిక్కెట్లు ప్రకటించడం ఆపార్టీకి ఏమేరకు మేలు చేస్తుందో కానీ అసంతృప్తులు మాత్రం ఆగ్రహంతో ఉన్నారు. 'కారు'చిచ్చు తీవ్రం కాకముందే పరిస్థితులను చక్కదిద్దుకునేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. 2014, 2018 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకే స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్‌ను ఈసారి ఎలాగైనా మెరుగైన ఫలితాల దిశగా నడిపించాలని కేసీఆర్ అన్ని స్థానాలకు ముందుగానే అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో పాలేరు టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి ఇవ్వడంతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు భవిష్యత్ కార్యాచరణపై మంగళవారం మంతనాలు జరిపారు. అదేవిధంగా హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు.. తాను, తన తనయుడు పోటీలో ఉంటామంటూ త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తామని చెపుతున్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ కాంగ్రెస్ తరపున దరఖాస్తు చేసుకున్నారు. పటాన్‌చెరు టికెట్ ఆశించిన నేలమధు మెదక్ జిల్లాలో బీసీ ఉద్యమం చేస్తానని శపథం చేశారు. తాటికొండ రాజయ్య కన్నీరు మున్నీరవుతున్నారు. మరోవైపు ఒకచోట చోటుచేసుకునే నష్టాన్ని మరో చోట భర్తీ చేసుకోవాలనే యోచనతో బీఆర్ఎస్ పావులు కదుపుతోంది.



ఆ 17 నిమిషాలే కీలకం !

చంద్రయాన్-3

వివరాలు 11లో..

సాఫ్ట్ ల్యాండింగ్‌కు సర్వం సిద్ధం

- నేడు అపురూప ఘట్టం ఆవిష్కరణకు ఇస్రో ఏర్పాట్లు
- 27కి వాయిదా పడే అవకాశాలు.. : అధికారులు

ఢిల్లీ పోలీసుల అత్యుత్సాహం

సీపీఐ(ఎం) కార్యాలయంలో కార్యక్రమాల అడ్డగింత

- ప్రతిఘటనతో వెనకడుగు...
- జాతీయ పార్టీ కార్యాలయంలో సమావేశాలను అడ్డుకోవటం దుర్మార్గం
- ఈసీకి ఫిర్యాదు చేస్తాం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ పోలీసులు మళ్లీ అత్యుత్సాహం ప్రదర్శించారు. సీపీఐ(ఎం) కార్యాలయం(హరి కిషన్ సింగ్ సుర్జీత్ భవన్)లో కార్యక్రమాలు అడ్డుకునేందుకు యత్నించారు. ప్రతిఘటనతో ఢిల్లీ పోలీసులు వెనుదిరిగారు. జాతీయ పార్టీ కార్యాలయంలో సమావేశాలను అడ్డుకోవడంపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని సీపీఐ(ఎం) నేతలు పేర్కొన్నారు. హరికిషన్ సింగ్ సూర్జిత్ (హెచ్ కె ఎస్) భవన్ వద్ద సీపీఐ(ఎం) కార్యక్రమాలకు అంతరాయం కలిగించేందుకు ...5లో

ముందుంది ధరల మంటే..

ద్రవ్యోల్బణం ఇంక పెరగొచ్చు.. : ఆర్థిక మంత్రిత్వ శాఖ హెచ్చరిక



న్యూఢిల్లీ : ఇప్పటికే నింగినంటిన ధరలతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతుంటే.. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మరో బాంబు పేల్చింది. కూరగాయలు, పప్పులు, నూనెలు, ఉల్లి, టమాట ధరలు ఎగిసపడగా.. వచ్చే నెలల్లో మరింత పెరగొచ్చని హెచ్చరించింది. రాబోయే కొన్ని నెలల్లో ద్రవ్యోల్బణం సూచీ మరింత పైకి ఎగబాకుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం తన నెలవారి రిపోర్ట్‌లో విశ్లేషించింది. దేశీయంగా నెలకొన్న అనిశ్చితుల కారణంగా రానున్న కొన్ని నెలల పాటు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. కాగా.. అది తాత్కాలికమేనని ఆర్థిక శాఖ పేర్కొంది. ప్రభుత్వ ముందస్తు చర్యలు, తాజా పంటల రాక కారణంగా ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఆహార ద్రవ్యోల్బణం తాత్కాలికంగానే ఉండొచ్చుని అంచనా వేసింది. "ముందస్తు రుతుపవనాలు కారణంగా టమాటా ధరలు పెరిగాయి.

2022-23 ఖరీఫ్‌లో ఉత్పత్తి లోపం కారణంగా పప్పుధాన్యాల ధరలు కూడా పెరిగాయి." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుత ఏడాది జులైలో కూరగాయలు, ఇతర వంట సరుకుల ...11లో



నిన్న టమాటా...నేడు ఉల్లి

- ధరల ఘాటుతో మోడీ ఉక్కిరిబిక్కిరి
- ఎన్నికలపై ప్రభావం చూపవచ్చని ఆందోళన
- దిద్దుబాటు చర్యల్లో అధికారులు

వివరాలు 11లో..

నిబంధనల ప్రకారం దుకాణాలు

- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- ఇతర రాష్ట్రాల మద్యాన్ని నియంత్రించాలి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మద్యం దుకాణాలు దక్కించుకున్న వారందరూ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ రూపొందించిన నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని నియంత్రించాలని సూచించారు. రాష్ట్ర సరిహద్దు వెంట ఉన్న చెక్ పోస్ట్‌లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. నకిలీ మద్యం తయారీ, అమ్మే వ్యక్తులపై పీడీయాక్టు ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మద్యం దుకాణాల కేటాయింపు విజయవంతంగా పూర్తి చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులను రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫరూకీ, జాయింట్ కమిషనర్ శాస్త్రి, డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, సహాయ కమిషనర్లు చంద్రయ్య గౌడ్, శ్రీనివాస్, అధికారులు సత్యనారాయణ, రవీందర్‌రావు, అరుణ్‌కుమార్, విజయ భాస్కర్‌గౌడ్, పవన్, విజయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

PITTI ENGINEERING LIMITED

Regd. Office: 6-3-648/401, IV Floor, Padmaja Landmark, Somajiguda, Hyderabad-500082, Website: www.pitti.in, Ph: 040-23312774, Email : shares@pitti.in, CIN: L29253TG1983PLC004141

షేర్ సర్టిఫికెట్లు పోయినవని తెలియజేయు ప్రకటన

కంపెనీ యొక్క దిగువ షేర్‌సర్టిఫికేట్లు పోయినవిగా /తప్పిపోయినవిగా రిపోర్టు చేయబడినది మరియు సదరు షేర్ సర్టిఫికెట్ల యొక్క హోల్డర్లు వాటి డూప్లికేట్ షేర్ సర్టిఫికెట్ల జారీకి కంపెనీని అభ్యర్థించారు. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు కంపెనీకి చెల్లుబాటగు అభ్యంతరం స్వీకరించనియెడల, దిగువ పేర్కొన్న వ్యక్తికి ధృవీకరణ పత్రాన్ని జారీచేయడానికి కంపెనీ ముందుసాగును. వాటి ధృవీకరణ పత్రం జారీ తరువాత ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్స్‌కు సంబంధించి కంపెనీ ద్వారా ఏలాంటి క్లెయింలు అనుమతించబడవు.

షేర్‌హోల్డర్ పేరు	ఫోలియో నెం.	సర్టిఫికేట్ నెం.	వరుస సంఖ్యలు	వాటాల సంఖ్య
శైలజ పెసర	00102601	102601	583001 - 583200	200
	00102832	102832	647401 - 647600	200

సదరు సర్టిఫికెట్లకు సంబంధించి క్లెయింను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, రిజిస్టర్డు ఆఫీస్ వద్ద కంపెనీకి అన్ని మద్దతు పత్రాలలో అతని/ఆమె/వారి క్లెయింను దాఖలు చేయాలి. ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజుల్లోపు చెల్లుబాటయ్యే మరియు చట్టబద్ధమైన క్లెయిం స్వీకరించని యెడల, పైన జాబితాలోని వ్యక్తికి అన్ని అవసరమైన ఫార్మాలిటీస్‌ను పూర్తిచేసిన తరువాత పోయిన షేర్ సర్టిఫికేట్‌కు బదులుగా ధృవీకరణ పత్రం జారీకి కంపెనీ ముందుకుసాగును మరియు ఏ ఇతర వ్యక్తి నుండి ఏలాంటి తదుపరి క్లెయిం స్వీకరించబడదు.

For Pitti Engineering Limited
సం/-
మేరీ మోనికా బ్రాగంజా
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్ (ఎఫ్‌సిఎస్: 5532)(FCS: 5532)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 22 ఆగస్టు, 2023

YETURU BIO-TECH LIMITED - Applicant Company

(CIN: U01120TG1994PLC017394)
Reg. Office: H.No.1714, G-1, Ground Floor, Yeturu Towers, A.C. Guards, Lakdikapool, Hyderabad – 500004, Telangana. Tel. +91 40 23314355
Mail id: yeturubiotech@gmail.com

మూలధనం వాటా తగ్గింపునకు సంబంధించి ప్రకటన
(కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 66 ప్రకారం సిఏ 17/66/హెచ్‌డిబి/2023 ప్రకారం)

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ "ఎన్‌సిఎల్‌టి" హైదరాబాద్ బెంచ్-1 వారు 7 జులై, 2023 తేదీన జారీ చేసిన ఆదేశాల మేరకు కంపెనీ యొక్క "మూలధనం వాటా తగ్గింపు" పథకమును ఆమోదించారు, దీనిలో ఆమోదించబడిన విషయములు దిగువ విధంగా చూపబడినవి:

"ఏటూరు బయో-టెక్ లిమిటెడ్ యొక్క జారీ చేయబడిన, సబ్‌స్క్రైబ్ చేయబడిన మరియు చెల్లించిన వాటా మూలధనం ఇకపై రూ.4,07,53,700/- (రూపాయలు నాలుగు కోట్ల ఏడు లక్షల యాభై మూడు వేల ఏడు వందలు మాత్రమే) దీన్ని 40,75,370 (నలభై లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై)తో భాగించగా ఈక్విటీ వాటా రూ.10/- చొప్పున వచ్చినది. ఈ విషయము యొక్క రిజిస్ట్రేషన్ నాటికి సబ్‌స్క్రైబ్ చేయబడిన మరియు పూర్తిగా చెల్లించిన వాటా మూలధనం ఇకపై రూ.4,07,53,700/- (రూపాయలు నాలుగు కోట్ల ఏడు లక్షల యాభై మూడు వేల ఏడు వందలు మాత్రమే) దీన్ని 40,75,370 (నలభై లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై)తో భాగించగా ఈక్విటీ వాటా రూ.10/- చొప్పున ఆర్డర్ యొక్క రిజిస్ట్రేషన్ తేదీ నుంచి మరియు తగ్గింపు యొక్క విషయము లేదా అలాంటి ఇతర తేదీకి అనుగుణంగా గౌరవ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జారీ చేయబడింది."

గౌరవ ఎన్‌సిఎల్‌టి వారు తేది: 7 జులై, 2023న జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ ప్రకటన జారీ చేయబడింది.

ఇంకనూ కంపెనీ ద్వారా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలు, హైదరాబాద్, తెలంగాణ వారి ద్వారా రిజిస్టర్ చేయబడిన వారి వద్ద ఉత్తర్వు ప్రతి యొక్క సర్టిఫైడ్ కాపీ 11 ఆగస్టు, 2023 తేదీన దాఖలు చేయబడింది.

for YETURU BIO-TECH LIMITED
Sd/-
Y. Sirish Reddy
Managing Director
DIN : 00089125

Date : 22/08/2023
Place : Hyderabad

NETTLINX — Your Power to Communicate

NETTLINX LIMITED, Registered office: 5-9-22, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State. India. Tel: +91-40-23232200 Fax. +91-40-23231610, E-mail : secretarial@nettlinx.com
URL : www.nettlinx.com | CIN: L67120TG1994PLC016930

30వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు యొక్క ప్రకటన

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కొనసాగుతున్న కోవిడ్-19 పెండమిక్ దృష్ట్యా మరియు కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ)చే జారీచేసిన సర్క్యులర్ నెం.14/2020 (తేది.8 ఏప్రిల్, 2020), సర్క్యులర్ నెం.17/2020 (తేది.13 ఏప్రిల్, 2020), సర్క్యులర్ నెం.20/2020 (తేది.5 మే, 2020), సర్క్యులర్ నెం.02/2021 (తేది.13 జనవరి, 2021), సర్క్యులర్ నెం.19/2021 (తేది.8 డిసెంబర్, 2021), సర్క్యులర్ నెం.21/2021 (తేది.14 డిసెంబర్, 2021) మరియు సర్క్యులర్ నెం.2/2022 (తేది.5 మే, 2022), సర్క్యులర్ నెం.10/2022 (తేది.28 డిసెంబర్, 2022) మరియు సర్క్యులర్ సెబీ/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/పిఓడి-2/పి/సిఐఆర్/2034/4 తేది.5 జనవరి, 2023 మరియు సర్క్యులర్ నెం.2/2022 (తేది.5 మే, 2022) (ఉమ్మడిగా ఎంసిఏ సర్క్యులర్లుగా పేర్కొనబడును) అనుసరించి మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ సర్క్యులర్")చే జారీచేసిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79 తేది.12 మే, 2020 మరియు సర్క్యులర్ నెం.సెబీ/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11 తేది.15 జనవరి, 2021 మరియు కంపెనీల చట్టం, 2013 (ది చట్టం) యొక్క నియమాలు మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్")ను అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా కంపెనీ యొక్క సభ్యుల 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) బుధవారం, 20 సెప్టెంబర్, 2023న ఉ.11.00గం.లకు ఐఎస్టీకి నిర్వహించబడును, వార్షిక రిపోర్టుతోసహా ఏజిఎం నోటీసును ఇమెయిల్ ద్వారా మాత్రమే కంపెనీ దీని సభ్యులు పంపిస్తుంది మరియు 28 జులై, 2023తేదినాటి నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే కంపెనీ యొక్క 30వ వార్షికసర్వసభ్య సమావేశం వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) వసతి ద్వారా బుధవారం, 20 సెప్టెంబర్, 2023న ఉ.11.00గం.లకు ఐఎస్టీకి నిర్వహించబడును.

పై పేర్కొన్న సర్క్యులర్లను అనుసరించి, ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టును ఇమెయిల్ ద్వారా మాత్రమే కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇ-మెయిల్ అడ్రస్‌లు నమోదుచేసిన అట్టి వాటాదారులకు పంపబడును. వీసి/ఓఏవిఎం వసతి ద్వారా మాత్రమే 30వ ఏజిఎంలో చేరడానికి మరియు పాల్గొనుటకు వాటాదారులకు అవకాశం ఉంది మరియు ఏజిఎం సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా మరియు ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార అంశాలపై వారి ఓటును వినియోగించవచ్చును. ఏజిఎంకు హాజరు అవుతున్న మరియు ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా లేదా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వివరణాత్మక సూచనలు ఏజిఎం నోటీసులో పేర్కొనబడినవి.

30వ ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.nettlinx.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వరుసగా www.bseindia.com మరియు www.nseindia.comపై అందుబాటులో ఉంటాయి.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20 మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 నియమాలను అనుసరించి తదుపరిగా ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) ద్వారా ఎలక్ట్రానిక్ విధానం (ఏజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్) ద్వారా కంపెనీ దీని సభ్యులకు వారిఓటును వినియోగించుటకు ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నది.

సభ్యులు గమనించాల్సిందేమనగా రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి శనివారం, 16 సెప్టెంబర్, 2023 (ఉ.9.00గం.లకు ఐఎస్టీ) ప్రారంభమగును మరియు మంగళవారం, 19 సెప్టెంబర్, 2023న (సా.5.00గం.లకు) ముగియును. ఈ వ్యవధిలోపు కటాఫ్ తేది అనగా బుధవారం, 13 సెప్టెంబర్, 2023న (రికార్డు తేది) నాటికి భౌతిక రూపంలో లేదా డిమేటీరియలైజ్ రూపంలో వాటాలను కలిగియున్న కంపెనీ యొక్క వాటాదారులు ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించవచ్చు. ఆ తరువాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మోడ్యూల్ డిసేబుల్ చేయబడును.

కటాఫ్ తేది: ఏజిఎంలో ఎలక్ట్రానిక్ రూపం ద్వారా ఓటు అర్హతను నిర్ణయించుటకు వ్యాపార గంటల ముగింపు బుధవారం, 13 సెప్టెంబర్, 2023

సదరు నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేది అనగా బుధవారం, 13 సెప్టెంబర్, 2023 నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనావ్యక్తి, helpdesk.evoting@cdslindia.com వద్ద అభ్యర్థనను పంపించుట ద్వారా లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవచ్చు. ఇష్యూయర్‌కు secretarial@nettlinx.org వద్ద ఆర్టీఏకు info@vccipl.com వద్ద పంపవచ్చు. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇప్పటికే రిజిస్టర్డు కాబడిన అట్టి వ్యక్తి అతని/ఆమె ఓటువేయుట కొరకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను/ పిన్‌ను ఉపయోగించుకోవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయంకు సంబంధించి ఏవేని సమస్యలను పరిష్కరించుటకు, సభ్యుల కొరకు తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు www.evotingindia.com యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద అందుబాటులోగల సభ్యుల కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను సభ్యులు పరిశీలించవచ్చును.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్& అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 లోని రూల్ 10తో చదువగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 అనుసరించి, కంపెనీ యొక్క 30వ ఏజియం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు బుధవారం, 13 సెప్టెంబర్, 2023 నుండి బుధవారం, 20 సెప్టెంబర్, 2023 వరకు (రెండు రోజులతోసహా) ముగిసియుండును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు
For NETTLINX LIMITED
సం/-
సాయిరాం గండికోట
కంపెనీ సెక్రటరీ& కాంప్లైన్స్ ఆఫీసర్
DIN:00140229

ప్రదేశం: హైదరాబాద్
తేది: 22-08-2023

---

nido HOME FINANCE

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)

రిజిస్టర్డ్ కార్యాలయం: 5వ అంతస్తు, టవర్ 3, వింగ్ 'B', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబై - 400070

బ్రాంచ్ రీలోకేషన్ నోటీసు

మేము, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు) మా నెల్లూరు బ్రాంచ్‌ను దిగువ పేర్కొన్న చిరునామాలో ఉన్న కొత్త ప్రాంగణానికి మారుస్తున్నాము, నవంబర్ 25, 2023.

నుండి అధికారిక కార్యకలాపాలు అమలు అవుతాయి.

ప్రస్తుత చిరునామా: 1వ అంతస్తు, శ్రీ చాముండేశ్వరి ప్లాజా, నెం.24-6-148, సరస్వతి నగర్, దర్గామిట్ట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్: 524003

కొత్త / రీలోకేషన్ చిరునామా: 3వ అంతస్తు, నెం 16-2.561, ఇందిరా భవన్ రోడ్, శంకర అగ్రహారం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్: 524303

మా ప్రస్తుత కస్టమర్‌లు దిగువ పేర్కొన్న సంప్రదింపు వివరాలపై మా కేంద్రీకృత కస్టమర్ సర్వీస్ డెస్క్‌ని సంప్రదించవచ్చు: ఏవైనా సందేహాలు ఉంటే.

ఇమెయిల్: assistance@nidohomefin.com
కాల్ సెంటర్ : 1-800-1026371
(సోమవారం – శుక్రవారం, ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు)

మీ నిరంతర మద్దతు కోసం ఎదురు చూస్తున్నాము.

ALPHA GEO (INDIA) LIMITED

CIN: L74210TG1987PLC007580
Regd. Office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad - 500001
Corp. Office: Plot No. 77 & 78, 2nd Floor, Phase III, Kamalapuri colony, Banjara Hills, Hyderabad - 500073, Tel: 040-23550502/503
Email: cs@alphageoindia.com | Website: www.alphageoindia.com

వీడియో కాన్ఫరెన్స్/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించనున్న 36వ వార్షిక సర్వసభ్య సమావేశం గురించి సమాచారం

1) ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల యొక్క 36వ వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజిఎం') వార్షిక నిర్వహణలో భాగంగా ఏజిఎంలలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా శుక్రవారం, 29,సెప్టెంబర్,2023, ఉ.గం.11-00కు వీడియో కాన్ఫరెన్స్/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించబడును.

2) కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ సర్క్యులర్స్") ద్వారా జారీచేసిన సర్క్యులర్ నెం.14/2020, తేది.8 ఏప్రిల్, 2020, నెం.17/2020 తేది.13 ఏప్రిల్, 2020, నెం.20/2020,తేది:5,మే,2020, నెం.02/2021, తేది:13,జనవరి,2021, నెం.21/2021, తేది:14,డిసెంబర్,2021 మరియు సర్క్యులర్ నెం.02/2022, తేది:5,మే, 2022 మరియు నెం.10/2022, తేది:28,డిసెంబర్,2022 (వీటన్నింటిని కలిపి ఎంసిఏ సర్క్యులర్స్‌గా పిలవాలి) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ") సర్క్యులర్స్ నెంబర్లు తేది:12,మే,2020, తేది: 15,జనవరి,2021, తేది:13,మే,2022 (వీటన్నింటిని కలిపి 'సెబీ' సర్క్యులర్‌గా పిలవాలి) మరియు ఇతర వర్తింపదగిన సర్క్యులర్స్ ప్రకారం విసి/ఓఏవిఎం ద్వారా ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా ఏజిఎం నిర్వహించబడును. పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు అనుగుణంగా మరియు కంపెనీల చట్టం,2013 (ది యాక్ట్) ప్రకారం, కంపెనీ వారు ఏజిఎంను విసి/ఓఏవిఎం ద్వారా నిర్వహించనున్నారు. కంపెనీ యొక్క కార్పొరేట్ కార్యాలయం వద్ద ఏజిఎం నిర్వహించబడును.

3)పైన పేర్కొన్న ఎంసిఏ సర్క్యులర్లు మరియు సెబీ సర్క్యులర్లను అనుసరించి, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా 36వ ఏజిఎం నోటీసును కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద ఇమెయిల్ ఐడీలు నమోదుచేసిన సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా కెఫిన్ టెక్నాలజీస్ వద్ద అనగా కంపెనీ యొక్క ఆర్టీఏ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదై ఉన్న వారికి మాత్రమే పంపబడును.

4) 36వ ఏజిఎం నోటీసు మరియు 2022-23 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: http://www.alphageoindia.com మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com మరియు బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

5) 36వ ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా తీర్మానాలపై వారి ఓటు హక్కును వినియోగించుటకు కంపెనీ దీని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కల్పిస్తున్నది. అదనంగా, ఏజిఎం సెషన్ సమయంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటింగ్ వసతి కంపెనీ కల్పిస్తున్నది. ఏజిఎం సెషన్ సమయంలో వీడియో కాన్ఫరెన్సింగ్, రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా ఏజిఎంలో పాల్గొనుటకు లాగిన్ క్రెడెన్షియల్స్ సభ్యుల నమోదిత ఇమెయిల్ అడ్రస్‌కు పంపబడును. ఏజిఎం పాల్గొనుటకు విధానం మరియు రిమోట్ ఇ-ఓటింగ్/ ఇ-ఓటింగ్ వివరాలు 36వ ఏజిఎం నోటీసులో పేర్కొనబడును.

6) ఇమెయిల్ చిరునామా మరియు మొబైల్ నెంబర్లు నమోదు చేయని/ అప్‌డేట్ చేయని సభ్యులను కోరడమేమనగా మీ లాగిన్ క్రెడెన్షియల్ జనరేట్‌కు దిగువ చర్యలను అనుసరించాలి.

(1) భౌతిక విధానంలో వాటాలను కలిగియున్న సభ్యులు einward.ris@kfintech.com వద్ద ఫోలియో నెంబరు వివరాలు మరియు పాన్ యొక్క స్వీయ ధృవీకరణ కాపీ జతచేస్తూ కంపెనీస్ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ), కెఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి వ్రాతపూర్వకంగా వ్రాయుటచే వారి ఇమెయిల్ అడ్రస్ మరియు మొబైల్ నెంబరును నమోదు/ అప్‌డేట్ చేసుకోవాలి.

(2) డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ద్వారా వారి మెయిల్ అడ్రస్‌ను నమోదు/ అప్‌డేట్ చేసుకోవాలి.

(3) తగిన వెరిఫికేషన్ తరువాత, మీ రిజిస్టర్డు ఇమెయిల్ అడ్రస్‌కు మీ ఇ-ఓటింగ్ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను ఆర్‌టిఏ పంపిస్తుంది.

7) 26, మే, 2023 తేదీన నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు రూ.10/-గల ఈక్విటీ వాటాకు రూ.8/- చొప్పున డివిడెండ్‌ను సిఫారసు చేసింది, 36వ ఏజిఎం లో వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది.

8) బ్యాంకు ఖాతాలో నేరుగా డివిడెండ్ మొత్తాలను స్వీకరించుటకు, ఎలక్ట్రానిక్ రూపంలో వాటాలను కలిగియున్న వాటాదారులను కోరడమేమనగా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి బ్యాంకు ఖాతా వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న వాటాదారులను కోరడమేమనగా కంపెనీ యొక్క ఆర్‌టిఏ, కెఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వారి బ్యాంకు ఖాతా వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. డివిడెండ్ వారెంట్స్/ డ్రాఫ్ట్‌ను కంపెనీ యొక్క సభ్యుల యొక్క రిజిస్టర్డ్ చిరునామాలకు పంపడం జరుగుతుంది. సభ్యులంతా వారి యొక్క చిరునామాలో మార్పు ఉన్నట్లయితే సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద మార్చుకోవాలి. భౌతిక రూపంలో వాటాలు ఉన్న సభ్యులంతా చిరునామా మరియు బ్యాంక్ ఖాతా వివరాలను ఐఎస్ఆర్-1 ఫామ్ ద్వారా ఆర్టీఏకు సమర్పించాలి.

9) కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ఈక్విటీ వాటాలపై డివిడెండ్ కొరకు అర్హతగల సభ్యుల పేర్లను నిర్ణయించుటకు శనివారం, 23, సెప్టెంబర్, 2023 నుంచి శుక్రవారం, 29, సెప్టెంబర్, 2023 వరకు (రెండు రోజులతోసహా) మూసియుంటుంది. ఒకవేళ డివిడెండ్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే సిఫారసు చేసినట్లుగా ఏజిఎంలో ఆమోదిస్తే, సదరు డివిడెండ్ చెల్లింపు అనునది ఏజిఎం ముగింపు నుండి 30 రోజుల కాలవ్యవధిలోపు డిడక్షన్ ఆఫ్ ట్యాక్స్ ఎట్ సోర్స్ లోబడి ఉంటుంది.

10) వాటాదారుల చేతుల్లోని డివిడెండ్ ఆదాయం పన్ను విధించబడును మరియు వాటాదారులకు చెల్లించబడు డివిడెండ్ మొత్తం నుండి నిర్ణీత రేట్ల వద్ద డిడక్ట్ ట్యాక్స్ ఎట్ సోర్స్ కంపెనీకి అవసరం ఉంది. వాటాదారులను కోరడమేమనగా వారికి వర్తించు నిర్ణీత రేట్ల కొరకు ఆదాయం పన్ను చట్టం, 1961 రిఫర్ చేసుకోవాలి మరియు వారికి అనగా ఆర్టీఏ/కంపెనీ వారికి వర్తించే విధంగా బహిర్గతం చేయండి.

For Alphageo (India) Limited
సాక్షి మాథుర్
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది:22-08-2023

केनरा बैंक Canara Bank — Syndicate

నాగారం బ్రాంచ్, ఆర్ఓ-3, హైదరాబాద్-500083. Email:cb13096@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు దిగువ పేర్కొన్న సంబంధిత రుణం/క్రెడిట్ సదుపాయాలను తమరు మా ద్వారా పొందడం జరిగింది. ఈ క్రమంలో మీ యొక్క దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులను తనఖాపెట్టి సదరు రుణాలను పొందడం జరిగింది మరియు దీని కోసం సంబంధిత డాక్యుమెంట్లను తమరు మాపేరిట ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది. సదరు పత్రాల్లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా తమరు మీ యొక్క అప్పులను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా బ్యాంక్ వారు మీ యొక్క ఖాతాను నాన్ పెర్‌ఫామింగ్ అస్సెట్స్‌గా వర్గీకరించడం జరిగింది. ఇందుమూలంగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం మీ యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసి కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/హామీదారుడు/తనఖాపెట్టిన వారికి: శ్రీ వెంకటశివ నాగరాజా చౌదూరు, తండ్రి: సి.వి. నారాయణ, ప్లాట్ నెం.19, రోడ్ నెం.3, వెంకటరెడ్డి కాలనీ, నాగారం, హైదరాబాద్-500083. శ్రీమతి దుర్గా మల్లేశ్వరి చౌదూరు, భర్త: స్వర్గీయ చౌదూరు వివిఎస్ నాగరాజు, ప్లాట్ నెం.9, రోడ్ నెం.3, వెంకటరెడ్డి కాలనీ, నాగారం, హైదరాబాద్-500083.

బకాయి ఉన్న మొత్తం : రూ.14,12,848.00/- (రూపాయలు పద్నాలుగు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) అక్యూర్డ్ మరియు అప్-టు-డేట్ వడ్డీ మరియు ఇతర వ్యయాలను కలుపుకొని. ఎన్‌పిఏ తేది:29-05-2023, డిమాండ్ నోటీసు తేది: 05-06-2023. లోన్ అకౌంట్ నెంబర్లు: 30969330001022, రుణ స్వభావం: హౌసింగ్ లోన్.

సెక్యూరిటీ ఆస్తుల యొక్క వివరాలు: స్థిర: ఫ్లాట్ నెం.208, ఇంటి నెం.8-239/బి/208, రెండో అంతస్తు, సర్వే నెం.176, బి-బ్లాక్, పారామౌంట్ రెసిడెన్సీ, నాగారం, కీసర మండలం, హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.207, దక్షిణం: ఫ్లాట్ నెం.209, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 6' వెడల్పు కారిడార్. స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: సర్వే నెంబర్లు 198,182,180& 177, దక్షిణం: సర్వే నెంబర్లు 175, 174& 167, తూర్పు: సర్వే నెంబర్ 159, పడమర: సర్వే నెంబర్లు 158 (టైటిల్ హెూల్డర్ యొక్క పేరు: శ్రీ సివివిఎస్ నాగరాజు)

ఒకవేళ, పైన పేర్కొన్న పైన పేర్కొన్న వ్యక్తులు బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఇతర వ్యయాలు మరియు కాస్ట్‌ను కలుపుకొని సర్ఫేసి యాక్ట్‌లోని 13(2) ప్రకారం నోటీసు ప్రకటన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించకపోయినట్లయితే, సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బ్యాంక్ తనకున్న హక్కులను సద్వినియోగం చేసుకొని బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా మా యొక్క ముందస్తు అనుమతి పొందాలి. ఎలాంటి దురభిమానం లేకుండా మా యొక్క హక్కులను సద్వినియోగం చేసుకొని ఈ నోటీసు జారీ చేయడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. మా యొక్క బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసు పంపడం జరిగిందని తెలియజేయనైనది.

తేది:05-06-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

మల్కాజ్‌గిరి బ్రాంచ్ యాదవ్ నగర్, హైదరాబాద్. 040-27053862/8801935410

డిమాండ్ నోటీసు
(సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం) ప్రకటన

క్రింది సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న పార్టీలకు ప్రతి ఒక్కరికి వేర్వేరుగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా తిరుగు రశీదు అందే విధంగా డిమాండ్ నోటీసులు జారీచేసియున్నారు. కాగా, ఆ నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చినవి. సదరు నోటీసుల్లో నోటీసు ప్రచురణ తేదీ నుండి 60రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది, ఒకవేళ బకాయిలను నిర్దిష్ట గడువు లోపు తిరిగి చెల్లించకపోయినట్లయితే దిగువ పేర్కొన్న ఆస్తిని చట్టంలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా, బకాయిలను వడ్డీ మరియు వ్యయాలతో పాటుగా రాబట్టుకునేందుకు నిర్వహించబడునని తెలియజేయనైనది. బ్యాంక్‌కు అందుబాటులో ఉన్న అన్ని రకాల రెమిడీలను సద్వినియోగం చేసుకున్నప్పటికీ మీకు ఈ నోటీసును ఎలాంటి దురభిమానం లేకుండా పంపడం జరిగిందని చెప్పాల్సిన పని లేదు.

రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా	ఎన్‌పిఏ తేది/ డిమాండ్ నోటీసు	బకాయి ఉన్న మొత్తం
మెసర్స్ అక్షయ ఇండస్ట్రీస్ (రుణగ్రహీత), పార్ట్‌నర్స్: 1)శ్రీమతి ఎస్‌పి శ్రావణ్య అలియాస్ దాస్యం శ్రావణ, భర్త: ఎస్‌పి శ్రీనివాస స్వామి మరియు 2) శ్రీ అనిరుధ్ శ్రీ పెరుంబుదూర్, తండ్రి: ఎస్‌పి శ్రీనివాస స్వామి, ఇంటి నెం.7-4-233/1బి, గీతా నగర్, ఫిరోజ్‌గూడ, బాలానగర్, హైదరాబాద్.	ఎన్‌పిఏ తేది: 28-02-2023 డిమాండ్ నోటీసు తేది: 08-08-2023	రూ.9,74,479.58 (08-08-2023 నాటికి ఒప్పంద బకాయిలు) దీనితో పాటుగా భవిష్య వడ్డీ, నెలవారి అద్దెలను కలుపుకొని, మరియు అన్ని రకాల వ్యయాలు, ఛార్జీలు మరియు, ఖర్చులను కలుపుకొని

ఆస్తి యొక్క వివరాలు : ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.405 తూర్పు భాగం, సర్వే నెం.277 నుంచి 285, విస్తీర్ణం 291.00చ.గ. లేదా 243.27చ.మీ. (మొత్తం విస్తీర్ణం 375చ.గ.) రాంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, సదరు ఆస్తి శ్రీమతి ఎస్‌పి శ్రావణ అలియాస్ దాస్యం శ్రావణ, భర్త: ఎస్‌పి శ్రీనివాస స్వామి పేరిట ఉన్నది. ఫ్లాట్ నెం.405 పడమటి భాగం, సర్వే నెం.277 నుంచి 285, విస్తీర్ణం 84.00చ.గ. లేదా 70.22చ.మీ. (మొత్తం విస్తీర్ణం 375చ.గ.) రాంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, సదరు ఆస్తి శ్రీమతి ఎస్‌పి శ్రావణ అలియాస్ దాస్యం శ్రావణ, భర్త: ఎస్‌పి శ్రీనివాస స్వామి పేరిట ఉన్నది.

ప్రదేశం: మల్కాజ్‌గిరి,
తేది:08-08-2023

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి, మల్కాజ్‌గిరి బ్రాంచ్

केनरा बैंक Canara Bank — Syndicate

బాలానగర్ బ్రాంచ్, డోర్ నెం.6-3-144, మొదటి అంతస్తు, జహనార కరీమ్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, బాలానగర్, హైదరాబాద్-500042. ఫోన్: 040 23774356/ 2762/ 1701. Email:cb0625@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు దిగువ పేర్కొన్న సంబంధిత రుణం/క్రెడిట్ సదుపాయాలను తమరు మా ద్వారా పొందడం జరిగింది. ఈ క్రమంలో మీ యొక్క దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులను తనఖాపెట్టి సదరు రుణాలను పొందడం జరిగింది మరియు దీని కోసం సంబంధిత డాక్యుమెంట్లను తమరు మాపేరిట ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది. సదరు పత్రాల్లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా తమరు మీ యొక్క అప్పులను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా బ్యాంక్ వారు మీ యొక్క ఖాతాను నాన్ పెర్‌ఫామింగ్ అస్సెట్స్‌గా వర్గీకరించడం జరిగింది. ఇందుమూలంగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం మీ యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసి కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/హామీదారుడు/తనఖాపెట్టిన వారికి: మెసర్స్ న్యూ హిందుస్తాన్ ఫ్యాబ్రికేషన్ ఎక్విప్‌మెంట్స్, 7-2-49/5/17, బల్కంపేట్ ఫ్లైఓవర్, మెయిన్ రోడ్డు, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018, 2) శ్రీ మొహమ్మద్ ఆసిఫ్ ఖాన్ (చట్టబద్ధమైన వారసుడు), తండ్రి: శ్రీ స్వర్గీయ మొహమ్మద్ అఫ్జల్ ఖాన్, 7-2-49/5/17, బల్కంపేట్ ఫ్లైఓవర్, మెయిన్ రోడ్డు, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. 3) శ్రీ మొహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ (చట్టబద్ధమైన వారసుడు), తండ్రి: శ్రీ స్వర్గీయ మొహమ్మద్ అఫ్జల్ ఖాన్, 7-2-49/5/17, బల్కంపేట్ ఫ్లైఓవర్, మెయిన్ రోడ్డు, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. 4) శ్రీ మొహమ్మద్ యూసుఫ్ ఖాన్ (చట్టబద్ధమైన వారసుడు), తండ్రి: శ్రీ స్వర్గీయ మొహమ్మద్ అఫ్జల్ ఖాన్, 7-2-49/5/17, బల్కంపేట్ ఫ్లైఓవర్, మెయిన్ రోడ్డు, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. 5) శ్రీమతి సమీనా బేగం (చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి: శ్రీ స్వర్గీయ మొహమ్మద్ అఫ్జల్ ఖాన్, 7-2-49/5/17, బల్కంపేట్ ఫ్లైఓవర్, మెయిన్ రోడ్డు, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. 6) శ్రీమతి నిషాంత్ ఖాన్ (చట్టబద్ధమైన వారసుడు), తండ్రి: శ్రీ స్వర్గీయ మొహమ్మద్ అఫ్జల్ ఖాన్, 7-2-49/5/17, బల్కంపేట్ ఫ్లైఓవర్, మెయిన్ రోడ్డు, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. ఫ్యాక్టరీ: మెసర్స్ న్యూ హిందుస్తాన్ ఫ్యాబ్రికేషన్ ఎక్విప్‌మెంట్స్, 3-97/9/పార్ట్, బీరప్ప నగర్, కుతుబుల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500055.

బకాయి ఉన్న మొత్తం : రూ.33,21,832.48/- (రూపాయలు ముప్పై మూడు లక్షల ఇరవై ఒకటి వేల ఎనిమిది వందల ముప్పై రెండు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే) అక్యూర్డ్ మరియు అప్-టు-డేట్ వడ్డీ మరియు ఇతర వ్యయాలను కలుపుకొని. ఎన్‌పిఏ తేది:21-06-2023, డిమాండ్ నోటీసు తేది:26-07-2023. లోన్ అకౌంట్ నెంబర్లు:0625261005456, రుణ స్వభావం:OCC/ODBD. 170003400705, రుణ స్వభావం: GECL 1.0 (EXTENTION)

సెక్యూరిటీ ఆస్తుల యొక్క వివరాలు: స్థిర: స్టాక్స్ యొక్క హైపొథికేషన్ & బుక్ డెట్స్ యొక్క అసైన్‌మెంట్: (టైటిల్ హెూల్డర్ పేరు: కంపెనీ) అస్థిర: కమర్షియల్ యొక్క ఇఎంటి/రెసిడెన్షియల్ భవనం యొక్క ఇంటి నెం.7-2-49/5/17, సదరు ఆస్తి మొహమ్మద్ అఫ్జల్ ఖాన్ పేరిట ఉన్నది, దీని యొక్క చిరునామా: దోస్త్ నూర్ మొహమ్మదియా కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్, హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.16 యొక్క ఎక్స్‌టెన్షన్ భవనం, దక్షిణం: ప్లాట్ నెం.18 యొక్క ఎక్స్‌టెన్షన్ భవనం, తూర్పు: రోడ్డు, పడమర: ఖాళీ స్థలం (టైటిల్ హెూల్డర్ పేరు: శ్రీ మొహమ్మద్ అఫ్జల్ ఖాన్)

ఒకవేళ, పైన పేర్కొన్న పైన పేర్కొన్న వ్యక్తులు బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఇతర వ్యయాలు మరియు కాస్ట్‌ను కలుపుకొని సర్ఫేసి యాక్ట్‌లోని 13(2) ప్రకారం నోటీసు ప్రకటన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించకపోయినట్లయితే, సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బ్యాంక్ తనకున్న హక్కులను సద్వినియోగం చేసుకొని బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా మా యొక్క ముందస్తు అనుమతి పొందాలి. ఎలాంటి దురభిమానం లేకుండా మా యొక్క హక్కులను సద్వినియోగం చేసుకొని ఈ నోటీసు జారీ చేయడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. మా యొక్క బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసు పంపడం జరిగిందని తెలియజేయనైనది.

తేది:26-07-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.

(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd. Office: Plot No.38 (part) to 41, Hardware Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal Village, Maheswaram Mandal, Ranga Reddy Dist, Hyderabad – 501 510.

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		30-6-2023	31-3-2023	30-6-2022	31-3-2023	30-6-2023	31-3-2023	30-6-2022	31-3-2023
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	96.27	43.30	90.81	200.36	96.27	51.75	99.38	403.96
2.	నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(78.81)	(724.56)	(298.32)	(1,938.07)	(86.37)	(820.41)	(330.91)	(1,954.38)
3.	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(78.81)	(724.56)	(298.32)	(1,938.07)	(86.37)	(820.41)	(334.13)	(1,954.38)
4.	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(86.37)	(742.06)	(301.54)	(1,985.72)	(93.93)	(837.90)	(318.43)	(2,002.03)
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(86.70)	(742.06)	(301.54)	(1,986.60)	(108.35)	(862.91)	(317.33)	(1,963.95)
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,545.94	1,545.94	1,379.97	1,545.94	1,545.94	1,545.94	1,379.97	1,545.94
7.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	---		---					
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) (ఎ) బేసిక్	(0.06)	(4.91)	(2.19)	(14.67)	(0.66)	(4.91)	(2.42)	(14.67)
	(బి) డైల్యూటెడ్	(0.06)	(4.91)	(2.19)	(14.67)	(0.66)	(4.91)	(2.42)	(14.67)

గమనికలు:

1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 13 ఆగస్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నందు మరియు ఎన్ఎస్ఇ యొక్క లిమిటెడ్: www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.kernex.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
సం/-
ఎం.బి.నారాయణ రాజు
పూర్తికాలిక డైరెక్టర్
DIN - 07993925

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-08-2023

ఐబిసి, 2016 క్రింద అమ్మకపు ప్రకటన
మెసర్స్ జిఎస్ ఆయిల్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)

లిక్విడేటర్‌ను సంప్రదించు చిరునామా: ఎంఎస్‌కెఎం గ్రూప్, వాసవి ఎంపిఎం గ్రాండ్, 11వ అంతస్తు, 1209, యెల్లారెడ్డిగూడ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500073.

మెసర్స్ జిఎస్ ఆయిల్స్‌లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) CIN: U15143TG1997PLC028321 కలిగిన లిక్విడేటర్ ఎస్టేట్ యొక్క ఫార్మింగ్ పార్ట్ యొక్క ఆస్తులు దిగువ పేర్కొన్న పట్టికలోని వివరాల "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "ఎక్కడ ఎలాఅక్కడ అలాగే" మరియు "నో కోర్స్ ప్రతిపాదికన" లిక్విడేటర్‌చే అమ్మకం జరుపబడును.

అసెట్ వివరణ	అమ్మకం విధానం	రిజర్వు ధర మొత్తం రూ.లలో	ధరావత్తు మొత్తం రూ.లలో
కంపెనీ పూర్తి (గోయింగ్ కన్‌సర్న్‌గా) ప్రతిపాదికన	గోయింగ్ కన్‌సర్న్‌గా	Rs.30 Crores	Rs.3 Crores

అర్హత పత్రాలను సమర్పించు చివరి తేది:	:08-09-2023
క్వాలిఫైడ్ బిడ్డరుదారుల సమాచార తేది:	:11-09-2023
తనిఖీచేయు చివరి తేది	:20-09-2023
ధరావత్తు కొరకు చివరి తేది	:22-09-2023
ఇ-వేలం తేది	:25-09-2023

1. తేది.25.03.2022నాటి ప్రొవిజనల్ ఉత్తర్వు మరియు తేది.16.09.2022 నాటి కన్ఫర్మేషన్ ఉత్తర్వు ఆధారంగా కంపెనీ యొక్క ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అటాచ్‌చేసింది, ఆ ఉత్తర్వుపై గౌరవ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆఫ్ పిఎంఎల్‌ఏ, ఢిల్లీ (అప్పీల్ నెం.5093/హెచ్‌వైడి/2022) సమక్షంలో అప్పీల్ పెండింగ్‌లోఉంది మరియు ఈడి అటాచ్‌మెంట్‌ను తొలగించుటకు గౌరవ ఎన్సీఎల్టీ, హైదరాబాద్ బెంచ్ (సిపి (ఐబి) నెం.155/9/హెచ్‌డిబి/2021లో ఐఏ నెం.960/2023) వారి సమక్షంలో దరఖాస్తును లిక్విడేటర్‌కూడా సమర్పించారు. రెండు విచారణలు కొనసాగుతున్నాయి. ఈడి అటాచ్‌మెంట్‌కు సంబంధించి తదుపరి వివరాలకు దయచేసి లిక్విడేటర్‌ను సంప్రదించండి.
2. ధరావత్తును ఖాతాలోకి చెల్లించాలి (లేదా) డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలి.
3. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమ నిబంధనలవివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్, ఇ-వేలం బిడ్ ఫారం, అర్హత నియమావళి, బిడ్డరుదారులచే డిక్లరేషన్, అవసరమైన ధరావత్తును రిఫర్ చేసుకోవచ్చును, వివరాలు https://bankauctions.in నందు లభించును లేదా ఇమెయిల్: gsolirp@gmail.com (ప్రాసెస్‌స్పెసిఫిక్) ద్వారా పొందవచ్చును.
4. ఏదేని సమయానికి ఇ-వేలం ఏదేని నియమ నిబంధనలను ఆమోదించు లేదా రద్దుచేయు లేదా పొడగించు లేదా సవరించు అధికారం లిక్విడేటర్‌కు ఉంటుంది. ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని బిడ్‌ను తిరస్కరించు అధికారం అతనికి ఉంటుంది. ఏదేని సమయానికి ఇ-వేలం రద్దుచేయు అధికారం అతనికి ఉంది.
5. టెక్నికల్ అసిస్టెంట్ కొరకు దయచేసి సంప్రదించండి: శ్రీ.ప్రకాష్, ఫోన్ నెం.8142000064, ఇమెయిల్: prakash@bankauctions.in వారిని, ఇ-వేలం వివరాల కొరకు సంప్రదించండి: ఫోన్ నెం.9884504060, ఇమెయిల్: gsolirp@gmail.com
6. ఇ-వేలం ప్లాట్‌ఫామ్: https://bankauctions.in. ఆసక్తిగల బిడ్డరుదారులను పై పేర్కొన్న వెబ్‌సైట్‌ను దర్శించి మరియు బిడ్‌ను సమర్పించాలి.

సం/-
గోనుగుంట్ల మురళి
లిక్విడేటర్
మెసర్స్ జిఎస్ ఆయిల్స్ లిమిటెడ్
IBBI Reg. No.: IBBI/IPA-001/IP-P00654/2017-18/11139
ఏఎఫ్ఏ 15.11.2023 వరకు చెల్లుబాటు
Email ID: gsolirp@gmail.com
Contact No.: 91 + 9884504060

తేది :23-08-2023
ప్రదేశం: హైదరాబాద్

సమస్యలను పరిష్కరించాలంటే.. కేసులా..?

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ విద్యారంగం, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తే అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులను కొట్టేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిజామాబాద్ నగరంలోని 10వ డివిజన్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ నాయకులను కొట్టి, అక్రమ కేసులు పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో సోయిలేని ప్రభుత్వం.. శ్మశాన వాటికలకు, ప్రభుత్వ నూతన కార్యాలయాల భవనాల నిర్మాణాలకు వేల కోట్లు ఖర్చు చేస్తూ.. విద్యారంగాన్ని మాత్రం నీరుగారుస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, లేకుంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వేణు, గణేష్, సాయి, రాహుల్, విశాల్, ఆసిఫ్ పాల్గొన్నారు.

ఆశావహుల భావోద్వేగాలు, నిరసనలు

- పార్టీకి, అధినాయకుడికి ఎల్లవేళలా విధేయుడిగా ఉంటా..
- భావోద్వేగంతో కంటతడి పెట్టిన ఎమ్మెల్యే డా॥రాజయ్య
- మైనంపల్లిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ - స్టేషన్ ఘన్‌పూర్/సిద్దిపేట

బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆశావాహుల భావోద్వేగాలు, అనుచరుల నిరసనలు చోటుచేసుకున్నాయి. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు స్థానం దక్కకపోవడంతో కార్యకర్తలు, అభిమానులను చూసి బోరున విలపించారు. మంగళవారం నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయన.. బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం ఎదుట సాష్టాంగ నమస్కారం చేసి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తనను వారించేందుకు వచ్చిన కార్యకర్తలు, అభిమానుల నుద్దేశించి మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉండడమే నాకు తెలుసని, ఎవ్వరూ అధైర్యపడొద్దని, సంయమనం పాటించాలని, అధినాయకుడు సీఎం కేసీఆర్ గీసిన గీత దాటనని తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో కేసీఆర్ పిలుపుతో 2011లో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఆయన వెంట వచ్చానన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తొలగించిన సమయంలోనూ కేసీఆర్ వెంటే నడిచానని, నా స్థాయి తగ్గకుండా కాపాడుకుంటానని.. తనకు కేసీఆర్ హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఇప్పటికీ సముచిత స్థానం కల్పిస్తారనే ఆశ ఉందన్నారు. డిసెంబర్ 13 వరకు ఎమ్మెల్యేగా కొనసాగుతానని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలైన మైనార్టీ బంధు, బీసీ బంధు, దళితబంధు, గృహలక్ష్మి, 100 పడకల ఆస్పత్రి శంకుస్థాపనకు త్వరలోనే మంత్రి హరీశ్ రావు వస్తారని తెలిపారు. నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు ప్రజల కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, సర్పంచ్ సురేష్ కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లికి వ్యతిరేకంగా మంగళవారం కొమురవెల్లి మల్లన్న అలయ బోర్డు మెంబర్ మరుపల్లి శ్రీనివాస్ గౌడ్ (గుండు శ్రీను) ప్లకార్డులతో నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. బీఆర్ఎస్ నాయకులు నటరాజ్, సాయి, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంపై ఆశలు పెట్టుకున్న మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ టికెట్ దక్కకపోవడంపై స్పందించారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, తాను కేటీఆర్ కుటుంబంలో ఒక సభ్యునిగా ఉంటూ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని తెలిపారు.

28 నుంచి సమ్మెకు సిద్ధం

- యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మెన్ శ్రీధర్ కుమార్ లోధ్, వర్కింగ్ చైర్మెన్ ఎం రామేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం గూగుల్ మీట్‌లో నిర్వహించిన సమావేశంలో గత వంద రోజుల నుంచి విశ్వవిద్యాలయాల్లో వివిధ రకాల ఆందోళన పోరాటాలు చేసినా కానీ ఇంకా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. దీంతో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరూ సోమవారం నుంచి సమ్మెకు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి యూనివర్సిటీలో పనిచేస్తున్న 1,445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజేష్ కన్నా, పల్లా రేష్మారెడ్డి, దశరథం, జరుపుల చందులాల్, వెంకటేశ్, సోమేష్, ఆదిత్య, శంకర్ పాల్గొన్నారు.

విదేశీ విద్యకు కేంద్రంగా అమెరికా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీ, తెలంగాణలోని విద్యార్థులకు విదేశీ విద్య పరంగా అగ్రగామి కేంద్రంగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) నిలిచిందని కెరీర్ మొజాయిక్ తెలిపింది. వారి భవిష్యత్ వృద్ధికి యూజీ కోర్సులు తోడ్పడతాయని కెరీర్ మొజాయిక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మనీషా జవేరి మంగళవారం మీడియాతో చెప్పారు. అమెరికాలోని 300కు పైగా అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలకు అంతర్జాతీయ విద్యార్థుల నియామక సంస్థ, అమెరికాకు దక్షిణాసియాలో అతిపెద్ద విద్యార్థుల నియామక సంస్థ, కెరీర్ మొజాయిక్, హైదరాబాద్‌లో విద్యార్థులు, కౌన్సెలర్లు మరియు స్టడీ అబ్రాడ్ కన్సల్టెంట్‌లతో అవగాహన సెషన్‌లను ఏర్పాటు చేయడానికి 15 యూఎస్ విశ్వవిద్యాలయాలను ఆహ్వానించిందని అన్నారు.

బడుల పనివేళల్లో మార్పులేదు

- చంద్రయాన్-3ని యూట్యూబ్ ద్వారా వీక్షించాలి
- విద్యాశాఖ స్పష్టీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇస్రో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 బుధవారం చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టనుంది. ఈ అపూర్వఘట్టాన్ని ఇండ్లలోనే విద్యార్థులు వీక్షించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కోరింది. అయితే చంద్రయాన్-3ని వీక్షించేందుకు వీలుగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, సాయంత్రం 6.30 గంటల వరకు విద్యార్థులు పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతూ డీఈవోలు, ప్రిన్సిపాళ్లకు విద్యాశాఖ తొలుత ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆ ఆదేశాలను ఉపసంహరించుకుంది. చంద్రయాన్ -3 కోసం పాఠశాలల పనివేళల్లో మార్పులేదని స్పష్టం చేసింది. చంద్రుడి ఉపరితలంపై విక్రమ్ దిగే సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను గురువారం అన్ని పాఠశాలల్లో యూట్యూబ్ ద్వారా విద్యార్థులకు ప్రదర్శించాలనీ, తరగతి గదుల్లో దీనిపై వారితో చర్చ నిర్వహించాలని తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. అయితే గురుకుల విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ప్రొజెక్టర్, కెయాన్, టీవీల ద్వారా చూపించాలని కోరింది. మిగతా పాఠశాలల్లోని విద్యార్థులు ఇంటివద్ద టీవీలు, మొబైల్‌లోగానీ చూడాలని సూచించింది.

హైదరాబాద్‌లో జాతీయ దళిత సదస్సు

దేశానికి సమగ్ర దళిత అజెండా ఇవ్వడమే లక్ష్యం

- 26, 27 తేదీల్లో హరిత ప్లాజాలో... ● 26 రాష్ట్రాల నుంచి 80 సంఘాల భాగస్వామ్యం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశానికి సమగ్ర దళిత అజెండాను ఇవ్వడమే లక్ష్యంగా ఈనెల 26, 27 తేదీల్లో హైదరాబాద్ బేగంపేటలోని హరితప్లాజాలో జాతీయ దళిత సదస్సును నిర్వహిస్తున్నట్టు పలు సంఘాలు ప్రకటించాయి. దీనిలో 26 రాష్ట్రాల నుంచి 80 విభిన్న సంఘాలకు చెందిన 300 మంది ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని తెలిపారు. మంగళవారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ అధ్యక్షులు మల్లేపల్లి లక్ష్మయ్య, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి బీ వెంకట్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్‌బాబు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ అనిల్‌కుమార్, ఆలిండియా అగ్రికల్చర్ రూరల్ వర్కర్స్ అండ్ లేబర్ అసోసియేషన్ (ఏఐఏఆర్ఎల్ఏ) ప్రతినిధి సాయిబాలాజీ, భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య మాట్లాడారు. రెండ్రోజుల ఈ జాతీయ సదస్సులో యూజీసీ మాజీ చైర్మెన్ సుఖాదియో తోరాట్, హర్యానా కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజశేఖర్ ఉండ్రు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి వంటి పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఆహ్వాన సంఘం ప్రతినిధులుగా మాజీ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు, మల్లేపల్లి లక్ష్మయ్య, జాన్ వెస్లీ, బాలమల్లేష్, రాధికా మీనన్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన పదేండ్లలో దళితులపై దాడులు, అత్యాచారాలు, వివక్ష పెరిగాయనీ, ఆపార్టీ మేనిఫెస్టోలో కనీసం దళితులకు సంబందించిన అజెండానే లేదని అన్నారు. దళిత విద్యార్థుల ఉన్నత చదువులకోసం ఉద్దేశించిన రాజీవ్‌గాంధీ ఫెలోషిప్ వంటి పథకాల్లో కోతలు విధించారని చెప్పారు. ఎస్సీ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు, స్కాలర్‌షిప్పుల్లోనూ కోతలు విధించారని గుర్తుచేశారు. దళితుల అజెండాను దేశం ముందు పెట్టేందుకే తాము ఈ ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఈ అజెండా దేశ రాజకీయాలు, ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేసేలా ఉంటుందని స్పష్టం చేశారు. అసంఘటితరంగంలో పనిచేస్తున్న వారిలో 60 శాతం మంది దళితులే ఉన్నారన్నారు.

75 ఏండ్ల స్వతంత్ర భారతంలో ఇన్నాళ్లు దళితులను ఓట్‌బ్యాంకుగా చూసారే తప్ప, స్వావలంబన, సాధికారితకు కృషి చేయలేదని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఈ సదస్సు జరుగుతుందనీ, భూమి, ఉద్యోగాలు, పరిశ్రమలు సహా అన్నింటా దళితుల వాటాను కచ్చితంగా కోరతామని తెలిపారు. 26, 27 తేదీల్లో జరిగే జాతీయ సదస్సులో చేసే డిక్లరేషన్‌పై అన్ని రాష్ట్రాల్లోనూ సమావేశాలు జరుగుతాయనీ, నవంబర్‌లో జాతీయ స్థాయి సమావేశం ఢిల్లీలో జరుగుతుందని వివరించారు.

రాష్ట్రంలో విద్యారంగంపై నిర్లక్ష్యం

- కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య పథకాలు ఉన్నా.. లేనట్టే
- విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి
- ఎన్నికల వాగ్దానాలు నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత విద్యారంగం పెద్దఎత్తున నిర్లక్ష్యానికి గురైందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ టీచర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ తదితర రుగ్మతలతో మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆయూష్‌మాన్ భారత్, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకాలు ఎందుకూ ఉపయోగపడటం లేదన్నారు. ప్రజలు రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. యూటీఎఫ్ సభ్యులకు మాత్రమే ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ పథకం ఉపయోగపడుతుందన్నారు. మొదటిసారిగా ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పథకం ద్వారా ఆర్థిక విరాళం చెక్కును భద్రాద్రి జిల్లాలో అందిస్తున్నామని తెలిపారు. కేంద్రం విద్యారంగ అభివృద్ధికి నిధులు ఇస్తూ రాష్ట్రంపై ఆంక్షలు పెట్టడాన్ని విమర్శించారు. విద్యా వ్యవస్థ పటిష్టం కావాలంటే మానిటరింగ్ చేసే వ్యవస్థ పటిష్టంగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాలకు డీఈఓలు ఉన్నారని, 22 జిల్లాలకు పూర్తిస్థాయి డీఈఓలు లేరని, 26 జిల్లాల్లో ఎఫ్ఏసీలతో నడిపిస్తున్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యావ్యవస్థ బలోపేతంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇప్పటికైనా ఖాళీ పోస్టులను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు 1వ తారీఖున వేతనాలు ఇవ్వాల్సి ఉండగా, 15వ తేదీన వేతనాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను విస్మరించి ప్రయివేటు విద్యావిధానాన్ని పెంచి పోషిస్తుందని, ఇంటర్ 72 శాతం, డిగ్రీ 75 శాతం, ఇంజనీరింగ్ 90 శాతం ప్రయివేటు విద్యగా మారిందని చెప్పారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ రాష్ట్ర వైస్ చైర్మెన్ కె.జంగయ్య, కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, సహాయ కార్యదర్శి టి.లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్ సింగ్, ఎన్.కృష్ణ, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధితోనే రాష్ట్ర పురోగతి

- 109 ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు
- లక్షల మందికి ఉపాధి...కోట్లల్లో పారిశ్రామిక పెట్టుబడులు
- సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ వెల్లడి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పారిశ్రామిక అభివృద్ధితో రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందుతుందనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద పీట వేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2015లో కొత్త పాలసీని రూపొందించి ప్రణాళికా బద్ధంగా రాష్ట్రం ముందుకు సాగుతోంది. కొత్త పాలసీ రూపకల్పనతో తెలంగాణలో పరిశ్రమలు స్థాపించడం సులభతరమైంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన స్థలాలు మంజూరు నుంచి మౌలిక వసతుల కల్పన, అన్ని ఆన్ లైన్‌లోనే చేసింది. నూతన పారిశ్రామిక విధానం పారదర్శకంగా ఉండటంతో ఎన్నో బహుళ జాతీయ సంస్థలు తెలంగాణలో తమ పెట్టుబడులు పెట్టాయి. ఇంకా చాలా సంస్థలు తెలంగాణ కేంద్రంగా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించేందుకు ఉత్సాహంగా ఉన్నాయి.సొంతంగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే తెలంగాణ యువకులకు ఎన్నో ప్రోత్సాహకాలను అందించే విధంగా పాలసీని రూపొందించింది. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎంతో మంది తెలంగాణ యువకులు పారిశ్రామిక వేత్తలు కావడమే కాకుండా లక్షల మందికి ఉపాధి కల్పించినట్టు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కొత్త పారిశ్రామిక వాడల ఏర్పాటు

కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక ప్రజలకు కాలుష్య సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 1.5 లక్షల ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతులను సమకూరుస్తూ ఇండస్ట్రియల్ పార్కులను రూపొందించింది. తెలంగాణ స్టేట్ ఇండ స్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతు లను సమకూరుస్తూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 109 పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరో ఐదేండ్లల్లో 70 పార్కుల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు ఈ పార్కుల ఏర్పాటుకు కోట్ల రూపాయలు వెచ్చించింది. అన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్దిన 7,806 ఎకరాల స్థలాన్ని 3680 సంస్థలకు కేటాయించింది. ఇక్కడ ప్రారంభమైన పరిశ్రమల ద్వారా ద్వారా 2,63,222 మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.

ఐటి పరిశ్రమలకు ప్రత్యేక స్థానం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఐటీ పరిశ్రమలు తమ సత్తాచాటు తున్నాయి. ఇలాంటి తరుణంలో ఐటీ పరిశ్రమలు తెలంగాణలో ఏర్పాటు అయితే ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందనే సంకల్పంతో టీ-హబ్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ప్రపంచ ఐటి సంస్థలు తెలంగాణలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని వసతులు, అనుమతులు అందిస్తున్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లోనూ అగ్రస్థానం

పరిశ్రమలు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు తెలంగాణ అనుకూలమైనదని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అవార్డు తేల్చిచెప్పింది. 2016లో కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణకు మొదటి స్థానం లభించింది.

2017, 2018లో కూడా మొదటి మూడు స్థానాలో నిలిచింది. 2020 నుంచి ర్యాంకింగ్ విధానాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం గ్రేడింగ్ పద్ధతిని ప్రవేశపెట్టింది.

వీర జవాన్ చంద్రశేఖర్‌కు కన్నీటి వీడ్కోలు

- సైనిక లాంఛనాలతో స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు
- పలు రాజకీయ పార్టీ నాయకుల నివాళి

నవతెలంగాణ-షాద్‌నగర్

వీర జవాన్ చంద్రశేఖర్‌కు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు. రంగారెడ్డి జిల్లాలోని ఆయన స్వగ్రామమైన తిర్మన్‌దేవునిపల్లిలో సోమవారం అర్ధరాత్రి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. లద్దాఖ్‌లోని బేరి ప్రాంతంలో ఆర్మీ జవాను వాహనం లోయలో పడిపోవటంతో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందిన విషయం విధితమే. మృతుల్లో ఒకరైన నీరటి చంద్రశేఖర్ (30) కొందుర్గు మండలంలోని తంగళ్లపల్లి గ్రామపంచాయతీ తిర్మన్‌దేవునిపల్లిలోని నీరటి మల్లయ్య, శివమ్మ దంపతుల చిన్న కుమారుడు. దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో కష్టపడి ఆర్మీలో ఉద్యోగం సాధించిన చంద్రశేఖర్.. అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానానికి చేరుకున్నాడు. కాగా, శనివారం జవాన్లు కేరే గ్యారిసన్ నుంచి లేహ్ సమీపంలోని క్యారీకి వెళ్తుండగా లద్దాఖ్‌లోని బేరి ప్రాంతంలో ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం లోయలో పడిన ఘటనలో చంద్రశేఖర్ మృతిచెందాడు. అతని మృతదేహాన్ని సోమవారం రాత్రి స్వగ్రామానికి తీసుకొచ్చారు. అదే రోజు రాత్రి రెండు గంటల ప్రాంతంలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.



మృతుడు చంద్రశేఖర్‌కు భార్య లాస్య, కుమారుడు (4), ఒక కూతురు (2) ఉన్నారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ చంద్రశేఖర్ పాడెను మోశారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు చంద్రశేఖర్‌కు నివాళి అర్పించారు.

మత సంకుచిత రాజకీయాలు దేశానికి ప్రమాదం

- షోయబుల్లాఖాన్ వర్ధంతి సభలో మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత, సంకుచిత రాజకీయాలు దేశానికి ప్రమాదంగా మారుతున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్వీకే, ఆవాజ్ ఆధ్వర్యంలో షోయబుల్లాఖాన్ వర్ధంతి సభను ఎస్ వినయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మతోన్మాదం దేశమంతటా మరోసారి పెచ్చరిల్లుతున్న ప్రస్తుత తరుణంలో షోయబ్ పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం పెరిగిందన్నారు. గద్దర్, జహీర్‌అలీఖాన్ పోరాట స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. ప్రజలకోసం నిలబడేందుకే షోయబుల్లాఖాన్ పాత్రికేయ వృత్తిని ఎంచుకున్నారని గుర్తు చేశారు.నిజాం నియంతృత్వ, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన్ను సొంతం చేసుకునేందుకు మతోన్మాద శక్తులు విఫల ప్రయత్నాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం ముస్లింలకోసమే పనిచేసిందనీ, హిందూవులను రాసి రంపాన పెట్టిందనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రచారం మరింత పెరిగిందని గుర్తు చేశారు.

మఖ్దూం, షోయబ్, బందగీతో పాటు అనేక మంది నిజాం వ్యవస్థను కూల్చేందుకు పోరాడి అమరులయ్యారని గుర్తు చేశారు. జమిందార్, జాగీర్దార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దొడ్డికొమరయ్యలాంటి ఎందరో కార్యకర్తలు చనిపోయారన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా షోయబ్ అనేక కథనాలు రాశాడనీ, దీన్ని సహించలేని మూకలు అత్యంత పాశవికంగా ఆయన్ను హత్యచేశాయని తెలిపారు.ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ నిజాం రాచరికానికి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం పోరాడారని చెప్పారు. దేశంలో మతతత్వ శక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు.

అందులో భాగంగానే తెలంగాణలో నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య ఘర్షణగా చిత్రించి రాజకీయంగా లబ్ధి పొందేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. టీపీఎస్‌కే కన్వీనర్ జి రాములు మాట్లాడుతూ మతోన్మాద శక్తులు అనేక సంస్థలను ఏర్పాటు చేసి.. తమ విష భావాలను ప్రజల్లో పెంపొందించేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన వారు దీన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ రచయిత, జర్నలిస్టు స్కైబాబ మాట్లాడుతూ విలువల కోసం నిలబడ్డ వారిపై ప్రస్తుతం దాడులు జరుగుతున్నాయని తెలిపారు. వీరిపై కేసులు పెట్టి జైళ్లపాలు చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా షోయబుల్లాఖాన్‌పై సింగిశెట్టి శ్రీనివాస్ రచించిన పుస్తకాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు సత్తార్,బాబర్‌ఖాన్,నసీర్, పాష, కలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు పారితోషికాలు రూ.18 వేలకు పెంచాలి


- ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి
- వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశావర్కర్లకు పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయలక్ష్మి, ఆర్.నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి వినతిపత్రం సమర్పించారు. పారితోషికం లేని అదనపు పనులను ఆశాలతో చేయించకూడదని కోరారు. టీబీ స్ఫూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలనీ, టీబీ, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలనీ, వాలంటీర్లను ఏర్పాటు చేయాలనీ, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలనీ, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలనీ, 32 రకాల రిజిష్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.

నాణ్యతతో కూడిన ఐదేండ్ల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలనీ, ఆశాలకు ప్రసూతి సెలవుల కోసం సర్క్యులర్ జారీ చయాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షల సౌకర్యం, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో 32 ఏండ్లుగా, మైదాన ప్రాంతాల్లో 18 ఏండ్లుగా ఆశాలు పని చేస్తూ, అనేక సార్లు శిక్షణ పొందారని వారు గుర్తుచేశారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ జబ్బులను గుర్తించడం, ప్రజలకు మందులను సరఫరా చేయడం, జాగ్రత్తలు వివరిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు నిరంతర సేవలందిస్తున్న ఆశాలు కరోనా నియంత్రణలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం హెల్త్ గ్లోబల్ లీడర్లుగా గుర్తించిన ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో కన్నా ఆశాలపై పనిభారం పెంచి, పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం చేయిస్తున్నదని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాల్లో పని చేయాలని చెబుతున్న ప్రభుత్వం రూ.9,750 పారితోషికాలు మాత్రమే చెల్లిస్తున్నదని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న కాలంలో ఆశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.



సంపాదకీయం

పట్టించుకునే వారేరీ..?

ఇప్పటిదాకా వెలువడిన ఎన్నికల వార్తలు.. కథనాలతో రాష్ట్రం వేడెక్కింది. అధికార బీఆర్‌ఎస్ తన తొలి జాబితాను ప్రకటించేసరికి వాతావరణం మరింత హీటెక్కింది. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం సీట్ల కోసం దరఖాస్తులు, జాబితాల తయారీలో తలమునకలై ఉంది.

> అనేకానేక ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ రాబోయే నాలుగు నెలల వరకూ అధికార పార్టీకి ఆ తీరిక ఉండబోదు. కాంగ్రెస్, బీజేపీలదీ అదే దారి. అందువల్ల తమ సమస్యలను పరిష్కరించే వారికే, వాటిపై ఆందోళన సాగించే పార్టీలు, అభ్యర్థులకే ఓటేస్తామంటూ ఆయా ఉద్యోగులు, సిబ్బంది తేల్చి చెప్పాలి. ఆ రకమైన చైతన్యాన్ని ఓటరు ప్రదర్శించగలగాలి. అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. తద్వారా ఎన్నికలు, ఓట్లు, సీట్లనేవి ప్రజా జీవితాలను మార్చేవిగా, వారిని అభివృద్ధివైపు తీసుకెళ్లేవిగా ఉండాలనే సంకేతాలనివ్వాలి.

ఇంకోవైపు బలంగా లేకపోయినప్పటికీ బీజేపీ కూడా అదే రకంగా హడావుడి చేస్తోంది. రాజకీయ పార్టీలన్నీ ఎలక్షన్లే పరమావధిగా, ఓట్లే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో జనం గోస పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రాష్ట్రం సిద్ధించి పదేండ్లు అవుతున్నా... ఇక్కడ అనేక తరగతులు, వర్గాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా పరిస్థితి ఉంది. ముఖ్యంగా చిన్నా చితకాజీవులు, చిరుద్యోగులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కొలువుల్లోని ఉద్యోగులు, విద్యార్థులు, యువతకు సంబంధించిన అనేక సమస్యలు ఏండ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్నాయి. కమ్యూనిస్టులు మినహా వీటి వైపు చూసే వారే ఉండబోరన్నది కాదనలేని సత్యం.

విద్యారంగంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు, కళాశాలలు, పాఠశాలల్లో అధిక ఫీజులు, ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకీ ఆందోళనకరంగా మారాయి. వీటిపై ఇప్పటికే అనేక విద్యార్థి సంఘాలు ఆందోళనబాట పట్టాయి. పలుమార్లు చలో హైదరాబాద్, చలో అసెంబ్లీ కార్యక్రమాలకు కూడా అవి పిలుపునిచ్చాయి. అయినా సర్కారులో చలనం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న గురుకులాలు అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. అత్యధిక భాగం అద్దె భవనాల్లోనే అవి కునారిల్లుతున్నాయి. గ్రూప్-1 పరీక్షల బాగోతం బయటపడ్డాక యువతలో నైరాశ్యం నెలకొంది. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా డీఎస్సీ వేయకపోవటంతో టీచర్ కొలువుల కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన వారందరూ తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. అలాంటి నిరుద్యోగులందరి కోసం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతి అమలు చేయకపోవటం బాధాకరం.



వైద్యరంగంలో దేశంలోనే మన రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలవటానికి ఆ శాఖలోని ఉద్యోగులు, సిబ్బంది కృషే కారణమంటూ ప్రభుత్వ పెద్దలు పలుమార్లు సెలవిచ్చారు. కానీ వారి సమస్యలు మాత్రం ప్రభుత్వానికి పట్టవు. ఈ క్రమంలో పదోన్నతులు, సీనియార్టీల గుర్తింపు కోసం వైద్యులు, పని భారం పెరిగిపోవటంతో స్టాఫ్ నర్సులు, రోగుల సంఖ్యకు అనుగుణంగా తమ సంఖ్యను పెంచకపోవటంతో రెగ్యులర్ ఏఎన్ఎమ్‌లు, క్రమబద్ధీకరణ కోసం కాంట్రాక్టు ఏఎన్ఎమ్‌లు, కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది ఆందోళనబాట పట్టారు. రెండో ఏఎన్ఎమ్‌లు ఇప్పటికే సమ్మెలోకి వెళ్లటం గమనార్హం. జాతీయ ఆరోగ్య మిషన్ కింద పని చేస్తున్న వైద్యులు, నర్సులు, ఇతర అన్ని క్యాడర్లలోని ఉద్యోగులు, సిబ్బంది సమాన పనికి సమాన వేతనం, క్రమబద్ధీకరణ కోసం పోరాటంలోకి దిగారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో 12 వేల మందికి పైగా డాక్టర్లు, నర్సులు, సిబ్బంది...ట్రెజరీ ద్వారా వేతనాలు లేకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇతరులకు వైద్యసేవలందించి, ప్రాణాలు కాపాడే వారికి ఆరోగ్య కార్డులు లేకపోవటం వింతల్లో వింత. ఆయుష్ విద్యార్థులు ఉపకార వేతనాల పెంపు కోసం రోడ్డెక్కటమనేది వారి పట్ల సర్కారు వైఖరికి నిదర్శనం.

మరోవైపు రాష్ట్రంలో 50 వేల వరకూ ఉన్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనాల్లేవు. మల్టీపర్పస్ విధానం రద్దు తదితర అంశాలపై వారు సమ్మె చేసినా సర్కారు కనికరించలేదు. రూ.ఐదు లక్షల బీమా, చనిపోతే రూ.10 వేల తక్షణ సాయం అంటూ ప్రభుత్వం ప్రకటించినా, బతికున్నప్పుడు పెట్టనోడు, చనిపోయినప్పుడు ఇస్తే ఏం ఉపయోగమంటూ పంచాయతీ కార్మికులు సర్కారుపై గుర్రుగా ఉన్నారు. వారితోపాటు త్వరలో మున్సిపల్ కార్మికులూ తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇలా అనేకానేక ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ రాబోయే నాలుగు నెలల వరకూ అధికార పార్టీకి ఆ తీరిక ఉండబోదు. కాంగ్రెస్, బీజేపీలదీ అదే దారి. అందువల్ల తమ సమస్యలను పరిష్కరించే వారికే, వాటిపై ఆందోళన సాగించే పార్టీలు, అభ్యర్థులకే ఓటేస్తామంటూ ఆయా ఉద్యోగులు, సిబ్బంది తేల్చి చెప్పాలి. ఆ రకమైన చైతన్యాన్ని ఓటర్లు ప్రదర్శించగలగాలి. అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. తద్వారా ఎన్నికలు, ఓట్లు, సీట్లనేవి ప్రజా జీవితాలను మార్చేవిగా, వారిని అభివృద్ధివైపు తీసుకెళ్లేవిగా ఉండాలనే సంకేతాలనివ్వాలి.



ఆలోచనల యుద్ధంలో పుస్తకాలే అసలైన అస్త్రాలు. ఆదిమానవ దశ నుంచి ఆధునిక మానవునిలో చైతన్యవంతమైన ప్రగతి, సంస్కృతి శిఖరం వరకు సాధించిన జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యం "పుస్తకం". అలా మానవుడు సృష్టించిన వాటిలో అత్యద్భుతమైనది పుస్తకం అంటారు మేధావులు. వాటిని కలిగి ఉన్న "గ్రంథాలయాలు" సృష్టికే మార్గదర్శక కేంద్రాలు కదా! గ్రంథాలయాల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే? సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడే విజ్ఞాన కేంద్రాలుగా చెప్పుకోవచ్చు. ఒక తరం జ్ఞానాన్ని, చైతన్యాన్ని మరో తరానికి అందించే "అంతంలేని అక్షర క్షిపణి నిక్షేపాల నిల(గ్రంథాల)యాలు." ఎంతో నిగూఢమైన పురాతన, సమకాలీన అంశాల విజ్ఞానాన్ని అందించే భాండాగారాలు గ్రంథాలయాలు. మానవ జాతి చరిత్ర గతిని మార్చడంలో ప్రభావం, ప్రాముఖ్యత ఎంతో ఉంది. సమాజ ఉన్నతికి ఎంతో తోడ్పడుతాయి. నాడు నిరంకుశ బ్రిటిష్ పాలకుల దుర్విధానాలపై భరతజాతిని చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో గొప్పది. అలాంటి గ్రంథాలయాలను... నేడు కేంద్రం రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ ఒక్కొక్కటిగా తన గుప్పిట్లోకి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. రాష్ట్ర పరిధిలోని లైబ్రరీ వ్యవస్థను ఉమ్మడి జాబితాలో (కాంకరెంట్ లిస్టు)కి బదిలీ చేసి... తన పరిధిలోకి తీసుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ త్వరలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. ఈ మధ్య ఢిల్లీలో జరిగిన రెండు రోజుల "ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ 2023"లో

కేంద్రం గుప్పెట్లోకి లైబ్రరీలు

దేశవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను ఉమ్మడి జాబితాకు బదిలీ చేయడంపై చర్చలు జరిగాయి. రాష్ట్ర గ్రంథాలయాలు తీర్మానం చేసి కేంద్ర మంత్రిత్వశాఖ పరిశీలనకు సమర్పించాలని కోరినట్లు తెలుస్తుంది. ఈ సమావేశానికి ఏపీ నుంచి ఎవరూ హాజరు కాలేదు. తెలంగాణ నుంచి గ్రంథాలయ పరిషత్ చైర్మన్, 14 జిల్లాల గ్రంథాలయాల చైర్మన్లు పాల్గొన్నారు.

ఇక మన తెలంగాణ విషయానికి వస్తే ఒక స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, 31జిల్లా, రెండు డివిజనల్, 537 సిటీ, టౌన్ లైబ్రరీలు, 99 గ్రామీణ, రెండు ఎన్జీఓ ట్రస్ట్‌లు నడుపుతున్న లైబ్రరీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం గ్రంథాలయాలను రాష్ట్రాల జాబితా నుండి ఉమ్మడి జాబితాకు బదిలీ చేయడాన్ని కేరళ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అంతటితో ఆగకుండా కేరళ స్టేట్ లైబ్రరీ కౌన్సిల్ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై నిరసన వ్యక్తం చేసింది. కేరళలో లైబ్రరీ వ్యవస్థలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలన వ్యవస్థ ఉంది. ఇలాంటి సందర్భంలో గ్రంథాలయాల స్వాతంత్ర్యానికి, రాష్ట్రాల అధికారాలకు, స్వేచ్ఛకు భంగం కలిగించే అప్రజాస్వామిక విధానాలు ఎంత మాత్రం క్షేమం కాదు. కేంద్రం తీసుకునే నిర్ణయంతో గ్రంథాలయాలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతాయని భావిస్తున్నారు. కానీ మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఈ చర్యకు కారణం ఏం చెప్పుతుందటే! "భారత దేశ ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటు, గ్రంథాలయాలను ఆధునీకరించే ప్రయత్నంలో భాగమే" అని ప్రకటించింది. కేంద్రప్రభుత్వం రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి లైబ్రరీలను మార్చడంలో ద్వంద్వ విధానాలకు తావిస్తున్నట్లు విద్యావేత్తలు భావిస్తున్నారు. దేశమంటే కేంద్రం ఒక్కటే కాదు? రాజ్యాంగంలో పొందుపరచుకున్న మేరకు రాష్ట్రాల సమాఖ్య సమాహారమే అనేది మర్చిపోవదు. ఇప్పటికే రాష్ట్రాల హక్కులను హరిస్తూ ఒక్కొక్కటిగా కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకుంటున్నది నిజం కాదా! నిజంగానే గ్రంథాలయాల అభివృద్ధి చేయాలని, ఆధునీకరించాలని ఉంటే? ఇప్పుడున్న వ్యవస్థల ద్వారా ఎందుకు చేయరు. ఈ వ్యవస్థను బలోపేతం చేయాల్సింది మీరే కదా!

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పక్షపాతం లేకుండా నూతన గ్రంథాలయాలను ఏర్పరచాలి. అలాగే దేశంలో ఉన్న గ్రంథాలయాలను నేటి పరిస్థితులకు అనుగుణంగా ఆధునికీకరించాలి. నూతన గ్రంథాలను ముద్రించడానికి నిధులు విడుదలచేసి తోడ్పడాలి. రచయితలు ముద్రించిన వాటిని కొనుగోలు చేయాలి. గ్రంథాలయ నిర్వహణ, కొనుగోలు, ముద్రణ కోసం సముచిత స్థాయిలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేయాలి. వారి నిధుల శాతాలను గ్రంథాలయాల్లో బోర్డులపై ముద్రించండి. కానీ ఉమ్మడి జాబితాలోకి మార్చడం ఎంత మాత్రం మంచి నిర్ణయం కాదని రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఇలా రాష్ట్రాల అధికారాలకు, గ్రంథాలయాల స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వెంటనే స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. కాదంటే! రైతు చట్టాలు రద్దు చేసే దాకా జరిగిన రైతు ఉద్యమంలా దేశ ప్రజలంతా మరో గ్రంథాలయ ఉద్యమానికి నాంది పలుకుతారని గమనించండి. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండానే రాష్ట్ర గ్రంథాలయాలను తీర్మానం కోరడం భావ్యమా! గ్రంథాలయాలను కేంద్రం గుప్పిట్లోకి తెచ్చుకోవాలనే విధానాలలోనే గత్తాధిపత్య ధోరణి ఉందనిపిస్తుంది. అంతే కాకుండా సొంత ఎజెండా ఏదో ఉందనిపిస్తుంది. నా ఒక్కడి వల్ల ఈ దేశం మారిపోతుందా..? అనుకొనే విధానాలు వీడాలి. కేరళ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించిన విధంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి. పోరాటం చేసైనా గ్రంథాలయాల స్వతంత్రతను కాపాడుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది.

- మేకిరి దామోదర్, సెల్:9573666650

అర్జెంటీనాకు వామపక్ష వ్యతిరేక మితవాద శక్తుల ముప్పు!

> లాటిన్ అమెరికా నయా ఉదారవాద విధానాల ప్రయోగశాల. వాటి దివాలాకోరుతనంతో జన జీవితాలు అస్తవ్యస్తం అయ్యాయి. దాంతో జనం వాటిని వ్యతిరేకించే శక్తులకు పట్టం గట్టారు. అర్జెంటీనాలో కూడా జరిగింది అదే. ఆ శక్తులు మౌలిక విధానాల మార్పుల జోలికి పోని కారణంగా జన జీవితాల్లో మౌలిక మార్పులు రాలేదు. అర్జెంటీనాలో ప్రస్తుతం 45శాతం జనం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. గతేడాది వార్షిక ద్రవ్యోల్బణం వందశాతానికి చేరింది. ప్రభుత్వం వద్ద నగదు నిల్వలు లేవు. దశాబ్దికాలంగా జీడీపీ ఎదుగూ బొదుగూ లేకుండా ఉంది. కరెన్సీ విలువ పతనమైంది. అప్పుల మీదనే దేశం నడుస్తోంది. ఈ కారణంగానే మితవాద ఆర్థికవేత్త కూడా అయిన మిలై చేస్తున్న సైద్ధాంతికపరమైన దాడికి నూతన తరం ఆకర్షితమవుతున్నట్లు కనిపిస్తోంది.

అర్జెంటీనాకు పచ్చి మితవాద శక్తుల ముప్పు ముంచుకువస్తున్నట్లు ఈనెల పదమూడున జరిగిన ప్రాథమిక ఎన్నికల ఓటింగ్ తీరుతెన్నులు వెల్లడించాయి. ఫలితాలు అనేక మందిని దిగ్భ్రాంతికి గురిచేశాయి. కొత్త రాజకీయ చర్చకు తెరతీశాయి. ఆ ఎన్నికల్లో కేవలం రెండు సంవత్సరాల క్రితమే "స్వేచ్ఛతో ముందుకు" (లిబర్టీ అడ్వాన్సెస్) అనే పార్టీని పెట్టిన ఆర్థికవేత్త జేవియర్ మిలై అగ్రస్థానంలో నిలిచాడు. దేశంలోని 24 ప్రావిన్సులలో పదహారు చోట్ల ఆధిక్యత కనపరిచాడు. ఈ ఎన్నికలలో 1.5శాతం కనీస ఓట్లు సాధించిన పార్టీ లేదా కూటమి పార్టీలలో ఎక్కువ ఓట్లు తెచ్చుకున్నవారు. అక్టోబరు 22న జరిగే అధ్యక్ష, ఉపాధ్యక్ష, పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసేందుకు అర్హులు. మిలైకు 30.04శాతం, మరో మితవాద పార్టీకి 28.28శాతం, ప్రస్తుతం అధికారంలో ఉన్న పెరోనిస్టు ప్రజాతంత్ర, వామపక్ష కూటమికి 27.27శాతం ఓట్లు వచ్చాయి. అర్జెంటీనాలో ఉన్న ఎన్నికల విధానం ప్రకారం ఏ కూటమిలోనైనా ఉన్న పార్టీలన్నీ ప్రాథమిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. వారి బలాన్ని బట్టి ఓట్లు తెచ్చుకుంటారు. అధికార పెరోనిస్టు కూటమిలో ఇద్దరు పోటీ చేశారు. ఒకరికి 21.4శాతం, మరొకరికి 5.87శాతం వచ్చాయి. ఎక్కువ ఓట్లు తెచ్చుకున్న దేశ ఆర్థిక మంత్రి సెర్గియో మాసా అక్టోబరు ఎన్నికలలో ఆ కూటమి తరఫున బరిలో ఉంటాడు. మరో మితవాద కూటమిలో ఒకరికి 16.98శాతం, మరొకరికి 11.3శాతం వచ్చాయి. ఎక్కువ తెచ్చుకున్న హోంమంత్రి పాట్రిసియా బుల్‌రిచ్(మహిళ) అభ్యర్థి. వీరుగాక 3.83శాతం తెచ్చుకున్న మరోపార్టీ నేత జువాన్ సచియారెటి, వామపక్ష, వర్కర్స్ ఫ్రంట్ కూటమికి 2.65శాతం ఓట్లు రాగా వారిలో 1.87శాతం తెచ్చుకున్న మిరియం బెర్గమాన్ పోటీలో నిలిచాడు. అక్టోబరులో జరిగే ఎన్నికలో ఈ ఐదుగురు అధ్యక్షపదవికి, వారు నిలిపే మరోఐదుగురు ఉపాధ్యక్ష పదవికి అర్హులు. వారిలో 45శాతంపైగా తెచ్చుకున్నవారు ఒకరే ఉంటే ఆ రెండు పదవులకు పోటీ చేసిన వారు నెగ్గినట్లు ప్రకటిస్తారు. అలాగాక 40శాతం తెచ్చుకున్నప్పటికీ విజేతగా ప్రకటించే అవకాశం ఉంది. అయితే రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి మొదటి స్థానంలో ఉన్నవారికి తేడా పదిశాతం కంటే ఎక్కువ ఉండాలి. ఒక వేళ ఇద్దరికి 45శాతానికి మించి ఓట్లు వచ్చినా లేక 40శాతం నిబంధన ప్రకారం ఎవరూ నెగ్గకున్నా, ఎక్కువ ఓట్లు వచ్చిన తొలి ఇద్దరి మధ్య నవంబరు 19న రెండవ దఫా ఎన్నిక జరిపి విజేతను ప్రకటిస్తారు. పదహారు సంవత్సరాలకే ఓటింగ్ హక్కు ఇచ్చినప్పటికీ 18-70 సంవత్సరాల వయస్సులో ఉన్న వారు విధిగా ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది.



ఎం. కోటేశ్వరరావు
8331013288

2019లో జరిగిన ఎన్నికలలో పెరోనిస్టు కూటమికి చెందిన ఆల్బర్టో ఫెర్నాండెజ్ ప్రాథమిక ఎన్నికల్లో 47.79శాతం ఓట్లు, తొలిదఫా పోలింగ్‌లో 48.24శాతం తెచ్చుకోవటంతో రెండవ దఫా అవసరం లేకపోయింది. గత ఎన్నికల్లో ఆరుగురు పోటీ చేశారు. ఈ ఎన్నికలో ఎవరు విజేతగా ఉంటారు అన్నది అక్టోబరు 22న జరిగే పోలింగ్‌లో తేలే అవకాశం కనిపించటం లేదు. త్రిముఖ పోటీలో ప్రాథమిక ఎన్నికల్లో వచ్చిన మాదిరి ఓట్లే వస్తే రెండు మితవాద పార్టీల పోరుగా మారుతుంది. అలాగాక మిలై తొలిస్థానంలో కొనసాగి అధికారంలో ఉన్న పెరోనిస్టు కూటమి ఎక్కువ ఓట్లు తెచ్చుకుంటే పోటీ మితవాద-ప్రజాతంత్ర, వామపక్ష కూటమి పోరుగా మారుతుంది. అందువలన అర్జెంటీనా ఎన్నికలు ఒక్క లాటిన్ అమెరికాకే కాదు, మొత్తం ప్రపంచానికే ఆసక్తికరంగా మారాయని చెప్పవచ్చు. అక్కడి ఎన్నికల పద్ధతి ప్రకారం పార్లమెంటు ఉభయ సభలకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి దిగువ సభలో సగం సీట్లకు, ఎగువ సభలో మూడోవంతు సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. పార్లమెంటు రద్దు కాదు. ఒకసారి ఎన్నికైన వారు ఎగువసభలో ఆరు సంవత్సరాలు, దిగువ సభలో నాలుగేండ్లు ఉంటారు. ప్రజాప్రతినిధుల దిగువ సభలో రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్లు ఖరారు చేస్తారు. కనీసం మూడుశాతం తెచ్చుకున్న పార్టీలు, స్వతంత్రులకు దామాషా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. మూడోవంతు సీట్లలో మహిళలను నిలపాలి. ఎగువసభకు దేశాన్ని ఎనిమిది భాగాలుగా విభజించారు. ఒక్కో ప్రాంతం నుంచి ప్రతి రెండు సంవత్సరాలకు ముగ్గురిని ఎన్నుకుంటారు. ప్రతి పార్టీ ఇద్దరు అభ్యర్థులను నిలపవచ్చు, వారిలో ఒకరు మహిళ ఉండాలి. ఎక్కువ ఓట్లు తెచ్చుకున్న పార్టీకి రెండు సీట్లు, రెండవ స్థానంలో ఉన్న పార్టీకి ఒక సీటు కేటాయిస్తారు.

పెరోనిస్టు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కరోనా, ఇతర వైఫల్యాల కారణంగా తలెత్తిన పరిస్థితిని ఉపయోగించుకొని జేవియర్ మిలై 2021 పార్లమెంటు ఎన్నికల్లో కొత్త పార్టీతో రంగంలోకి దిగాడు. అక్కడ 113శాతం ద్రవ్యోల్బణం ఉంది. వాస్తవ ప్రతిపాదనలతో ముందుకు వచ్చిన అభ్యర్థిని తాను మాత్రమేనని మిలై చెప్పాడు. తాను అనార్కో కాపిటలిస్టునని చెప్పుకున్నాడు. అతగాడికి కుక్కలంటే తగని మక్కువ. కుక్కల భాషలో మాట్లాడతాడు. ఫైనాన్షియల్ టైమ్స్‌తో మాట్లాడుతూ ద్రవ్యోల్బణాన్ని తగ్గించటం ఎలా అన్నది తన ఆలోచన అని అందుకుగాను తన దగ్గర ఐదు కుక్కలున్నాయని లేదా అవి పది లేదా ఇరవై కూడా కావచ్చు అని చెప్పాడు. వాటిని వదిలితే తగ్గుతుందన్నాడు. మిలై దృష్టిలో కుక్కలంటే రాజ్యాన్ని పక్కన పెట్టి మొత్తం పెట్టుబడిదారులకు అప్పగించాలని ప్రబోధించే ప్రముఖులు. ఆర్థిక సమస్యలను పరిష్కరించటానికి రాజ్యం ఒక పరిష్కారం కాదు, అదే అసలు సమస్య అని కూడా చెప్పాడు. ఐరోపా సంతతితో ఏర్పడిన అర్జెంటీనా గత శతాబ్ది తొలి రోజుల్లో సంపద్వంతంగా ఉండేదని, ప్రస్తుత దురవస్థకు ప్రభుత్వాల వైఫల్యమే కారణమనేందుకు ఉదాహరణగా ఉందన్నాడు. దేశంలోని మొత్తం రాజకీయ తరగతి అంతా దొంగలని, పన్నులు విధించాలని కోరటం హింసాత్మక చర్య అన్నాడు." హంతకుడు హంతకుడే, దొంగను దొంగనే అని పిలుస్తాం, వారంతా ఒక సంఘటిత నేరస్థ బృందం.ప్రపంచంలో అతి పెద్ద సంఘటిత నేర సంస్థను రాజ్యం అని పిలుస్తారు. దాన్ని నేను మరో విధంగా ఎందుకు చూడాలి?" అన్నాడు. ఇతగాడి నోటి దురుసుతనంతో అసంతృప్తితో ఉన్న జనం మద్దతుదారులుగా మారవచ్చు, ఓట్లు వేయవచ్చు. నిజంగా అధికారం వస్తే ఎలా పాలిస్తాడో ఏ తిప్పలు తెచ్చిపెడతాడో అన్న భయాన్ని వెల్లడించేవారు కూడా ఉన్నారు.

ప్రాథమిక ఎన్నికల్లో మొదటి స్థానంలో ఉన్నట్లు ఫలితాలు వెల్లడి కావటంతో మిలై తన మద్దతుదారులతో మాట్లాడుతూ సంబరాలు చేసుకున్నాడు. రాజకీయ నేతలు మారకపోతే వారిని వదిలించుకోవాలని పిలుపునిచ్చాడు. ప్రస్తుత అధ్యక్షుడు ఆల్బర్టో ఫెర్నాండెజ్ విధానాల కారణంగా చైనాను అనుమతించి కొన్ని కీలకరంగాలను అప్పగించాడని ఆరోపించాడు. తాను చైనాతో సంబంధాలను తెంచివేస్తానని, కమ్యూనిస్టులతో వ్యాపారం చేయనని అన్నాడు. కమ్యూనిజం ఒక హంతక వ్యవస్థ, సోషలిజం



ఆత్మకు పట్టిన జబ్బు అన్నాడు. తాను అధికారానికి వచ్చిన తరువాత దేశ రిజర్వు బ్యాంకును రద్దు చేస్తానని, ప్రభుత్వ ఖర్చు కోత పెడతానని, పతనమవుతున్న దేశ కరెన్సీ పెసోను రద్దు చేసి కొన్ని దేశాలు అమలు చేసిన మాదిరి అమెరికా డాలరును చట్టబద్ధమైన కరెన్సీగా ప్రకటిస్తానని చెప్పాడు. విధిగా పాఠశాలల్లో లైంగిక విద్య బోధన జరపాలన్న గత ప్రభుత్వ చట్టాన్ని రద్దు చేస్తానని అన్నాడు. ప్రాథమిక ఎన్నికల ఫలితాలు వెలువడినందున ప్రజాస్వామ్య అనుకూల, ప్రజల వాణి గురించి అసలైన ప్రచారం ఇప్పుడు ప్రారంభం అవుతుందని ప్రస్తుత అధ్యక్షుడు ఫెర్నాండెజ్ ప్రకటించాడు. గతంలో తీసుకున్న ప్రజానుకూల కార్యక్రమాలు, హక్కుల రక్షణకు తాము ఐక్యంగా పని చేస్తామని అన్నాడు. మరోసారి అర్జెంటీనా మితవాద శక్తుల చేతుల్లోకి పోకుండా చూడాలన్నదే తన ఆందోళన అన్నాడు.

ప్రాథమిక ఎన్నికల్లో మిలై మొదటి స్థానంలో ఉన్నట్లు ఫలితాలు వెల్లడికావటంతో అర్జెంటీనా స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. రిజర్వుబాంకు వడ్డీ రేట్లను 21శాతం పెంచింది. కరెన్సీ విలువను 18శాతం తగ్గించింది. రుణాల చెల్లింపుల గండం నుంచి బయట పడేందుకు 44బిలియన్ డాలర్ల రుణం కోసం ఐఎంఎఫ్‌తో ప్రభుత్వం ప్రారంభించిన చర్చల్లో తాను కూడా భాగస్వామిని అవుతానని మిలై ప్రకటించాడు. గత నెలలో జరిపిన సమీక్షల తరువాత ఏడున్నర బిలియన్ డాలర్ల రుణాన్ని విడుదల చేసేందుకు ఐఎంఎఫ్ అంగీకరించింది. లాటిన్ అమెరికాలో వివిధ దేశాలలో నిరంకుశ, మితవాద శక్తులకు వ్యతిరేకంగా ఎన్నికల్లో విజయాలు సాధించిన వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు గత పునాదులను అలాగే ఉంచి వాటి మీదనే సామాన్య జనానికి ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవటంతో వరుసగా రెండు, మూడు సార్లు గెలుస్తూవచ్చారు. అయితే వాటికి ఉన్న పరిమితులు వెల్లడి కావటంతో జనంలో తలెత్తిన అసంతృప్తి కారణంగా తిరిగి మితవాద శక్తులు తలెత్తుతున్నాయి. లాటిన్ అమెరికా నయా ఉదారవాద విధానాల ప్రయోగశాల. వాటి దివాలాకోరు తనంతో జన జీవితాలు అస్తవ్యస్తం అయ్యాయి. దాంతో జనం వాటిని వ్యతిరేకించే శక్తులకు పట్టం గట్టారు. అర్జెంటీనాలో కూడా జరిగింది అదే. ఆ శక్తులు మౌలిక విధానాల మార్పుల జోలికి పోని కారణంగా జన జీవితాల్లో మౌలిక మార్పులు రాలేదు. అర్జెంటీనాలో ప్రస్తుతం 45శాతం జనం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. గతేడాది వార్షిక ద్రవ్యోల్బణం వందశాతానికి చేరింది. ప్రభుత్వం వద్ద నగదు నిల్వలు లేవు. దశాబ్దికాలంగా జీడీపీ ఎదుగూ బొదుగూ లేకుండా ఉంది. కరెన్సీ విలువ పతనమైంది. అప్పుల మీదనే దేశం నడుస్తోంది. ఈ కారణంగానే మితవాద ఆర్థికవేత్త కూడా అయిన మిలై చేస్తున్న సైద్ధాంతికపరమైన దాడికి నూతన తరం ఆకర్షితమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడున్న వాటన్నింటినీ రద్దు చేసి మొత్తం బాధ్యత అంతటినీ మార్కెట్ శక్తులకు వదలి వేస్తే అవే సమస్యలను పరిష్కరిస్తాయంటూ అరచేతిలో స్వర్గం చూపుతున్నాడు. డోనాల్డ్ ట్రంప్, బ్రెజిల్ మితవాది బోల్సనారో బాటలో తాను దేశాన్ని నడిపి ఫలితాలను చూపుతానని నమ్మబలుకుతున్నాడు.

మార్కెట్ అనుకూల మిలై వాగాడంబరానికి మితవాద శక్తులు మద్దతు ఇస్తున్నాయి. 2015 నుంచి 2019వరకు మధ్యేవాద మితవాద కూటమిగా వర్ణించిన శక్తులు అధికారంలో ఉన్నాయి. ఆ శక్తుల వైఫల్యంతో అంతకు ముందు రెండు సార్లు అధికారంలో ఉన్న వామపక్ష పెరోనిస్టు శక్తులకు 2019లో జనం తిరిగి పట్టం కట్టారు. కరోనా సమయంలో విధించిన లాక్‌డౌన్, మరింత దిగజారిన ఆర్థిక వ్యవస్థ కారణంగా జనంలో ఈ ప్రభుత్వం మీద అసంతృప్తి తలెత్తింది. ఏ ప్రభుత్వమైతే పెద్ద ఎత్తున సబ్సిడీలు, నగదు బదిలీ చేసిందో ఆ లబ్ధి పొందిన పేదలు కూడా దానికి వ్యతిరేకంగా ఇప్పుడు మితవాద మిలైకి ఓటువేసినట్లు స్పష్టమైంది. ఇప్పుడున్న వ్యవస్థను సమూలంగా కూలగొడితే తప్ప జీవితాలు బాగుపడవు అంటున్న మితవాద మిలై విప్లవాత్మక మార్పులను నిజంగా తెస్తాడని, మరొక మార్గంలేదని జనం భ్రమలకు గురైనట్లు పరిశీలకులు భావిస్తున్నారు. గత ప్రభుత్వాలు చేయలేనిదానిని చేసి చూపుతానని మిలై జనాన్ని నమ్మించేందుకు చూస్తున్నప్పటికీ అతని విజయం అంత తేలిక కాదని భావిస్తున్నవారు కూడా లేకపోలేదు. ప్రాథమిక ఎన్నికల్లో విధిగా ఓటు వేయాలన్న నిబంధనలేని కారణంగా మూడో వంతు మంది అసలు ఓటింగుకే రాలేదని, మిలై అధికారానికి వస్తే రాగల ప్రతికూల పరిణామాల గురించి చర్చ రానుందని అప్పుడు అతని పలుకుబడి తగ్గవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. పెరోనిస్టులు ఇటీవలి సంవత్సరాల్లో చీలిపోయారని, మితవాద ముప్పు గ్రహించి తిరిగి ఏకం కావచ్చని చెబుతున్నవారూ లేకపోలేదు. ఏమైనప్పటికీ మితవాద ముప్పును తక్కువ అంచనా వేయలేము. నయా ఉదారవాద విధానాలకు శస్త్రచికిత్స తప్పపై పూతలతో దాన్ని సంస్కరించి ప్రజానుకూలంగా మార్చలేరన్నది గ్రహించాల్సి ఉంది.

ప్రపంచ రాజకీయాల్లో మత తీవ్రవాదం?

అమెరికా రాజకీయులు, అధికారులు 2017లో అంతర్జాల కుతంత్రాల ఉద్యమం క్వానన్ (QAnon)పై చర్చించేవారు. సైతాన్‌ను ఆరాధించే ఉన్నతవర్గాల రాజకీయ ముఠా పిల్లలను లైంగికంగా ఆకర్షించే అంతర్జాతీయ యంత్రాంగాన్ని నడుపుతోందని క్వానన్ అనుచరుల నమ్మకం. ఈ అశాస్త్రీయ అంశానికి బాధపడ్డా ఎవరూ దీన్ని నియంత్రించలేదు. డిజిటల్ యుగంలోనూ మానవత్వం జ్ఞానసమాజం నుండి చీకటియుగానికి తిరోగమిస్తోంది. తమ సుఖం కోసం దోపిడీ వర్గాలు పిల్లల రక్తం తాగుతారని ఉదార ప్రజాస్వామ్య దేశాల ప్రజల భావన. 17శాతం అమెరికన్లు క్వానన్ కథనాలను నమ్ముతారని సర్వేలు తెలిపాయి. 5శాతం జర్మన్లు రీచ్స్‌గర్ (పౌర సామ్రాజ్యం) సభ్యులని జర్మన్ జాతీయ ఇంటెలిజెన్స్, రాజ్యాంగ పరిరక్షణ సంస్థల నివేదిక. ఇంగ్లండ్ ప్రభుత్వ, మాధ్యమాల, హాలివుడ్ శక్తివంతమైన అధికారులు పసిపిల్లల అక్రమరవాణా చేస్తున్నారని 33శాతం ఆంగ్లేయుల అభిప్రాయం.



సంగిరెడ్డి హనుమంతరెడ్డి

రీచ్స్‌గర్ సభ్యులు హింసాచార తీవ్రవాదులు. ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య స్వభావాన్ని వ్యతిరేకిస్తారు. 1871లో స్థాపించబడిన జర్మన్ సామ్రాజ్యం, దాని సరిహద్దులు నేటికీ ఉన్నాయని నమ్ముతారు. జర్మనీ, అమెరికా, ఇంగ్లండ్, ఫ్రాన్స్ దేశాల ఆక్రమణలో ఉందంటారు. హింసతో రీచ్స్‌గర్‌ను పునఃస్థాపించాలని వారి కోరిక. ప్రభుత్వ అధికారాలను, చట్టాలను ఆమోదించరు. పన్నులు చెల్లించరు. సెకండ్ జర్మన్ ఎంపైర్, ప్రష్యా ఫ్రీ స్టేట్, జర్మనియా ప్రిన్సిపాలిటీ వంటి పేర్లతో సొంత సంస్థానాలను ప్రకటించుకున్నారు. సొంత పాస్ పోర్టులు, డ్రైవింగ్ లైసెన్సులు, ప్రకటనల టి షర్టులు, జెండాలు ముద్రించుకున్నారు. శాక్సని-అనహాల్ట్ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఈ నాజీవాదులను కుతంత్ర సిద్ధాంతకారులని వర్ణించారు. వీరు ఆయుధాలను సేకరించారు. మాజీ సైనికులైన సంస్థ సభ్యులు ఇతర సభ్యులకు సైనికశిక్షణ ఇస్తారు. 2022లో పార్లమెంటుపై దాడికి యత్నించారు. రీచ్స్‌గర్లు రాజ్యాన్ని తిరస్కరిస్తారు. కాని అనేక కోరికలు, చట్టాలపై దావాలు, అభ్యంతరాలతో కోర్టులకు ఎక్కారు. తమ కార్యక్రమాల వీడియోలు ప్రచారం చేస్తారు.

ప్రజాబృందాలు, రాజకీయులు తీవ్రవాదం వైపు పోతున్నారు. రాజకీయుల నుండే ప్రజలు ఈ జ్ఞానాన్ని నేర్చుకున్నారు. అమెరికాలో ప్రజాదరణతో ఎన్నికైన లారెన్ బోబర్ట్ లాంటి వారితో సహా పలువురు ఎం.పి.లు క్వానన్ సంస్థను సమర్థించారు. జర్మనీ మతవాద పార్టీ ఆల్టర్నేటివ్ ఫర్ డూస్చ్‌లాండ్ (ఎ.ఎఫ్.డి.) బాగా పెరిగింది. తీవ్రవాదం, ప్రజాకర్షణల్లో పోటీలేని పార్టీగా ఎదిగింది. ఆస్ట్రియాలో జెనోఫోబిక్ ఫ్రీడం పార్టీ ఎన్నికల్లో ఆధిక్యత సాధించింది. ఇటలీలో ఫాటెల్లి డి ఇటాలియా, స్వీడన్‌లో స్వీడన్ డెమోక్రాట్స్ లాంటి మతవాద పార్టీలు అధికారానికి రావడం ప్రపంచంలో మతవాద బలానికి నిదర్శనం.

ఇంగ్లండ్‌లో ఏ మతవాద పార్టీ గెలవలేదు. కన్జర్వేటివ్ పార్టీ మతవాద ఓటర్ల అవసరాలను తీర్చింది. తీవ్రమతవాద, ఫాసిస్టు బ్రిటిష్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ), యూరప్ సమగ్రతావ్యతిరేక సనాతన భావజాల విధానాల యునైటెడ్ కింగ్‌డమ్ ఇండిపెండెన్స్ పార్టీ (ఉకిప్)లకు ఓటేసే అవకాశాన్ని కన్జర్వేటివ్ పార్టీ కల్పించింది. అమెరికా రిపబ్లికన్ల ఆలోచనకు వ్యతిరేకంగా, సంప్రదాయవాద పరిమితులను దాటి బ్రిటిష్ టోరీలు తీవ్రవాదం వైపు మారారు. కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ డేనియల్ కాక్జిన్సి 2020 రోమ్ జాతీయ సంప్రదాయవాద సమావేశాలకు హాజరయారు. అందుకు ఆయనతో క్షమాపణ చెప్పించారు. ఈ సమావేశాల్లో ఇటలి జార్జియా మెలోని, హంగేరి విక్టర్ ఓర్బాన్, అమెరికా సంప్రదాయ వార్తా సంస్థ, మతవాద రాజకీయ టివి ఛానల్ ఫాక్స్ పూర్వ సహాయకుడు టక్కర్ కార్ల్సన్, అమెరికా అధ్యక్ష అభ్యర్థి మతతత్వవాది రోన్ డిశాన్టిస్ వగైరా ప్రపంచ మతవాద పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఏడాది లండన్‌లో అదే సమావేశాలకు ప్రపంచ సంప్రదాయవాద పార్టీల ప్రతినిధులందరూ వచ్చారు. మతవాద పార్టీలు బ్రిటన్‌లో అధికారం పొందలేవు. కాని పార్లమెంటు ప్రాతినిధ్యానికి తీవ్రవాదులకు చాలా మార్గాలున్నాయి.

మౌలిక సంస్కరణలకు భాష కీలకం.



సంప్రదాయవాద రాజకీయుల పద చాతుర్యమే దీనికి రుజువు. హోం సెక్రెటరీ సుఎల్ల బ్రమర్మన్ ఇంగ్లండ్ వలసలను దక్షిణ కోస్తా ప్రాంతంపై దాడి అన్నారు. "సాంస్కృతిక మార్క్సిజం పిల్లల మెదళ్లను పాడుచేస్తున్నదన్న తీవ్రవాద కుతంత్ర సిద్ధాంతానికి ఎంపీ మిరియం గేట్స్ వంతపాడారు. ఈ కుతంత్ర పదప్రయోగంతో మత రాజకీయులు అమాయక ప్రజలతో కందిరీగల తుట్టెను లేపిస్తారు. మనిషి ఒక మూఢాంశాన్ని నమ్మితే, విచక్షణ కోల్పోయి అనేక అతిమూర్ఖ ప్రచారాలను నమ్మే స్థితికి దిగజారతాడని మానసికశాస్త్ర పరిశోధనలు నిర్ధారించాయి. శాసన నిర్మాతలు కూడా ఆలోచన, విచక్షణ, ప్రజా శ్రేయస్సు పదాల అర్థాలనే మార్చారు. హాస్యాస్పద ఊహాగాథలను చరిత్ర నిజాలని నిస్సిగ్గుగా ప్రవక్తించే అధోగతికి దిగజారారు. అమెరికా పూర్వ అధ్యక్షుడు ట్రంప్, మన ప్రధాని, మంత్రివర్గ సంఘ్ సభ్యులు ఇలాంటి భ్రమప్రాణులే. జర్మన్ పార్లమెంటు భవనం, గోద్రా రైలు, అమెరికన్ కాపిటోల్ కాల్పులు, న్యూజీలాండ్ పార్లమెంటు, బ్రెజిల్ కాంగ్రెస్‌లపై దాడులు మతతీవ్రవాదం ప్రజాస్వామ్యాన్ని కాల్చడంతో సమానం. నేటి ప్రజాస్వామ్య పతనాన్ని, మతవాద తాత్వికతను, మతోన్మాద కుతంత్రాలను ఆపే స్థితిలో ప్రపంచం ఉందా?

మత తీవ్రవాదాన్ని తిప్పికొట్టడానికి మార్గాలున్నాయి. మతవాదుల జీవితాలూ మారలేదు. పనిచేయకుండా ఆకలి, అవసరాలు తీరలేదు. మత రాజకీయులు ఆర్థిక, రాజకీయ లబ్ధిపొందారు. ధర్మరక్షణకు దేవుళ్ళు భారతంలోనే అవతరించారు. పాపుల రక్షణకు దేవదూత, స్త్రీవివక్షతల సమర్థకప్రవక్త వారి దేశాల్లోనే పుట్టారు. అధర్మం, పాపం, అసమానతలు దేవతల పితృదేశాల్లోనే ఉన్నాయా? దైవపాలకులు, దేవుళ్ళు పేదరికం, ఆకలి, అసమానతలను అంతం చేయలేదు. దోపిడీదారులు దొరలుగా, శ్రామికులు బానిసలుగా బతుకుతున్నారు. మత పాలకులు ప్రభుభక్తుల బ్రోచకులు. ప్రజాశ్రేయస్సును పట్టించుకోరు. సామాజిక పరిస్థితుల మెరుగుదల, అసమానతల తగ్గింపు సమస్యలను తగ్గిస్తాయి. విద్య వివేకాలను పెంచుతుంది. వైద్య సౌకర్యాలు పేదల ఆర్థిక భారాలను, సమయ వృధాను తగ్గిస్తాయి. శ్రమసామర్థ్యాన్ని, ఉత్పత్తి శక్తిని పెంచుతాయి. పెట్టుబడిదారి మత పాలకులు ఈ సమస్యలను పరిష్కరించరు. స్వీయ ప్రయోజనాల సౌలభ్యతకు జనాలను మత ఉన్మాదంలో, భ్రమల్లో, ఊహల్లో ముంచుతారు. సొంత సామాజిక మాధ్యమాలతో, కొన్న మాధ్యమాలతో, స్వతంత్ర్య మాధ్యమాలను బెదిరించి, వారి వాణిజ్య ప్రకటనలకు గండికొట్టి, ప్రజాపక్ష విలేఖరులను బంధించి అనుకూల ప్రచారాలు చేయించుకుంటారు. అవకాశవాద రాజకీయాలను ఆచరిస్తారు.

పౌర సమాజం బలపడాలి. మతోన్మాదుల ఎత్తుగడలను ప్రజలకు వివరించాలి. శాస్త్ర సాంకేతికతలతో, సామాజిక మాధ్యమాలలో, ప్రజా చైతన్య ప్రక్రియలతో, ప్రజల భాషలో సమస్యల అనుసంధానంతో, సామ్యవాద ప్రాయోజితాన్ని సోదాహరించాలి. శ్రామికులకు ప్రజానుకూల శ్రమసంస్కృతిని అలవర్చాలి. ప్రైవేటైజేషన్ శాపమే కాదు అవకాశాల వరం, సమస్యా పరిష్కార మార్గం. ప్రభుత్వీకరణ లక్ష్యాలను, ప్రయివేటీకరణ నష్టాలను ప్రయోగాత్మకంగా, ఆచరణాత్మకంగా వివరించాలి. "ఉదార ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, ప్రజా మాధ్యమాలు, ప్రభుత్వేతర (సేవా) సంస్థలపై ప్రజలు నమ్మకం కోల్పోయారు. యజమానులను, పని స్థలాలను, కార్మిక చైతన్యాన్ని నమ్ముతున్నారు. ప్రజాస్వామ్య విలువల పోరాటంలో కంపెనీలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇంగ్లండ్ 'ప్రజాస్వామ్య వాణిజ్య మండలి' ఊహాగాథలను, కుతంత్రాల గుర్తింపు, ఎదుర్కొనే పద్ధతులను పరీక్షలు, శిక్షణల ద్వారా ఉద్యోగులకు నేర్పుతోంది" అని ఎడెల్మన్ ట్రస్ట్ బారొమీటర్ సర్వేలలో ధృవీకరించింది. యువకులకు హక్కులనే కాక పౌర బాధ్యతలను నేటి సామాజిక మాధ్యమాల ద్వారా నేర్పాలి. శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యత కల పౌరులుగా మారడానికి సహాయపడాలి. వారు తమకు అందిన సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా ప్రశ్న, పరిశీలన, ఆలోచనలతో, వివేక తాత్వికతలను అభివృద్ధి చేసుకునే విధంగా తయారుచేయాలి. మత కోణంలో కాక మనిషిగా ఆలోచించడం నేర్పాలి. మానవత్వ లక్షణాలను తెలిపి మానవులుగా మారవలసిన ఆవశ్యకతను తెలపాలి. అభిజాత్య వారసత్వ సాంప్రదాయాల మంచిచెడులను తెలుసుకునే విధంగా మానసికశాస్త్ర అంశాలను బోధించాలి. ప్రజలు తరతమ భేదాలతో అందరూ మానసిక రోగులే. యువకులే నేటి దుష్ట పాలక విధానాలను గుర్తించి, మార్చి భవిష్యత్తును మార్చుకోగలరు. నేటి నిరాసక్త, నిస్తబ్ద పౌరజీవనంలో, నిర్బంధ రాజకీయ పాలనలలో ఇదే విషవం.

సెల్:9490204545

29న మణిపూర్ అసెంబ్లీ సమావేశం!

గువహటి : మణిపూర్ శాసనసభ వర్షాకాల సమావేశం ఆగస్టు 29న నిర్వహించాలని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నేతృత్వంలోని మంత్రివర్గం నిర్ణయించింది. సోమవారం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఎక్స్ (ట్విట్టర్)లో ప్రకటించింది. జులై నుండి మణిపూర్ కేబినెట్ మూడుసార్లు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జాతుల ఘర్షణ, హింసపై చర్చించేందుకు సోమవారం ప్రత్యేక సమావేశం జరపాలని కేబినెట్ కోరినా గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేయకపోవడంతో సమావేశం జరగలేదు. ఈసారి గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేస్తారని భావిస్తున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఏడాదిలో కనీసం రెండుసార్లు అసెంబ్లీ సమావేశమవాల్సి వుంటుంది. గత సమావేశం మార్చిలో జరిగింది. సెప్టెంబరు 2లోగా మరో సమావేశం జరగాల్సి వుంది. అయితే ఒకవేళ సమావేశం పెట్టినా భద్రతా కారణాల రీత్యా తాము రాలేమని ఇప్పటికే బిజెపికి చెందిన ఏడుగురు కుకీ ఎంఎల్ఎలు చెప్పారు.

విశాఖ ఉక్కు ఇక రెండేళ్లే!

కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి వివాదాస్పద రాతలు

విశాఖ : రాష్ట్ర ప్రజానీకం ప్రతిష్టాత్మకంగా భావించే విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడకు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఒకరు డెడ్‌లైన్ రాశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంవత్సరాల తరబడి ప్రజానీకం చేస్తున్న పోరాటాన్ని అవహేళన చేసేలా 'అక్షరాల' వ్యవహరించారు. ఈ విషయం తెలిసిన ఉక్కు పరిశ్రమ కార్మికలోకం భగ్గుమంది. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అడ్మినిస్ట్రేషన్ భవనం వద్దకు దూసుకురావడానికి కార్మికులు ప్రయత్నించారు. కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా మంగళవారం నాడు విశాఖ ఉక్కు పరిశ్రమను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తూనే ఎప్పటికప్పుడు అధికోత్పత్తి సాధిస్తున్న కార్మికలోకాన్ని అభినందించాల్సిన ఆయన ఆ పని చేయకపోగా సందర్శకుల పుస్తకంలో వివాదాస్పద వ్యాఖ్యలు రాశారు. ఉత్పత్తి లక్ష్యాలను కార్మికులు ఎప్పటికప్పుడు అధిగమిస్తూ కొత్త రికార్డులు సృష్టిస్తుంటే సందర్శకుల పుస్తకంలో ' రెండు సంవత్సరాల తరువాత విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పాదకత ఉండదు' అని రాశారు. అంతటితో ఆగక ' ప్లాంటు జీవిత కాలం రెండేళ్లే ' అని కూడా లిఖించారు. కేంద్ర ప్రభుత్వ ఉక్కు కార్యదర్శి రాసిన ఈ రాతలను చూసి అధికార యంత్రాంగం సైతం దిగ్భ్రాంతికి గురైంది. విషయం తెలుసుకున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. అడ్మిన్ భవనం ముట్టడికి సిద్ధమయ్యారు. నినాదాలు, నిరసనలతో చాలాసేపు ఆ ప్రాంగణం హోరెత్తింది. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 922 రోజుల నుంచి తామంతా పోరాడుతున్న సందర్భంలో ఇక్కడికి వచ్చిన కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఇక్కడి పరిస్థితులను కేంద్ర ప్రభుత్వంతో చెప్పాల్సిపోయి సందర్శకుల పుస్తకంలో ఈ విధంగా రాయడం తగదంటూ కార్మికులు ఆగ్రహించారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ అడ్మిన్ బిల్డింగ్‌లోకి దూసుకుని వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి ఆయనను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులకూ, పోలీసులకూ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుని తీరతామంటూ కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

పరిశోధన రంగానికి కేరళ పెద్ద పీట



తిరువనంతపురం : నవ కేరళ శాస్త్ర, పరిశోధన, విజ్ఞాన రంగాల్లో ప్రగతిపథంలో పయనిస్తోంది. ఈ దిశగా రాష్ట్రంలోని ఎల్‌డిఎఫ్ కూటమి ప్రభుత్వం ప్రకటించిన పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ విజేతలకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం నాడు ధ్రువపత్రాలు అందజేశారు. విజ్ఞానరంగ అభివృద్ధికి, పరిశోధన రంగంలో ప్రగతికి ఈ ఫెలోషిప్‌లు ఎంతగానో దోహందం చేస్తాయని ఈ సందర్భంగా విజయన్ అన్నారు. పరిశోధన రంగంలో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ తమ జోక్యాన్ని తగ్గించుకుంటున్న నేపథ్యంలో కేరళ పెద్ద పీట వేసి ప్రోత్సహిస్తుండటం విశేషం. గత రాష్ట్ర బడ్జెట్‌లో పరిశోధన రంగానికి కేరళ ప్రభుత్వం ఏకంగా రూ.3500 కోట్లు కేటాయించింది. జాతీయ స్థాయి ప్రామాణికాలను పాటించి రాష్ట్రంలో 'న్యూ కేరళ డాక్టోరల్ ఫెలోషిప్' ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎంపికలో విజేతలుగా నిలిచిన పరిశోధన రంగ అభ్యర్థులందరినీ ముఖ్యమంత్రి విజయన్ అభినందించారు. ఫెలోషిప్‌కు అర్హులైన వారందరూ తమ బాధ్యతను చక్కగా నిర్వర్తించాలని సిఎం ఆకాంక్షించారు.

దరఖాస్తు చేసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్

- టికెట్ కోసం నేడు రేవంత్ దరఖాస్తు
- సీఎల్పీ నేత భట్టి, ఉత్తమ్ దంపతులు
- ఇప్పటికీ 310 దరఖాస్తులు
- మరో మూడు రోజులే సమయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలన్న ఆదేశాల మేరకు ఆశావహులు గాంధీభవన్‌కు క్యూ కడుతున్నారు. దీంతో గాంధీభవన్ ఆవరణం కోలాహలంగా మారింది. దరఖాస్తు చేసుకునే సమయంలో కొంత మంది అభ్యర్థులు డప్పుల దరువులతో వస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ మంగళవారం దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం మంచి ముహుర్తం ఉండటంతో టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆయన భార్య ఉత్తమ్ పద్మావతి తదితరులు దరఖాస్తు చేసుకుంటారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 25వేలు, ఇతరులకు రూ. 50వేలు డీడీ రూపంలో టీపీసీసీ పేరిట చెల్లిస్తున్నారు. మంగళవారం నాటికి 310 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకునేందుకు మరో మూడు రోజుల సమయం ఉండటంతో అత్యధిక దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ టికెట్ కోసం కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు చేశారు.తన దరఖాస్తును టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అందజేశారు.

కాంగ్రెస్సే గెలుస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబం లక్ష కోట్లు సంపాదించుకుందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టూ పదివేల ఎకరాల భూములు ఆక్రమించుకున్నారనీ, ప్రశ్నించిన వారిపైకి పోలీసులను పంపుతున్నారని విమర్శించారు. పావలావడ్డీ, బంగారు తల్లి పథకాలను కేసీఆర్ సర్కారు అటకెక్కించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మరోసారి హామీనిచ్చారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయడంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5లక్షలు సాయమందిస్తామన్నారు.

బీఆర్ఎస్ పాలన గంజాయికి, మత్తు పదార్థాలకు అడ్డ

విశ్వనగరం చేశానంటూ సీఎం కేసీఆర్ గప్పాలు కొట్టే మన హైదరాబాద్ బీఆర్ఎస్ పాలనలో గంజాయికి, మత్తు పదార్థాలకు అడ్డాగా మారిందని రేవంత్ ట్వీట్ చేశారు. మొన్న సింగరేణి కాలనీలో, నేడు మీర్‌పేటలో ఆడ బిడ్డలపై అఘాయిత్యాల కలచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని విమర్శిం చారు. ప్రజల మానప్రాణాలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పాలనపై 'తిరగబడదాం-తరిమికొడదాం' అని పేర్కొన్నారు.

24న కార్మిక, రైతు ఉమ్మడి జాతీయ సదస్సు

న్యూఢిల్లీ : ఈ నెల 24న సెంట్రల్ ట్రేడ్ యూనియన్‌ల, ఫెడరేషన్‌ల ఉమ్మడి వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) తల్కతోరా స్టేడియంలో చారిత్రాత్మక అఖిల భారత సదస్సు నిర్వహించనున్నాయి. పెరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, మోడీ ప్రభుత్వం హక్కుల హననాన్ని నిరసిస్తూ కార్మికులు, రైతుల ఐక్య పోరాటానికి సంస్థాగత రూపం ఇవ్వడానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, ఎల్పీఎఫ్, ఏఐయూటీయూసీ, టీయూసీసీ, ఎస్వీడబ్ల్యూఏ, ఏఐసీసీటీయూ, యూటీయూసీ పది కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక 2014లో మోడీ వచ్చినప్పటి నుంచి కార్మికుల తరపున దేశవ్యాప్తంగా కార్మికుల ఐక్య పోరాటానికి నాయకత్వం వహిం చింది. కార్మికులు, రైతుల సంఘాలు సంయుక్తంగా ఆగస్టు 24 అఖిల భారత సదస్సు నిర్వహించి, దేశంలోని అత్యధిక సంఖ్యలో శ్రమిస్తున్న వర్గాలకు ప్రాతి నిధ్యం వహిస్తున్న ఈ రెండు వేదికలు ఏకతాటిపైకి తీసుకువస్తుంది. తన కార్పొరేట్ అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. దేశంలోని అన్ని ప్రాంతాలలో ద్వేషం, సంఘర్షణను రెచ్చగొట్టడంతో మతపరమైన అనుబంధాన్ని ఈ సదస్సు చర్చిస్తుంది. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం, పోరాట కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

సాయిబాబా నిర్బంధం సిగ్గుచేటు

- ఐరాస రిపోర్టర్ మేరీ లాలర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ : ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాను ఇప్పటికీ నిర్బంధంలో ఉంచడం సిగ్గుచేటని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రిపోర్టర్ మేరీ లాలర్ వ్యాఖ్యానించారు. మానవ హక్కుల కోసం పోరాడుతున్న వారి పరిస్థితిపై ఆమె ఐరాసాకు నివేదిస్తుంటారు. సాయిబాబా నిర్బంధం ఆటవికం, మతిలేని చర్య అని లాలర్ విమర్శించారు. భారతదేశంలో దళితులు, ఆదివాసీలు సహా మైనారిటీల హక్కుల కోసం సాయిబాబా సుదీర్ఘ కాలం పోరాడారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని చాలా కాలంగా నిర్బంధంలో ఉంచడం సిగ్గుచేటని, విమర్శకుల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఇదో ఉదాహరణ అని ఆమె తెలిపారు. తొంభై శాతానికి పైగా శారీరక వైకల్యంతో వీల్‌చైర్‌కే పరిమితమైన సాయిబాబా కారాగారంలో దుర్భర జీవితం గడుపుతున్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,130	▲ 60
22 క్యారెట్లు	- 54,200	▲ 50
కిలో వెండి	- 78,000	▲ 1500



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 104
రిటైల్ (లైవ్)	రూ. 126
స్కిన్‌తో	రూ. 183
స్కిన్‌లెస్	రూ. 208

ఆ మూడు రోజులు ఢిల్లీ మూత

సెప్టెంబరు 9, 10 తేదీల్లో జీ20 శిఖరాగ్ర సదస్సు

- 8 నుంచి 10వ తేదీ వరకు ప్రభుత్వ సెలవుదినాలు:ఢిల్లీ పోలీసుల సిఫారసు
- రాజధానిలో అంతులేని ఆంక్షలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జీ-20 శిఖరాగ్ర సమావేశం భారత్ అధ్యక్షతన వచ్చే నెల 9,10 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న దృష్ట్యా దానికి ఒక రోజు ముందు నుంచే రాజధాని నగరాన్ని ఢిల్లీ పోలీసులు భద్రతా వలయంతో దిగ్బంధనం గావించనున్నారు. సెప్టెంబరు 8,9,10 తేదీల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను మూసివేయనున్నారు. ఆ మూడు రోజులు రాజధాని వీధులు జన సంచారం లేక బోసిపోనున్నాయి. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలకు సెలవు ప్రకటించాలని ఢిల్లీ పోలీసులు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ప్రగతి మైదాన్ వద్ద ఇటీవల ప్రారంభించబడిన భారత్ మండపం కన్వెన్షన్ సెంటంలో ఈ సదస్సు నిర్వహించనున్నారు. జీ20 అధ్యక్షురాలిగా భారత్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాల నిర్వహణకు వేదికగా నిలిచిన ఆయా నగరాల సుందరీకరణ పేరుతో పలు కాలనీలను, ఇండ్లను కూల్చివేశారు. చాలా మంది పేదలను అక్కడి నుంచి బలవంతంగా గెంటేశారు. జీ-20 అనేది జీ-7 ఎలైట్ క్లబ్‌గా మారిందంటూ కార్మిక సంఘాల నుంచి, మేధావులు, ప్రజాతంత్ర సంస్థల నుంచి ఈ సమావేశాలు జరిగిన ప్రతి చోటా నిరసన ర్యాలీలు జరిగాయి. కీలకమైన శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఎలాంటి నిరసనలు, అసమ్మతిని అనుమతించరాదని మోడీ ప్రభుత్వం ఇప్పటి నుంచే ఢిల్లీలో సభలు, సమావేశాలపై ఆంక్షలు పెడుతున్నది. మూడు రోజుల క్రితం సూర్జిత్ భవన్‌లో వివిధ కార్మిక సంఘాలు, సామాజిక సంస్థలు కలసి జీ-20కి ప్రత్యామ్నాయంగా 'వియ్-20' పేరుతో ఏర్పాటు చేసిన సెమినార్ కమ్ వర్క్‌షాప్‌ను అడ్డుకునేందుకు సూర్జిత్ భవన్ గేటుకు ఢిల్లీ పోలీసులు తాళాలు వేసిన ఉదంతం చూశాం.

సదస్సు తేదీలు దగ్గరపడుతున్న కొద్దీ ఢిల్లీ పోలీసులు ఆంక్షలను మరింత తీవ్రతరం చేస్తున్నారు. ఇప్పటికే వివిధ శాఖలకు సమాచారం పంపారు ఆధిపత్యవాద దేశాల మెప్పు పొందేందుకు మోడీ సర్కార్ అతిగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. శిఖరాగ్ర సమావేశం జరిగే మూడు రోజులూ ఢిల్లీలోని విద్యా సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించనున్నారు. దీంతో పాటు రవాణా వ్యవస్థలపైనా ఆంక్షలు విధించనున్నారు. విద్యా బోధనకు ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించినట్లు సమాచారం. వాణిజ్య సముదాయాలు, మాల్స్, మార్కెట్లు, ఇతర కార్యాలయాల కార్యకలాపాలను ఆ మూడు రోజుల పాటు పూర్తిగా మూసివేయనున్నారు. ఏడవ తేదీ అర్ధరాత్రి నుంచే కొత్త ఆంక్షలు అమల్లోకి వస్తాయి. దేశ, విదేశాలకు చెందిన అత్యంత ప్రముఖులు (వీవీఐపీ) ప్రయాణించే సమయంలో ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించాల్సివుంటుందని తెలిపారు. నిత్యావసర వస్తువులను రవాణా చేసే వాహనాలు మినహా మిగతా భారీ వాహనాలను ఢిల్లీ నగర పాలక సంస్థ, న్యూఢిల్లీ నగరాల్లోకి ప్రవేశించకుండా ఆంక్షలు విధించారు.

ఢిల్లీ విమానాశ్రయం నుంచి 18 హెూటళ్లకు వెళ్లే మార్గాల్లో విదేశీ ప్రతినిధుల రాకపోకలు సాగిస్తారు. వీటిలో 16 హెూటళ్లు ఢిల్లీలోనూ, రెండు హెూటళ్లు గురుగ్రామ్‌లోనూ ఉన్నాయి. హెూటళ్ల నుంచి సభా స్థలం ప్రగతి మైదాన్‌కు, రాజ్‌ఘాట్‌కు తీసుకెళ్తారు. ఢిల్లీ విమా నాశ్రయం పరిసరాల్లో నిర్దిష్ట సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రిస్తారు. విమానాశ్రయం నుంచి వివిధ హెూటళ్లకు, అక్కడి నుంచి సభా ప్రాంగణం ప్రగతి మైదానం వరకు, ఇతర చోట్లకు వాహనాలను నడిపారు. సమీపంలోని ఆస్పత్రులు, మార్కెట్లు, ఆకర్షణీయ ప్రదేశాలు, ట్రాఫిక్ పోలీసులు జారీ చేసే సూచనలు, వాహనాల కదలికలు వంటివాటిని అన్ని భాషల్లోనూ తెలియజేసేందుకు ఓ వర్చువల్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

ఢిల్లీ పోలీసుల అత్యుత్సాహం

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ పోలీసులు ప్రయత్నించారు. మంగళవారం నుంచి సూర్జిత్ భవన్‌లో మూడు రోజుల పాటు పార్టీ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం వర్క్‌షాప్ ప్రారంభం కావడానికి ముందు, ఢిల్లీ పోలీసుల బృందం సూర్జిత్ భవన్‌కు చేరుకుని, కార్యక్రమానికి అనుమతించలేమని వారికి తెలిపింది. ఎస్‌హెచ్‌ఓ నేతృత్వంలో బృందం వచ్చింది. జీ20 సమ్మిట్ ముగిసే వరకు సూర్జిత్ భవన్‌లో ఎటువంటి కార్యక్రమాన్ని అనుమతించరాదని ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరైన పార్టీ కార్యక్రమం అని, ఏసీపీతో సహా ఉన్నతాధికారులకు సమాచారం అందించామని సుర్జిత్ భవన్‌లోని యాజమాన్యం ఎస్‌హెచ్‌ఓకు తెలిపారు. ఏసీపీని సంప్రదించడంతో పోలీసు బృందం వెనుదిరిగింది. ఎస్‌హెచ్‌ఓ దురుసుగా ప్రవర్తించడంపై సీపీఐ(ఎం) నాయకత్వం ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. జాతీయ పార్టీ కార్యాలయంలో కార్యక్రమాలకు కూడా అంతరాయం కలిగించే చర్యపై ఎన్నికల కమిషన్‌తో పాటు ఇతరులకు ఫిర్యాదు చేస్తామని నాయకత్వం ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించింది. రెండు రోజుల క్రితం జీ20 సదస్సుకు ప్రత్యామ్నాయంగా సూర్జిత్ భవన్‌లో సమావేశమైన పీపుల్స్ గ్రూప్ 'వీ20'ని ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల వ్యతిరేకతతో మూడు రోజుల కార్యక్రమంలో చివరి రోజు సెషన్లను పూర్తిగా రద్దు చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పార్టీ కార్యక్రమాలకు అంతరాయం కలిగించేందుకు ఢిల్లీ పోలీసులు ప్రయత్నించారు.

రెండు టికెట్లు ఇస్తేనే బరిలో.. ఎమ్మెల్యే మైనంపల్లి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తనకు మల్కాజిగిరితోపాటు తన కుమారుడికి మెదక్ టికెట్ ఇస్తేనే బీఆర్ఎస్ తరపున బరిలో ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ టికెట్ల కేటాయింపుపై మంగళవారం మైనంపల్లి మరోసారి స్పందించారు. తిరుపతిలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. సోమవారం తాను పార్టీ గురించి ఏం మాట్లాడలేదని, వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించినట్టు తెలిపారు. తనకు తన కుమారుడే ముఖ్యం అన్నారు. జీవితంలో తాను ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని, తనను ఇబ్బంది పెడితే ఖచ్చితంగా బదులిస్తానని హెచ్చరించారు. మెదక్, మల్కాజిగిరి కార్యకర్తలే తనకు ప్రధాన్యం అన్న మైనంపల్లి, తాను ఏ పార్టీనీ విమర్శించనని, పార్టీలకు అతీతంగా ఉంటానని చెప్పారు. హైదరాబాద్ వచ్చాక కార్యకర్తలతో మాట్లాడి కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. తన కుమారుడికి మెదక్ టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

కమ్యూనిస్టులు మిత్రులే...శత్రువులు కాదు

టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కమ్యూనిస్టులు తమకు మిత్రులేననీ, శత్రువులు కాదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. అధికార పక్షానికి వ్యతిరేకంగా పోరాడి, పేదల పక్షానా నిలబడిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉంద న్నారు. అందుకే కమ్యూనిస్టులంటే తమకు గౌరవముందని చెప్పారు. వారు చట్టసభల్లో ఉండాలని తాము కోరుకుంటున్నట్టు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

సీట్లిస్తామని సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులను మోసం చేశారని విమర్శించారు. పదేండ్లు ఎమ్మెల్యే లుగా ఉన్న బీఆర్ఎస్ నేతలు అరాచకంగా సంపాదించారని ఆరోపించారు. 54.55 శాతం ఉన్న బీసీలకు 23 సీట్లు ఇచ్చి సీఎం కేసీఆర్ బీసీలకు అన్యాయం చేశారని తెలిపారు.

మహిళా రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని బీజేపీ, కాంగ్రెస్

కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళా రిజర్వేషన్లపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ వేదికగా రిజర్వేషన్ల కోసం పోరాడిన కవితపై ఆ పార్టీల రాజకీయ విమర్శలు వారికి చిత్తశుద్ధి లేదని స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

60 ఏండ్లు దేశాన్ని పాలించినా ఆ పార్టీలకు గిరిజనులు, మహిళల ప్రయోజనాల కోసం చట్టాలు చేయడం చేతకాలేదని విమర్శించారు. గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచి, 3,146 గిరిజన తండాలు, గోండు గూడాలు, చెంచు పెంటలను కొత్త గ్రామ పంచాయతీలుగా మార్చి గొప్ప నాయకులు కేసీఆర్ అని కొనియాడారు.

కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి నోరు విప్పలేదు

గిరిజనులు, మహిళల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఏనాడు పార్లమెంటులో పోరాడలేదని విమర్శించారు. మణిపూర్‌లో గిరిజనులు అల్లర్లకు అహుతులవుతుంటే కేంద్ర ఈశాన్య రాష్ట్రాల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి వారికి ధైర్యం చెప్పకపోగా, తెలంగాణలో నీచ రాజకీయాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లైనా గిరిజన విశ్వవిద్యా లయం ఏర్పాటు చేయని బీజేపీకి వారి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. 50 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు రిజర్వేషన్ల కల్పన చట్టాన్ని ఎందుకు చేయలేదో? రేవంత్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల కోసం, రాష్ట్రం కోసం నిరంతరం పని చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కూతలు కూస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బుద్ధిచెప్పడం ఖాయమని హెచ్చరించారు.

సామూహిక లైంగికదాడి కేసులో ఆరుగురు అరెస్ట్

- వివరాలు వెల్లడించిన సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-హయత్‌నగర్

రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌లో గంజాయి మత్తులో బాలికపై సామూహిక లైంగికదాడికి పాల్పడిన నిందితులను 24 గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురిని అరెస్టు చేయగా మరోకరు పరారీలో ఉన్నారు. మంగళవారం ఎల్‌బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను సీపీ డీఎస్ చౌహాన్ మీడియాకు వెల్లడించారు.

హైదరాబాద్ లాలాపేట శాంతినగర్‌లో నివాసం ఉంటున్న ఓ బాలిక వారం రోజుల కిందట మీర్‌పేట నందనవనంలో ఉన్న సోదరి ఇంటికి వచ్చింది. ఈనెల 21న బాలిక తన ఇద్దరు సోదరులతో కలిసి ఇంట్లో ఉండగా.. సీతారాంపేట, మంగల్‌హాట్‌లో నివాసం ఉంటున్న అబేద్-బిన్-ఖాలీద్ అలియాస్ అబిద్ తన స్నేహితులు తహసీన్ అలియాస్ టైసన్, మంకాల మహేష్ మరో నలుగురితో కలిసి ఇంట్లోకి ప్రవేశించారు. ఆ సమయంలో వారంతా గంజాయి మత్తులో ఉన్నాయి.

బాలిక సోదరులకు కత్తి చూపెట్టి భయపెట్టి.. అబేద్ బాలిక జుట్టు పట్టుకొని నోరు గట్టిగా మూయగా.. మిగతావారు ఆమె సోదరులను పట్టుకుని కత్తి చూపెట్టారు. ఆ తర్వాత బాలిక గొంతుపైనా కత్తి పెట్టి అబేద్ లైంగికదాడి చేశాడు. ఒకరి తర్వాత ఒకరు లైంగికదాడి చేశారు. అనంతరం విషయం తెలుసుకున్న బాధితురాలి బంధువులు మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు ప్రధాన నిందితుడు అబేద్-బిన్-ఖాలీద్ ఏ అబిద్ నందనవనం వైపు పోతుండగా సంతోష్‌నగర్ వద్ద ప్రత్యేక బృందాలు పట్టుకున్నాయి. నిందితుడి నుంచి కత్తిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తహసీన్ పరారీలో ఉన్నాడు.

'యూసీసీపై విస్తృత సంప్రదింపులు అవసరం'

న్యూఢిల్లీ : ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)పై నిర్ణయానికి వచ్చే ముందు దానిపై ప్రజలలో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ మురారి అభిప్రాయపడ్డారు. పార్లమెంటులో యూసీసీపై చట్టం చేయడానికి ముందే ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజల అభిప్రాయానికే విలువ ఉంటుందని చెప్పారు.

'కారు'చిచ్చు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు టిక్కెట్ కేటాయించకపోవడంతో ఆయన అనుచరులు మండిపడుతున్నారు. భవిష్యత్ కార్యాచరణపై ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో రహస్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తుమ్మల రానప్పటికీ ఆయన గ్రూపులోని కీలక నేతలంతా హాజరై చర్చించారు.

బీజేపీలోకి వెళ్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలపైనా చర్చించారు. జిల్లాలో బీజేపీకి కనీస బలం లేని దృష్ట్యా కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. షర్మిల కూడా కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న నేపథ్యంలో ఆ పార్టీలోనైనా తమకు న్యాయం జరుగుతుందా? లేదా? అనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం పాలేరు స్థానంపై ఆసక్తితో ఉన్న దృష్ట్యా కాంగ్రెస్‌లో చేరితే పాలేరు టిక్కెట్ తమకు వస్తుందా? లేదా? అనే అంశంపైనా చర్చించినట్టు సమాచారం. ఏదిఏమైనా కాంగ్రెస్‌తోనే తమకు భవిష్యత్తు అని మెజార్టీ అభిప్రాయం వెల్లడైనట్టు తెలుస్తోంది.

పొంగులేటి టార్గెట్‌గా కొత్తగూడెంపై బీఆర్ఎస్ కన్ను

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో

ఓడించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుంచి పొంగులేటి పోటీ చేస్తారనే వార్తల నేపథ్యంలో ఆ స్థానంపై దృష్టి సారించింది. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు కోనేరు సత్యనారాయణ అలియాస్ చిన్నీకి గాలం వేసింది. చిన్నీ బీఆర్ఎస్‌లో చేరతారనే నిర్ధారణకు వచ్చిన బీజేపీ మంగళవారం ఆయన ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం రద్దు చేసింది. ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నేతృత్వంలో సోమవారం సాయంత్రం నుంచి చిన్నీతో కొనసాగిన మంతనాలు మంగళవారం మధ్యాహ్నానికి ఓ కొలిక్కి వచ్చాయని సమాచారం. ఈ స్థానం నుంచి ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు చిన్నీ తండ్రి కోనేరు నాగేశ్వరరావు కాలం నుంచి వైరుధ్యాలు న్నాయి. చిన్నీ భవిష్యత్తుకు భరోసానిచ్చి కేసీఆర్ పార్టీలో చేర్చుకుంటున్నట్టు తెలిసింది. వనమా సైతం చిన్నీ చేరికను స్వాగతిస్తున్నారని సమాచారం.

సత్తుపల్లిలో ప్రత్యర్థిపై తిరకాసు..

సత్తుపల్లి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా టిక్కెట్ దక్కించుకున్న ప్రస్తుత ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన మట్టా దయానంద్‌ను ఇరకాటంలో పెట్టేందుకు అడుగులు వేస్తున్నారు. దీనిలో భాగంగానే ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన కొడారి వినాయకరావుతో దయానంద్ కులంపై ఫిర్యాదు చేయించినట్టు తెలుస్తోంది. వినాయకరావు ఫిర్యాదు మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్.. అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయి అధికారులతో స్క్రూటినీ టీంను ఏర్పాటు చేసి విచారణ చేయించారు. మట్టా దయానంద్ ఎస్సీ కమ్యూనిటీకి చెందినవారిగా నిరూపించుకోవడంలో విఫలమయ్యారని సత్తుపల్లి తహసీల్దార్ నివేదిక సమర్పించడంతో దయానంద్ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేస్తున్నట్టుగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లా అధికారులకు మంగళవారం సమాచారం చేరవేశారు. ఈ నేపథ్యం లో తన భార్య రాగమయిని రంగంలోకి దించాలనే యోచనలో దయానంద్ ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై దయానంద్ కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

ప్రపంచ పేద దేశాల వేదికగా మారిన బ్రిక్స్ !

- దక్షిణాఫ్రికా, గ్రీస్ పర్యటనకు బయలుదేరుతూ ప్రధాని మోడీ వ్యాఖ్యలు
- బ్రిక్స్ విస్తరణపై ప్రధానంగా చర్చలు

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా వర్ధమాన, పేద దేశాలు ఎదుర్కొనే సవాళ్లను చర్చించే వేదికగా బ్రిక్స్ మారిందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. దక్షిణాఫ్రికా, గ్రీస్‌ల్లో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరడానికి ముందు ఆయన ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. మంగళవారం నుండి గురువారం వరకు జోహాన్నెస్‌బర్గ్‌లో జరిగే 15వ బ్రిక్స్ సదస్సులో పాల్గొంటున్న మోడీ ఈ పర్యటనా సమయంలో బ్రిక్స్-ఆఫ్రికా ఔట్‌రీచ్, బ్రిక్స్ ప్లస్ డైలాగ్‌ల్లో పాల్గొంటారు. అలాగే పలువురు ప్రపంచ నేతలతో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు.

వివిధ రంగాల్లో పరస్పర సహకారానికి బలమైన ఎజెండాను బ్రిక్స్ అమలు చేస్తోందని మోడీ పేర్కొన్నారు. అభివృద్ధి చొరవలు చేపట్టడం, బహుముఖ్య వ్యవస్థలను సంస్కరించడంతో పాటూ మొత్తంగా పేద, వర్ధమాన దేశాలకు ఆందోళన కలిగించే అంశాలను చర్చించేందుకు బ్రిక్స్ ఒక వేదికగా మారిందని భావిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. భవిష్యత్ సహకారానికి రంగాలను గుర్తించడానికి, వ్యవస్థాగత అభివృద్ధిని సమీక్షించడానికి బ్రిక్స్ సదస్సు మంచి అవకాశమని అన్నారు.

ఆఫ్రికా, మధ్య ప్రాచ్యానికి చెందిన 20కి పైగా దేశాల అధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. వారిలో చాలామంది ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. సదస్సులో ఇది కూడా ప్రధాన చర్చనీయాంశంగా వుండనుంది. దక్షిణాఫ్రికాలో దిగిన వెంటనే అరెస్టు అయ్యే అవకాశం వున్నందున రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సదస్సుకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హాజరవుతారని భావిస్తున్నారు.

గ్రీస్ ప్రధాని ఆహ్వానం మేరకు ఈ నెల 25న దక్షిణాఫ్రికా నుండి గ్రీస్‌కు మోడీ వెళతారు. 40ఏళ్ళ తర్వాత గ్రీస్‌లో పర్యటిస్తున్న మొదటి భారత ప్రధాని తానే అయిన గౌరవం దక్కిందని మోడీ వ్యాఖ్యానించారు.



బహుముఖాలుగా సంబంధాలను విస్తరించుకునేందుకు, కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు తాను ఎదురుచూస్తున్నానని మోడీ పేర్కొన్నారు. అక్కడ గల భారతీయులతో కూడా ఆయన సమావేశం కానున్నారు.

జోహాన్నెస్‌బర్గ్ చేరుకున్న మోడీ

బ్రిక్స్ సదస్సుకు అదనపు ప్రాధాన్యత

షెడ్యూల్ టైం ప్రకారం జోహాన్నెస్‌బర్గ్ వాటర్‌క్లాఫ్ ఎయిర్ ఫోర్స్ బేస్‌కు చేరుకున్న ప్రధాని అక్కడ నుండి నేరుగా బ్రిక్స్ బిజినెస్ ఫోరం లీడర్స్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత బ్రిక్స్ లీడర్స్ రిట్రీట్‌లో కూడా పాల్గొన్నారు. 2019 తర్వాత ముఖాముఖి బ్రిక్స్ నేతలు భేటీ అవుతున్న సమావేశం ఇది. పైగా ఇరాన్, బంగ్లాదేశ్, ఇతర వర్ధమాన దేశాలను కలుపుకోవడం ద్వారా బ్రిక్స్‌ను విస్తరించాలని భావిస్తున్న నేపథ్యంలో ఈ సదస్సు అదనపు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన అనేక అతిథి దేశాల నేతలతో సమావేశమై, చర్చించేందుకు ఎదురుచూస్తున్నట్లు మోడీ జోహాన్నెస్‌బర్గ్‌లో పేర్కొన్నారు.

గుడిసె వాసులకు పరామర్శ



నవతెలంగాణ- వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌లోని శారదానగర్ కాలనీలో సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు గుడిసెలు పూర్తిగా మంటలలో బూడిదయ్యాయి. గుడిసెలలో ఉన్న అన్ని వస్తువులు పూర్తిగా దగ్ధం అయిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డితో కలిసి మంగళవారం ఘటనాస్థలానికి చేరుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కూడా ఇచ్చారు. అనంతరం బాధితులకు తాత్కాలిక ఖర్చులకు సామ రంగారెడ్డి 10,000 రూపాయలు అందజేశారు. వారితో పాటు నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగం శ్రీను తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ -నాగోల్

2024 ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్, ప్రమీల, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఒకరికి కారుణ్య నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్రవ్యాప్తంగా ఆఫీస్ సబార్డినేట్(అటెండర్) పోస్టులు ఖాళీగా ఉండడంతో వాటిని కారుణ్య నియామకాల కింద భర్తీ చేసేందుకు వీలుగా జూనియర్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడేషన్ చేస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద నియా మకాలు చేసే జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా లేకపోవడంతో చాలామంది కారుణ్య నియామకాల కోసం ఏండ్లు గా ఎదురుచూస్తున్న క్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ పలు సమావేశాలు, వివిధ సందర్భాల్లో మరణిం చిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా భర్తీ చేసి వారికి న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల మామిళ్ల రాజేందర్, జగదీష్ నాయకత్వంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి జీవో 79 తీసుకురావడంలో ఎంతో కృషి చేశారు. ఇందులో భాగంగా తాజాగా జీబీఎస్ బోయిన్‌పల్లిలో క్రాఫ్ట్ టీచర్‌గా మొహమ్మద్ సాజీద్ అత్తారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇతని కారుణ్య నియమాకానికి సంబంధించిన ప్రతిపాదనను డీఈవో ఆర్.రోహిణి, ఏడీ శ్రీనివాస్ రెడ్డి, సూపరిటెండెంట్ జి.రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఖాజా సోహెల్ అహ్మద్ కలెక్టర్‌కు పంపగా ఆయన ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్, కార్యదర్శి విక్రమ్ కుమార్, సహాధ్యక్షుడు, స్కూల్ ఎడ్యూకేషన్ యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్‌లను జిల్లా కార్యవర్గం సమక్షంలో మొహమ్మద్ సాజీద్ అత్తారి బోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమీదుల్లా సిద్దిఖీ, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, ఈసీ శంకర్, ముఖీద్, ఎం.ఏ ముజీబ్, స్కూల్ ఎడ్యూకేషన్ కార్యదర్శి ఎం.భాస్కర్, ఎంవై రవి, పరమేష్, కిరణ్ పాల్గొన్నారు.

'అభివృద్ధి అంటే తెలియని వారే విమర్శిస్తారు'



నవతెలంగాణ- వనస్థలిపురం

అభివృద్ధి అంటే తెలియని వారే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని విమర్శిస్తారని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు మండిపడ్డారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.3,292 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికే దక్కుతుందన్నారు. విమర్శలతో కాలయాపన చేయకుండా నియోజకవర్గ ఎన్నికల బరిలో తెల్చుకుందామని సవాల్ విసిరారు. రూ.658 కోట్లతో ఎల్బీనగర్‌లో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్ట్ కింద ఫ్లై ఓవర్ అండర్ పాసుల నిర్మాణం, 22 ఎకరాల స్థలంలో ఉన్న గడ్డన్నారం పాత పండ్ల మార్కెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిన నాలుగు టీమ్స్ హాస్పటల్లో ఒకటి రూ.1200 కోట్లతో 27 అంతస్తులలో 1000 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం ప్రజలకు అందుబాటులోకి రాబోతుందన్నారు. రూ.120 కోట్ల వ్యయంతో నియోజకవర్గ పరిధిలో ఎస్ఎన్‌డీపీ కింద వరద కాల్వల నిర్మాణం, జీహెచ్ఎంసీలో చేపట్టిన కాల్వలు, నాళాల మొత్తం పొడవు 12.03 కిలోమీటర్లు.. ఇప్పటివరకూ పూర్తైన మొత్తం పొడవు10.20 కిలో మీటర్ల అని తెలియజేశారు. రూ.80కోట్ల వ్యయంతో అదనంగా నియోజకవర్గంలోని ఓపెన్ డ్రైన్ల నిర్మాణం, రూ.25కోట్లతో ఫతుల్లా గూడాలో ఆధునిక, అత్యాధునిక అంగులతో ఆరున్నర ఎకరాల్లో సర్వమత స్మశాన వాటిక నిర్మించినట్లు తెలిపారు. రూ.4 కోట్లతో ఆక్సిజన్ పార్కును మున్సురాబాద్ డివిజన్‌లోని కామినేని ఫ్లై ఓవర్ కింద ఉన్న దాదాపు 0.9 ఎకరాల స్థలంలో నిర్మించడం జరుగుతుందన్నారు. రూ.8 కోట్లతో బీఎన్‌రెడ్డి సచివాలయం నగర్ కాలనీ దగ్గర వనస్థలిపురం రెడ్ ట్యాంక్ వెనుక స్విమ్మింగ్ పూల్స్, గ్రేటర్ హైదరాబాదులో 9 స్విమ్మింగ్ పూల్స్ ఉంటే అందులో ఎల్బీనగర్ ప్రాంతంలో రెండు సిమ్మింగ్ పూల్స్ తీసుకురావడం జరిగిందన్నారు. రూ.4 కోట్లతో హస్తినాపురం డివిజన్‌లో జై కృష్ణ ఎన్క్లేవ్ లో త్వరలో అందుబాటులోకి రానున్న మరో స్విమ్మింగ్ పూల్, రూ.100కోట్లతో నియోజకవర్గంలో 85 మీటర్ల మేర తాగునీటి వాటర్ లైన్, రూ.60కోట్లతో నియోజకవర్గంలో 14 థీమ్స్ పార్కులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రూ.200కోట్లతో నియోజకవర్గంలో కాలనీలో ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణం, రూ.20కోట్లతో ఆటోనగర్‌లో రాబోతున్న ఆధునిక బస్సు టెర్మినల్ అతి త్వరలోనే రానుందని..కాంగ్రెస్ బీజేపీ నాయకులు కోర్టులో కేసులు వేయడం వలన పెండింగ్‌లో పడ్డాయని తెలిపారు. రూ.18కోట్లతో షాద్‌నగర్ టెంపుల్ అభివృద్ధి, రూ.15 కోట్లతో వీరన్న గుట్ట టెంపుల్ అభివృద్ధి, రూ.15 కోట్లతో నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడలో జంతువుల సంరక్షణ కోసం అనిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు, రూ.2 కోట్లతో అనిమల్ క్రిమిటోరియమ్ ఏర్పాటు, రూ.300 కోట్లతో నియోజకవర్గంలోని మెయిన్ రోడ్‌లోని సీఆర్ఎంపీ రోడ్ల కింద అభివృద్ధి చేశామన్నారు. రూ.10 కోట్లతో చెరువుల సుందరీకరణ, రూ.4 కోట్లతో నాగోల్ నుండి మందమల్లమ్మ వరకు 6.2 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేస్తున్న సైకిల్ ట్రాక్ పెడస్టల్ పాత్, రూ.15 కోట్లతో నాగోల్ నుండి ఫతుల్లాగూడ మీదగా పీర్జాధిగూడ వరకు ఏర్పాటు చేసిన 4.47 కిలోమీటర్లు కొత్త లింకు రోడ్డు, రూ.7కోట్లతో నియోజకవర్గంలోని పలు డివిజన్లో 98 కాలనీలో ఏర్పాటు చేసి..1656 సీసీ కెమెరాలు, 150 కోట్లతో పలు డివిజన్లలో నిర్మించిన యూజీటీ లైన్స్, రూ.4 కోట్లతో నియోజకవర్గంలో పలు డివిజన్లో ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు, రూ.24 కోట్ల వెంతు 12 స్పోర్ట్స్ కోర్ట్సను నిర్మించినట్లు తెలిపారు. రూ.10 కోట్ల ప్రత్యేక నిధులతో నియోజకవర్గంలో చేసిన పలు అభివృద్ధి పనులు, రూ.40 కోట్లతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో 4000 మంది కుటుంబాలకు లబ్ధి, రూ.15 కోట్లతో పలు డివిజన్లో కమిటీ హాల్స్ నిర్మాణాలు చేసినట్లు వివరించారు. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పై పని పాట లేని కొంతమంది అసత్య ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి, ముద్ర బోయిన శ్రీనివాస్, భవాని ప్రవీణ్, పద్మనాయక్, కొప్పుల విటల్ రెడ్డి, సామా తిరుమలరెడ్డి, సాగర్ రెడ్డి, చెరుకు సంగీత, నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, చిన్న గోని శ్రీధర్ గౌడ్, చిరంజీవి, మల్లారెడ్డి, సత్యం చారి, శ్రీనివాస్ నాయక్, రాజిరెడ్డి, లింగాల రాహుల్, మహేష్ యాదవ్, జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రోడ్డును
నిలిపివేయాలంటూ ఆర్డీవోకు ఫిర్యాదు



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఎఫ్‌టీఎల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్న రోడ్డును నిలిపి వేయాలంటూ ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు సీపీఐ(ఎం) నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల యాదయ్య, మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ తార మతిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని పోల్కమ్మ చెరువులోని ఎఫ్ టీఎల్‌ను ఆక్రమించి రియల్ వ్యాపారులు రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. దానిని వెంటనే నిలిపి వేయాలని ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండలంలోని ఇరిగేషన్ అధికారుల అక్రమ అవినీతికి అనేక చెరువులు, కుంటలు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లోని భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇస్తున్న ముష్టికి ఆశపడిన అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలపై సమగ్రమైన సర్వే చేసి హద్దు రాళ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇరిగేషన్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శంకర్, శివ, బాబు, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం



• మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, హాట్రిక్ కొట్టడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని 28,33వ డివిజన్లలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయని అన్నారు. అందరికంటే ముందుగా ఎన్నికలకు మూడు నెలల సమయం ఉండగానే అభ్యర్థులు ప్రకటించడం చాలా గొప్ప విషయం అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల అభివృద్ధిలో పాల్పంచుకుంటూ ఉంటున్నాం కాబట్టే..ప్రజలపై నమ్మకంతో అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మహిళా కార్యదర్శి



రంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి జె.అనిత నాయక్ మంగళవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి తెలిపారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



బడంగ్ పేట్ :

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షి తులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతు న్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్‌లోని షాహిన్ నగర్, ఉస్మాన్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ వాదులు మంత్రి సబి తా ఇంద్రా రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంద న్నారు. అనంతరం మంత్రి పి.సబితా ఇంద్రా రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్య ర్థిగా ప్రకటించడంతో పార్టీలో చేరిన కాంగ్రెస్ వాదులు సయ్యద్ జావీద్, షేక్ ఫక్రుద్దీన్, షేక్ సల్మాన్, జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, సీనియర్ నాయ కులు అవినాష్, యువ నాయకులు ఎం ఏ హుస్సేన్ ఆధ్వర్యంలో మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమ న్యాయం



చైతన్యపురి :

సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేశాడని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన బీసీ బంధు పథకానికి లబ్ధిదారులైన వారికి మంజూరైన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ బంధు పథకం ప్రతినెల కొనసాగే పథకం అని అన్నారు. అనర్హులు ఎలాంటి నిరాశకు లోను కాకూడదని అన్నారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ మాట్లాడుతూ ఆర్కేపురం డివిజన్ లో 19మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, సిద్దగోని వెంకటేష్, శ్రీరాములు, జగన్, నవీన్, సునీత రెడ్డి, ఊర్మిళ, శైలజ, లతశ్రీ పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి
పెండ్లికి అండగా ఉప్పల ఫౌండేషన్



నవతెలంగాణ-నాగోల్

హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ చిలకలగూడ హమాలుబస్తికి చెందిన వికలాంగురాలు, నిరుపేద కుటుంబానికి చెందిన హిమబిందు వివాహానికి ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఈ మేరకు మంగళవారం నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయానికి పెళ్లి కూతురు తల్లిదండ్రులు వచ్చి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. స్పందించిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త.. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తె, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కూతురు, వారి కుటుంబ సభ్యులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల
పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓపెన్ స్కూల్ ప్రవేశాల పోస్టర్‌ను మంగళవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులతో కలిసి ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అక్షరాస్యతను పెంచాలనే ముఖ్య ఉద్దేశంతో పాటు చదవాలని ఆశవుండి చదువుకు దూరమైనవారు, వివిధ కారణాలతో చదువుకోలేని వారి కోసం ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకోవాలనే వారు దగ్గరలోని అధ్యయన కేంద్రాలను సంప్రదించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించాలి

• తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య ఆర్.లింబాద్రి



నవతెలంగాణ - ధూల్‌పేట్

సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించుకుని..మానవ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతిశాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో జరుగనున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగంలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతియేటా పెరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఈ సగటు మరింత ఎక్కువని ముఖ్యంగా మొదటి తరం మహిళల ప్రవేశం రోజురోజుకూ పెరుగుతుండడం స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళల బహుముఖీన ప్రగతి కేంద్రంగానే ఆయా సమాజాల ప్రగతి సాధ్యమవుతుందని అన్న అంబేద్కర్ ఆలోచనను ఆయన గుర్తుచేశారు. కంప్యూటర్ కోర్సులకు ఎక్కువ ప్రాధాన్యత పెరుగుతున్నప్పటికీ..సామాజిక శాస్త్రాల అధ్యాయనానికి కూడా విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్న కోర్సులలో చేరడం ద్వారా ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని చెప్పారు. ఈ సదస్సులో పత్ర సమర్పకులు ఆయా సామాజిక శాస్త్రాల పాఠ్యప్రణాళిక తీరుతెన్నులను, బోధనాపద్ధతులను గురించి విస్తృతంగా చర్చించాలని సూచించారు.

ఉస్మానియా విద్యాలయం.. సామాజిక శాస్త్రాల ప్రయోగశాల

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.రవీందర్ మాట్లాడుతూ.. ఉస్మానియా విద్యాలయం సామాజిక శాస్త్రాల ప్రయోగశాలని అన్నారు. అందుకే దేశంలోని ఇతర రాష్ట్రాలతో పాటు అనేక ఇతర దేశాలనుండి విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయానికి వస్తున్నారని చెప్పారు. ఈ సామాజిక స్పృహ వలనే ఈ విశ్వవిద్యాలయం అనేక ఉద్యమాలకు కేంద్రంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రయోగాత్మకమైన, నిర్మాణాత్మకమైన సంస్కరణలను విశ్వవిద్యాలయంలో ప్రవేశపెడుతున్నామని, అందులో భాగంగానే నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని అమలు చేయబోతున్నామన్నారు. దీని వలన విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకోవడం, ఉద్యోగాలు పొందడమే కాక ఉపాధి అవకాశాలను అందించగలరని వివరించారు.

సామాజిక సంక్షోభాలను నివారించే పరిశోధనలు జరగాలి

ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఆచార్య జి.హరగోపాల్ మాట్లాడుతూ..సామాజిక సంక్షోభాలను నివారించే పరిశోధనలు జరగాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సంబంధాలను వైజ్ఞానిక శాస్త్రాలు తెలియజేస్తే.. మానవసంబంధాల గురించి సామాజిక శాస్త్రాలు మాట్లాడతాయని అన్నారు. తల్లీదండ్రుల ఒత్తిడి కారణంగా ఐఐటీలలో సాంకేతిక శాస్త్రాలను అధ్యయనం చేసే విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా సామాజిక శాస్త్రాలవైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వడం వలన మానవుడిలో నేరప్రవృత్తి, మానవ సంబంధాల్లో హింస పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సుఖవంతమైన జీవితం కాక అర్థవంతమైన జీవితమే ఉన్నతమైనదని అనారు. కృత్రిమ మేధ మంచి పరిణామమే కానీ, దాని పర్యవసానం ఏ వైపరీత్యాలకు దారి తీస్తుందోననే అనుమానాన్ని వెలిబుచ్చారు. అన్నీ పనులు కృత్రిమ మేధ చేస్తే మనిషి ఏం చేయాలని ప్రశ్నించారు. శాస్త్రజ్ఞానం చంద్రమండలం వరకు పెరిగింది కానీ.. మానవీయత మాత్రం కుంచించుకు పోతున్నదని అన్నారు. కుటుంబంలో, సమాజంలో వైరుధ్యాలు సహజమే కానీ, వీటిని పరిష్కరించుకుంటూ అందరూ కలసిమెలసి జీవించాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు ఏ జ్ఞానాన్నైనా మానవీయ కోణంలో నుండి మాత్రమే అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. సమకాలీన అవ సరాలను బట్టి సామాజిక శాస్త్రాల తీరుతెన్నులను మార్చు కోవాలని అన్నారు. అనంతరం సదస్సు సావనీర్‌ను అతి థులు ఆవిష్కరించారు. ఈ సాంకేతిక సదస్సులలో ఆచార్య పార్థసారథి, ఆచార్య సౌజన్యలతో పాటు ఇతర అధ్యాపకులు పత్ర సమర్పణ చేశారు. సమావేశంలో డాక్టర్.ఐజాజ్ సుల్తానా, కన్వీనర్ డాక్టర్.తిరుపతి, డాక్టర్.భాస్కర్, డాక్టర్.శంకర్, డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.యాదయ్య, అనిల్, డాక్టర్.రాణి పాల్గొన్నారు.

'నందు ఆర్మీ అకాడమీ ద్వారా
ఎంతోమందికి ప్రభుత్వ ఉద్యోగాలు'

నవతెలంగాణ - చైతన్యపురి



నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ద్వారా ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారని ఆ సంస్థ చైర్మన్ నందు నాయక్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారిని మంగంళవారం ఆయన సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్ సీ జీడీ కానిస్టేబుల్ ఫలితాలలో నందు ఆర్మీ అకాడమీ నుండి 30మంది శిక్షణ తీసుకున్న వారిలో 25మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఐ ఫలితాలలో తమ దగ్గర శిక్షణ తీసుకున్న విద్యార్థులలో 40మంది ఎస్ఐ ఉద్యోగాలు సాధించారని అన్నారు. నందు ఆర్మీ అకాడమీ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి లక్ష్య సాధనకు కృషి చేస్తూనే ఉంటామని భరోసా ఇచ్చారు.

లైంగికదాడికి పాల్పడిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ -ఎల్బీనగర్

నందనవనంలో లైంగిక దాడికి గురైన మైనర్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయా లని సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ కమిషనరేట్, మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధి లోని నందనవనంలో మైనర్‌పై జరిగిన లైంగిక దాడిని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండించింద న్నారు. అత్యాచారం చేసిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు. బాధితురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాల న్నారు. లేనియెడల అన్ని ప్రజా సంఘాలను, అన్ని పార్టీ లను కలుపుకొని బాధితురాలి కుటుంబానికి న్యా యం జరిగేంత వరకూ ఆందోళన , పోరాటాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

హస్తినాపురం :



దుర్మార్గపు ఘటనలను అడ్డుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి విమర్శించారు. హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో కత్తులతో బెదిరించి మైనర్‌పై లైంగిక దాడి చేయడం నీచమైన చర్య అని.. నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో ఆగస్టు 15న గిరిజన మహిళపై జరిగిన ఘటన మరువక ముందే.. ఈ ఘటన జరగడం దురదృష్ట కరమని విచారం వ్యక్తం చేశారు. గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులంతా ఎక్కడున్నారని, ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం నందనవనంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మల్ రెడ్డి రాంరెడ్డిని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేసి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితులను అరెస్టు చేయకుండా. .ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేస్తారా అని రాంరెడ్డి పోలీసులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నిరసనలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సదాశివుడు, వేణు యాదవ్, మంజులా రెడ్డి, నర్సింహా యాదవ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మక్సూద్ అలీ, పన్యాల జైపాల్ రెడ్డి, రాజశేఖర్, రమేష్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బుర్ర మహేందర్, జయమ్మ, తోకటి కిరణ్, కారుకొండ శివ, దాసు, చంద్రం, కృష్ణారెడ్డి, గోపాల్, గౌస్, నరేందర్ రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌పై లైంగికదాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

మీర్ పేట్ :

మైనర్‌పై లైంగికదాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.సామిల్, ప్రకాష్ కారత్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నందనవనంలో 16 ఏండ్ల బాలికపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గంజాయి బ్యాచ్ కత్తులతో బెదిరించి మైనర్‌పై లైంగిక దాడి చేసిందే కాకుండా ఎవరికైనా చెబితే చంపుతామంటూ బెదిరించడం చూస్తుంటే చట్టంపై, పోలీసులపై భయం లేకుండా పోయిందని పేర్కొన్నారు. పరారీలో ఉన్న ఆ నిందితులను పట్టుకొని చట్టరీత్యా శిక్షించి బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రూ.50లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల అన్ని ప్రజా సంఘాలు, పార్టీలతో బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నిరుపేదల ఆపన్న హస్తం సీఎం సహాయనిధి



• కార్పొరేటర్ పవన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - బడంగ్ పేట్

నిరుపేదల ఆపన్న హస్తం సీఎం సహాయనిధి అని కార్పొరేటర్ యాథం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రంగనాయకుల కాలనీకి చెందిన లక్ష్మీనారాయణకు రూ.32,500 విలువ గల చెక్కు అందజేసింది. ఈ చెక్కును కార్పొరేటర్ లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లిలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజక వర్గం చక్రిపురం కాలనీలోని చర్లపల్లిలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆమ్ఆద్మీ పార్టీ స్టేట్ కన్వీనర్ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వారి వెంట రాముగౌడ్, మల్కాజిగిరి పార్లమెంటరీ ఇన్చార్జి సాయిలు, మేడ్చల్ ఇన్చార్జి మాజీద్, హైదరాబాద్ ఇన్చార్జి ప్రియాంక మార్థినేని, ఉప్పల్ ఇన్చార్జి ఉన్నారు. ఈ సారి ఉప్పల్ నియోజవర్గంలో ఆమ్ ఆద్మీపార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ప్రియాంక సూచించారు. అంతకుముందు పది వార్డ్‌లకు ఇన్చార్జీలను నియమించారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రకటించడంతో మంగళవారం బండారి లక్ష్మారెడ్డి సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట కార్పొరేటర్లు శాంతి సాయి జేన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

మంత్రి మల్లారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చమకూర మల్లారెడ్డికి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పోటీ చేసేందుకు బీఆర్ఎస్ టికెట్ రెండోసారి కేటాయించడం పట్ల పలువురు బీఆర్ఎస్ మేడ్చల్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మంత్రి మల్లారెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిసి పూల బోకేలు అందజేశారు. శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నివాసంలో స్వీట్స్ తినిపించుకొని బాణసంచా కాల్చి, బ్యాండ్ చప్పుళ్లతో డాన్సులు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. మేడ్చల్ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న మల్లారెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తన సొంత నిధులతో సీసీ రోడ్లు, ఆలయాలు నిర్మిస్తున్న మల్లారెడ్డి అందరికీ ఆదర్శంగా ఉన్నారన్నారు. కలిసిన వారిలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భాస్కర్ యాదవ్, మాజీ ఛైర్మెన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రాజు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ ప్రెసిడెంట్ హరత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశం, సర్పంచ్ బాబు యాదవ్, ఎంపీటీసీ కుమార్, పీఏసీఎస్ ఛైర్మెన్‌లు రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మున్సిపాల్టీ బీఆర్ఎస్ అధ్యక్షు శేఖర్ గౌడ్, విష్ణుచారి, ఉప సర్పంచ్ పెంటమ్మ, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, జగన్‌రెడ్డి, నాయకులు ఒగ్గు శంకర్, మెట్టు శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, గోమారం శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, దుర్గం వెంకటేష్, సింహాలు యాదవ్, అప్పల బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని కలిసిన జై భీమ్ సేవా సంఘం సభ్యులు




మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లారెడ్డిని ప్రకటించిన సందర్భంగా మంగళవారం జై భీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బక్క నరేందర్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కలిసిన వారిలో మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కమాలుద్దీన్, ప్రధాన కార్యదర్శి బేత్రి విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయమ్మ, సురేఖ, నియోజకవర్గ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఒకే వ్యక్తిలో స్త్రీ, పురుష జననాంగాలు

● ప్రపంచ వ్యాప్తంగా 300 కేసులే ● సంతాన రాహిత్యమని వస్తే బయటపడిన అసలు విషయం ● కిమ్స్ హాస్పిటల్‌లో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సతో ఊరట





నవతెలంగాణ-సిటీబ్యూరో

సాధారణంగా స్త్రీ, పురుషులకు వేర్వేరు జననాంగాలు, పునరుత్పత్తి అవయవాలు ఉంటాయి. పిండం ఏర్పడేటప్పుడు రెండు రకాల అవయవాలు ఉన్నా, ఆ తర్వాత హార్మోన్ల ప్రభావంతో ఏదో ఒకటే మిగులుతుంది. దానివల్ల పుట్టేసరికి ఆడపిల్ల, లేదా మగ పిల్లవాడు అనేది నిర్ణయం అయిపోతుంది. కానీ, అత్యంత అరుదైన కేసుల్లో జన్యూ ఉత్పరివర్తనం (మ్యుటేషన్) కారణంగా హార్మోన్లు తగినంత స్థాయిలో విడుదల కాకపోవడంతో.. స్త్రీ, పురుష పునరుత్పత్తి అవయవాలు రెండూ ఉంటాయి. ఇలాంటి కేసులు ప్రపంచంలో ఇప్పటివరకు కేవలం 300 మాత్రమే బయటపడ్డాయి. భారతదేశంలో 20 కేసులు మాత్రమే ఉన్నాయి. అలాంటి అత్యంత అరుదైన కేసు ఒకటి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి వచ్చింది. ఇందులోని సమస్య, అందించిన చికిత్స వివరాలను కన్సల్టెంట్ యూరాలజిస్టు, యూరో-ఆంకో, ఆండ్రాలజిస్టు, మూత్రపిండాల మార్పిడి, రోబోటిక్ సర్జన్ డాక్టర్ వై.ఎం.ప్రశాంత్ తెలిపారు. "మంచిర్యాలకు చెందిన 40 ఏండ్ల వ్యక్తి ఒకరు పిల్లలు పుట్టడం లేదని, పొత్తికడుపు కింది భాగంలో తీవ్రమైన నొప్పి కారణంగా అక్కడి వైద్యులు పరీక్షించి, సమస్య తీవ్రమైనది కావడంతో ఇక్కడకు పంపారు. ఇక్కడకు రాగానే అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎంఆర్ఐ పరీక్షలు చేయడంతో అసలు విషయం తెలిసింది. అతడికి వృషణాలు కిందకు రాకుండా.. ఉదర భాగంలోనే ఉండిపోయాయి. దాంతోపాటు లోపల గర్భసంచి, ఫాలోపియన్ ట్యూబ్‌లు.. ఇంకా యోనిలో కొంత భాగం కూడా ఉంది. దీన్ని వైద్య పరిభాషలో పెర్సిస్టెంట్ ముల్లేరియన్ డక్ట్ సిండ్రోమ్ అంటారు. శరీరంలో స్రవించాల్సిన యాంటీముల్లేరియన్ హార్మోన్ (ఏఎంహెచ్) తగిన స్థాయిలో రాకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. సాధారణంగా అయితే ఆ హార్మోనే పురుషుల్లో స్త్రీల పునరుత్పత్తి అవయవాలను అణిచేస్తుంది. కానీ కొద్దిమందిలో మాత్రం జన్యు ఉత్పరివర్తనం కారణంగా ఏఎంహెచ్ హార్మోన్ రాకపోవడం వల్ల స్త్రీ పునరుత్పత్తి అవయవాలు కూడా అలాగే ఉండిపోతాయి. కానీ విచిత్రం ఏమిటంటే, ఇలాంటివాళ్లు పైకి చూడటానికి సర్వసాధారణంగా ఉంటారు. పురుషుల్లో మీసాలు, గడ్డాలు బాగానే వస్తాయి. పురుషాంగం కూడా సాధారణంగానే ఉంటుంది. కానీ వృషణాలు లోపల ఉండిపోవడం వల్ల వీర్యకణాలు ఉత్పత్తికావు. దాంతో పిల్లలు పుట్టరు. మిగిలిన హార్మోన్లు అన్నీ మామూలుగానే ఉంటాయి. ఈ కేసులో రోగిని పరీక్షించినప్పుడు లోపల బ్లాడర్, ప్రోస్టేట్ పక్కనే చిన్నపాటి కణితి లాంటిది ఏర్పడింది. లోపల ఉన్న స్త్రీ పునరుత్పత్తి అవయవాల స్రావాల వల్ల ఇది ఏర్పడినట్లు తెలిసింది. అతడి హార్మోన్ల విశ్లేషణ చేయించగా, టెస్టోస్టిరాన్, ఎల్‌హెచ్, ఎఫ్ఎస్‌హెచ్, ప్రోలాక్టిన్ అన్నీ కూడా సాధారణ స్థాయిలోనే ఉన్నాయి. వృషణ తిత్తి మాత్రం ఖాళీగా ఉంది. వీర్యపరీక్ష చేయగా, అసలు వీర్యకణాలు లేవని తేలింది. ఇతర రక్తపరీక్షల ఫలితాన్నీ మామూలుగానే వచ్చాయి. అందువల్ల ముల్లేరియన్ డక్ట్ సిండ్రోమ్ ఉందని గుర్తించి.. లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం. చిన్నపాటి కోతలతోనే లోపల ఉన్న వృషణాలు, ఫాలోపియన్ ట్యూబులు, గర్భసంచి, యోనిభాగం.. అన్నింటినీ తొలగించాం. ఇప్పుడు ప్రతి మూడు నెలలకోసారి టెస్టోస్టిరాన్ రీప్లేస్‌మెంట్ చికిత్స చేయాలని సూచించాం. ఈ శస్త్రచికిత్స వల్ల అతడికి ఇన్నాళ్లుగా ఉన్న ఇబ్బందులన్నీ తొలగిపోయాయి. అయితే పిల్లలు పుట్టే అవకాశం మాత్రం లేదు. అదే 18 ఏండ్ల వయసు లోపల ఇలాంటి శస్త్రచికిత్స చేస్తే, వృషణాలను సాధారణ స్థితికి తీసుకొచ్చే అవకాశం ఉండేది. దానివల్ల పిల్లలు పుట్టడానికీ అవకాశం ఉంటుంది. అయితే నిరక్షరాస్యత, పేదరికం, సామాజికంగా ఉండే కొంత ఇబ్బంది, ఇతరత్రా కారణాల వల్ల ఇన్నాళ్లూ రాకపోవడంతో ఇప్పుడు వృషణాలను తీసేయడం తప్పలేదు" అని డాక్టర్ వై.ఎం. ప్రశాంత్ వివరించారు.

రాజాబహుదూర్ వెంకట్రాంరెడ్డి 154వ జయంతి



నవతెలంగాణ-కాప్రా

కోత్వాల్ రాజా బహుదూర్ వెంకట్రాంరెడ్డి 154వ జయంతిని రాష్ట్ర రెడ్డి జేఏసీ కో ఛైర్మెన్ పైళ్ల హరినాథ్‌రెడ్డి, ఉప్పల్ అధ్యక్షుడు తుమ్మల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాధిక చౌరస్తాలో వెంకట్రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 100 ఏండ్ల క్రితం పేద ప్రజలు చదువుకోడానికి నగరం నడిబొడ్డున రెడ్డి ఒక హాస్టల్ నిర్మించారని తెలిపారు. నేడు ఆ హాస్టల్ దినదినాభివృద్ధి చెందుతూ రాష్ట్రంలోనే వివిధ జిల్లాల్లోని రెడ్డి కులస్తుల్లోని విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పలు చోట్ల ఇతర కులాల విద్యార్థులు కూడా చదువుకుంటున్నారని చెప్పారు. రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి ఆశయా లకు అనుగుణంగా పనిచేయాలని రెడ్డీలకు పిలుపునిచ్చారు. త్వరలో కాప్రాలో వెంకట్రాంరెడ్డి కాంస్యవిగ్రహం ప్రతిష్టాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, బండారి నీలం రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, పడమటి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, కంచర్ల రాజిరెడ్డి, మధుసూద న్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి, కొత్త అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, మంజులా రెడ్డి, ఏనుగు సీతారాం రెడ్డి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకట్టుకునే విభిన్న కథాంశంతో కొత్త సినిమా

● వెండితెరకు పరిచయం అవుతున్న శివనాగరాజు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎం.వీ మూవీ మేకర్స్ పతాకంపై కప్పా మురళి నిర్మిస్తున్న రెండో చిత్రం ప్రొడక్షన్ నెంబర్ 2 సినిమా పూజా కార్యక్రమాలతో కల్యాణ్ నగర్‌లోని వీరాంజనేయస్వామి దైవసన్నిధా నంలో ప్రారంభమైంది. ఒక సినిమా తీయాలంటే ఆ సినిమా దర్శకుడు ఎలాంటి పరిస్థితులను దాటుకుని ముందుకు వెళ్లాలి అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రధాన తారగణం పై చిత్రీకరించిన ముహూర్త పు సన్నివేశానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి క్లాప్ నివ్వగా, గంగాధర్ కెమెరా స్విచ్చాన్ చేయగా, రమేష్ ఈ సన్నివేశా నికి దర్శకత్వం వహించారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ శివనాగరాజు నటన, ప్రతిభ గురించి తనకు బాగా తెలుసని, ఈ సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. శివ నాగరాజ్, విజయలక్ష్మి, ఆర్యన్, మాధురి నటిస్తున్న ఈ చిత్రం త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. శివ నాగరాజ్ హీరోగా వెండితెరకు పరిచయం అవుతూ స్వీయ దర్శకత్వం వహించనున్నారు. స్క్రీన్ ప్లే మాటలు, పాటలు శ్రీనాథ్. ఎస్ మ్యూజిక్ జాన్ భూషణ్, కెమెరామెన్ నాగేంద్ర. వి ఎడిటింగ్ కేతన్ కంచర్ల ఈ సినిమాకు టెక్నీషియన్లుగా పని చేస్తున్నారు.

బీసీలను మోసం చేసిన బీఆర్ఎస్

● ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో 52 శాతానికిపైగా ఉన్న బీసీలకు బీఆర్ఎస్ 23 అసెంబ్లీ స్థానాలను కేటాయింపులను చూస్తే బీసీల పట్ల బీఆర్ఎస్‌కు ఉన్న నిజ స్వరూపం బయటపడిందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బీసీలంతా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలు అంటే అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు చులకనగా మారిందన్నారు. 10 శాతం జనాభా లేని అగ్రవర్ణాలకు 58 అసెంబ్లీ స్థానాల కేటాయింపు చూస్తుంటే సీఎం కేసీఆర్ పాలన దొరల పాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్‌లో ఉన్న, ఇతర అగ్రవర్ణ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు ఆలోచన చేసుకుని, బీసీల నాయకత్వంలో పని చేస్తున్న ప్రజా పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రజా పార్టీలో బీసీలకు 70 అసెంబ్లీ స్థానాలను కేటాయిస్తావన్నారు. జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ స్థానాలను కేటాయిస్తా మన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన .. మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

జమ్మిగడ్డ భగత్ నగర్ కాలనీలో నివసించే తాపీ మేస్త్రీ రాంబాబు భార్య అనారోగ్యానికి గురికావడంతో ఆమె కాలును వైద్యులు పూర్తిగా తొలగించా రు. విషయం తెలుసుకున్న మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి రాంబాబు ఇంటికి వెళ్లి పరామర్శించా రు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకొని వెంటనే రూ.20వేలు అందజేశారు. దీంతో రాంబాబు కుటుంబ సభ్యులు లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాకలి రాజన్న, భగత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పడాల ఆనంద్ చారి, సింగం కిరణ్, యాకయ్య, నరసింహ, రాములు, పొన్నాల రమేష్‌చారి, కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి, రాఘవరెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం ఛైర్మెన్ పత్తికుమార్, సందీప్‌గౌడ్, ఉప్పల్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కప్పర సాయిగౌడ్, బాలరాజు గౌడ్, సాయి గౌడ్,ఉప్పల్ డివిజన్ మైనార్టీ ఛైర్మెన్ గజ్జల రాజు, గొల్లూరి ప్రభాకర్, అమీర్, పవన్, సన్నీగౌడ్, రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులను పర్మినెంట్ చేస్తానని మోసం చేసిన కేసీఆర్'

● హామీని అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులతో కలిసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-కాప్రా

అధికారంలోకి వచ్చిన వెంటనే జీహెచ్ఎంసీ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన మాట తప్పారని, కార్మికులను మోసం చేసిన సీఎంపై కేసు పెట్టాలని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తాలోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ జీహెచ్ఎంసీలో 25వేల మంది అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారని, వారందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కార్మికులు కష్టపడి హైదరాబాద్‌ను విశ్వనగరం అయ్యేలా నిరంతరం కృషిచేస్తున్నారని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్రం కోసం ఆందోళన చేశామన్నారు. ప్రతి రోజూ నగరంలో రోడ్లన్నీ శుభ్రం చేస్తున్నామన్నారు. అయినా ఇప్పటి వరకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలను పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జీతాలతో మా బతుకులు దుర్భరంగా మారాయని కార్మికులు వాపోయారు. ఇచ్చిన హామీ మేరకు కార్మికులను పర్మినెంట్ చేసేలా కేసీఆర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

బ్రాహ్మణ సంఘం భవనానికి.. స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-శామీర్‌పేట

బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి, యాగశాల, వేద పాఠశాల కోసం స్థలం కేటాయించాలని ఉమ్మడి శామీర్‌పేట మండల బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మంగళవారం మంత్రి మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని, భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కొల్తూరు ఉపేందర్ రావు శర్మ తెలిపారు. కాగా బీఆర్ ఎస్ పార్టీ మేడ్చల్ అభ్యర్థిగా మల్లారెడ్డిని ప్రకటించడంతో మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి ఉన్నత పదవులు అధిరోహించాల ని వేద పండితులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మెన్ మధుకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ నాయకులు పూరెళ్లి సంతోష్‌రెడ్డి, బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు మురళీధరశర్మ, ఉపాధ్యక్షుడు నందగిరి ఉపేందర్‌రావు శర్మ, కోశాధికారి దిలీప్ శర్మ, గట్టు ప్రణయ్ శర్మ, సంతోష్ శర్మ, వాసుదేవ శర్మ, భరత్ శర్మ, శివ శర్మ, మృత్యుంజయ శర్మ, నర్సింహ శర్మ, హనుమంతరావు శర్మ, శ్రీధర్ శర్మ, రామకృష్ణశర్మ, రాఘవేందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిపై ఆరోపణలు సరికాదు

● తిరుమల మెడోస్ కాలనీవాసులు



నవతెలంగాణ-బోడుప్పల్

కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల మెడోస్ కాలనీవాసులు అన్నారు. మంగళవారం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాలనీ అధ్యక్షుడు స్వామి, బోడుప్పల్11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యా, కాలనీవాసులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమం అనంతరం కాలనీకి చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి వెంకట్ స్వామి, కృష్ణమూర్తి, మెడిశెట్టి వెంకట్‌లు కార్యక్రమానికి సంబంధం లేని అంశాన్ని తెరపైకి తెచ్చి దాడి చేశారని వాపోయారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల మధ్య జరిగిన గొడవకు ఎలాంటి సంబంధం లేని మంద సంజీవరెడ్డిని బద్నాం చేయాలని చూస్తున్నారని అన్నారు. కాలనీ అభివృద్ధికి కృషి చేసిన సంజీవరెడ్డిపై కొందరు కావాలనే నిరాధారమైన ఆరోపణలు మాను కోవాలని హెచ్చరించారు. ఫెడరేషన్ పేరుతో రాజకీయాలు చేస్తున్న నాయకులు అక్కడ జరిగిన విషయం ఎంటో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని పేర్కొన్నారు. కాలనీలో మహిళలను సూటి పోటి మాటలతో హేళన చేసిన వారికి ఎలా మద్దతు ఇస్తారని ప్రశ్నించారు. కాలనీ నీట మునిగినప్పుడు ఫెడరేషన్ ఎక్కడ పోయిందన్నారు. మహిళలను హేళన చేసి మాట్లాడే వెంకటస్వామి, కృష్ణమూర్తి, రూప్ నారాయణ గుప్తా, హర్షరెడ్డిలపై ఇప్పటికే పీఎస్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు స్వప్న, మాధురి, శ్రీలత, రాధ, జయలలిత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన ఓ ప్రయివేట్ కంపెనీ బస్సు

● ద్విచక్ర వాహనదారుడు మృతి



నవతెలంగాణ-శామీర్‌పేట

ద్విచక్ర వాహనాన్ని ఓ కంపెనీ బస్సు ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన శామీర్‌పేట మండలం తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా, మార్కుక్ మండలం, వరదరాజ్‌పూర్ గ్రామానికి చెందిన సంపత్ కుమార్‌గౌడ్ శామీర్‌పేట మండలం తుర్కపల్లి జీనోమ్ వ్యాలీలోని యూజీయా ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం 5గంటల ప్రాంతంలో తుర్కపల్లిలో పని చేసే కంపెనీకి తన బైక్‌పై వస్తుండగా కొల్తూర్ నుంచి పోతారం వైపు వెళ్లే ఓ కంపెనీ బస్సు (బస్సు నెంబర్ టిఎస్ 07 యూజీ 1692) డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ సంపత్ బైక్‌ను ఢీ కొట్టింది. సంపత్ తలకు, ఛాతీ భాగంలో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. కాగా బైక్‌ను బస్సు సుమారు 100 మీటర్లు లాక్కెళ్లగా బైక్ పెట్రోల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగి బస్, బైక్ రెండూ పూర్తిగా కాలిపోయాయి. ఈ మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బొంతు శ్రీదేవిని కలిసిన జేకే కాలనీవాసులు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ జమ్మిగడ్డ జేకే కాలనీ వాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌ను మంగళవారం కలిశారు. 199/5 సర్వే నెంబర్‌లో నిర్మించుకున్న ఇండ్లను కూల్చేయాలని రెవెన్యూ శాఖ అధికారులు కాలనీకి రావడతో కాలనీ వాసులు కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌కి విషయం తెలిపారు. ఆమె వెంటనే కాప్రా ఎమ్మార్వోతో మాట్లాడి కొంత సమ యం ఇవ్వాలని కోరారు. సానుకూ లంగా స్పందించిన రెవెన్యూ అధి కారులు ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. అనంతరం ఇండ్లను కూల్చే వేయకుండా చూడాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరారు. గూడు కోసం అప్పులు చేసి ఇండ్లు నిర్మించుకున్నామని వాపోయారు. గూడు లేకుండా చేయొద్దని కన్నీ రు పెట్టుకున్నారు. సోమవారం వరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోరని అప్పటి వరకు మాజీ మేయర్ రామ్మోహన్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ రోడ్ నెం.5లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళవారం పరిశీలించారు. కాలనీ ప్రజల సౌకర్యం కోసం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.
నవతెలంగాణ-కాప్రా

'మేడ్చల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం'



నవతెలంగాణ-మేడ్చల్

కేసీఆర్ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి చామకూర మల్లారెడ్డిని ప్రకటించడంతో పట్ల గుండ్లపోచంపల్లి మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ రాజకుమారిసుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళ వారం ఆమె మాట్లాడుతూ..కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తాదన్నారు. మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వెల్లడించారు. సొంత డబ్బులతో సీసీ రోడ్లు, ఆలయాల నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. మేడ్చల్‌లో మరోసారి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు.

'మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ- కాప్రా

జీహెచ్ఎంసీ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించి, పర్మినెంట్ చేయాలని ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ముందు అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న ధర్నాకు బీ బ్లాకు అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి తో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాగిడి మాట్లాడుతూ.. మాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ మాట తప్పారన్నారు. తక్షణమే ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు.అందరిలాగానే పారిశుధ్య కార్మికులను సైతం సీఎం మోసం చేశారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైనది అన్నారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ ఇన్చార్జి మల్లికార్జునగౌడ్, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీసెల్ ఛైర్మెన్ పత్తి కుమార్, ఉప్పల్ ఎస్సీసెల్ ఛైర్మెన్ హెచ్‌ఆర్ మోహన్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కప్పర సాయిగౌడ్, మల్లాపూర్ డివిజన్ ఎస్సీసెల్ అధ్యక్షులు మనోహర్ తదితరులు న్నారు.

ఏటీఎం ధ్వంసం..నిందితుడిని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఏటీఎంను గ్యాస్ కట్టర్‌తో పగులగొట్టిన దొంగను జవహర్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. జవహర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. దండగుల సురేష్ కార్పొరేషన్‌లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. విధుల్లో నిర్లక్ష్యం కారణంతో ఇటీవల సస్పెండ్ కావడంతో మద్యానికి బానిసయ్యాడు. హకీంపేటలోని ఎస్బీఐ ఏటీఎంను రాత్రి 2 గంటల సమయంలో గ్యాస్ కట్టర్‌తో పగులగొట్టి డబ్బులు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుండగా సీఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకుని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

మరో ఘటనలో పాత నేరస్థులు...

తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తులను జవహర్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. వారం క్రితం బాలాజీనగర్ లోని వెంకటేశ్వర కాలనీ, చంద్రపురి కాలనీలోని రెండు ఇండ్లల్లో దొంగలు పడ్డారు. పాత నేరస్తులైన కట్ట సందీప్,, తన్నీరు రాజులను అదుపులోకి తీసుకొని విచారించారు. వారు నేరాలు చేసినట్టు అంగీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

ఎమ్మెల్యేను కలిసిన కోలను శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో కేపీ.వివేకానంద పేరును ప్రకటించడంతో మంగళవారం ఎమ్మెల్యేను వారి నివాసంలో బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి , భౌరంపేట్ నాయకులు మన్నె శేఖర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూరారం వాసుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారం కాలనీ 60 గజాలకు చెందిన దాదాపు 500 మంది ప్రజలు సుభాష్ నగర్ 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇండ్ల పట్టాలు లేదా పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సాధారణ' జెడ్పీ సమావేశం

- సంక్షేమశాఖలపైనే ప్రధాన చర్చ
- సమావేశానికి అధికారుల డుమ్మా
- మెమో జారీ చేయాలని జెడ్పీ చైర్మెన్ ఆదేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జెడ్పీ సమావేశం 'సాధారణం'గా సాగింది. సంక్షేమశాఖలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. మైనార్టీ బంధు, దళితబంధు, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలపై ఎక్కువగా చర్చించారు. విద్య, వైద్యం, రెవెన్యూ లాంటి ప్రధాన శాఖలపై అసలు చర్చనే జరగలేదు. కాగా జిల్లాలోని పలు శాఖల అధికారుల పనితీరుపై జెడ్పీ పాలక మండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు అధికారులపై సీరియస్ అయ్యారు. సంక్షేమ పథకాల గురించి కనీస సమాచారం ఇవ్వడం లేదని సభ్యులు ప్రశ్నించారు. తమకు తెలియకుండా పథకాలను విర్తింపజేయరాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన మంగళవారం అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) దేవసహాయం, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు, అక్రమ కట్టడాలు, కూల్చివేతలు, తూకాల్లో మోసాలు, గ్రంథాలయాల సెస్ సెస్ చెల్లింపు గురించి సమావేశం వాడి వేడిగా జరిగింది.

దుమ్మా అధికారులపై జెడ్పీ చైర్మెన్ సీరియస్

జెడ్పీ సమావేశానికి హాజరు కాని అధికారులపై జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి సీరియస్ అయ్యారు. సమావేశానికి అధికారులు రాకుంటే ప్రొగ్రెస్ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. ప్రతీ సారి దుమ్మా కొట్టడం పరిపాటిగా మారిందన్న ఆయన, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారితోపాటు మహిళా శిశు సంక్షేమ అధికారికి సైతం నోటీసులు జారీ చేయాలని జెడ్పీ సీఈఓ దేవ సహాయంను ఆదేశించారు. చర్చల సమయంలో జిల్లా అధికారులు అందుబాటులో లేకుండా కింది స్థాయి అధికారులను సమావేశానికి పంపిస్తే ప్రొగ్రెస్ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. కోర్టు కేసు ఉందని వెళ్లిన బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశురాం జెడ్పీ చైర్మెన్ సీరియస్ అయిన విషయాన్ని తెలుసుకుని వెంటనే సమావేశానికి వచ్చారు.

సంక్షేమ పథకాలు గురించి తెలియడం లేదు : సభ్యులు

జిల్లా మైనార్టీ అధికారి ఖాసీం నివేదికను సమర్పించగా.. మైనార్టీల కోసం ప్రభుత్వం తీసుకొచ్చే సంక్షేమ పథకాల గురించి ఎవ్వరికీ తెలియడం లేదని సభ్యులు ప్రశ్నించారు. మైనార్టీ బంధు ఎవరికి, ఏ కేటగిరీ ప్రకారం ఇస్తున్నారో తెలియదంటూ సభ్యులు అడిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాలని సంబంధిత అధికారికి సూచించిన జెడ్పీ చైర్మెన్ సూచించారు. దళితబంధుపై సంబంధిత అధికారి బాలాజీ నివేదిక సమర్పించగా.. ఘట్‌కేసర్ మండల పరిధిలో దళితబంధు ఇప్పిస్తామంటూ దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారని, కట్టడి చేయాలని ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అడిగారు. సబ్ ప్లాన్ నిధుల్లేవని, ఎస్సీ కార్పొరేషన్‌కు ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్న ఆయన, దాదాపు ఐదేండ్లుగా ఇదే పరిస్థితి ఉందన్నారు. నిధులు ఇవ్వకుండా ఎస్సీ కార్పొరేషన్ ఎందుకని ప్రశ్నించారు. దళారులు ఎవరైనా తెలిసి ఉంటే చెప్పండి చర్యలు తీసుకుందామని జెడ్పీ చైర్మెన్ బదులిచ్చారు.

లీగల్ మెట్రాలజీ తనిఖీల్లేవ్..

లీగల్ మెట్రాలజీపై సంబంధిత అధికారి నివేదిక సమర్పించగా, ఎక్కడా తనిఖీలు జరగడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని జెడ్పీటీసీలు శైలజ, తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని గ్రామ పంచాయతీల్లో తనిఖీలు చేశారు? ఏ విధంగా తనిఖీలు చేస్తున్నారని జెడ్పీ చైర్మెన్ సంబంధిత అధికారిని ప్రశ్నించారు. వారాంతపు సంతలు, పెట్రోల్ బంకుల్లో తనిఖీలే చేయడం లేదని గ్రంథాలయ చైర్మెన్ దుర్గా దయాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో 260 కేసులు నమోదు చేసినట్టు సంబంధిత అధికారి వివరణ ఇచ్చారు. గ్రామ పంచాయతీల గురించి డీపీఓ రమణమూర్తి నివేదిక సమర్పించారు. వెంటనే కలుగజేసుకున్న జెడ్పీ వైస్ చైర్మెన్ చీర్యాల గ్రామం పేరు లిస్టులో లేకపోడంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. చీర్యాలను మున్సిపాల్టీలో కలిపారా..? అని ప్రశ్నించారు. అక్రమ భవనాలు, కాంప్లెక్సుల జోలికి వెళ్లని అధికారులు, పేదలు ఇండ్లు నిర్మించుకుంటే మాత్రం వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కీసర, గోధుమ కుంటలో ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయన్నారు. గ్రంథాలయ చైర్మెన్ మాట్లాడుతూ తమ శాఖ వద్ద రూ.20 కోట్లు ఉన్నాయని చెప్పాగా.. ఆ నిధులతో ఏం చేయబోతున్నారని మంత్రి ప్రశ్నించగా.. ఘట్‌కేసర్, శామిర్‌పేటలో గ్రంథాలయాలకు సున్నం వేయించామని, అలియాబాద్‌లో రూ.63 లక్షలు, కీసరలో రూ.కోటికి పైగా నిధులతో బిల్డింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మేడ్చల్‌లో గ్రంథాలయాలు సరిగా లేవని, అందుకు రూ.70 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. గ్రంథాలయాల్లో రూ.5 భోజన కేంద్రాల ఏర్పాటుకు అనుమతివ్వాలని గ్రంథాలయ చైర్మెన్ మంత్రిని కోరారు.



పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి : మంత్రి మల్లారెడ్డి

రాష్ట్రంలో పేదల సంక్షేమం, వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా అభివద్ధి సాధించే దిశగా పరితపిస్తుంటారని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జెడ్పీ సమావేశానికి అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద రూ.3 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ నెల 26వ తేదీన 3వేల అర్హులైన లబ్దిదారులకు గృహలక్ష్మీ చెక్కులను అందజేస్తామని తెలిపారు. దళితబంధు పథకం రెండో విడత కింద 1,100 మందికి త్వరలోనే దరఖాస్తు చేసుకున్న వారికి అందజేస్తామన్నారు. బీసీబంధు, మైనారిటీ బంధు అందు కోసం రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, 24 గంటల పాటు విద్యుత్, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మంచి భోజనం, మన ఊరు-మనబడితో పాటు మరెన్నో కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు.

ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న కేసీఆర్ : జెడ్పీ చైర్మెన్

జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్టు చెప్పారు. అధికారుల కృషి, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హెడ్ ఆఫీసు దగ్గర జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులు జీహెచ్ఎంసీ కార్మికులు, (కంప్యూటర్ ఆపరేటర్లు, హౌస్ కీపింగ్, అవుట్ సోర్సింగ్ కార్మికులు) చేస్తున్న సమ్మెకు సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. రూ.300 వేతనం నుంచి పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చెయ్యడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీహెచ్ఎంసీ కార్మికులను పర్మినెంట్ చేసి పీఆర్సీని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పి నేరవేర్చకపోవడం కార్మికులను మోసం చేయడమేనన్నారు. ఈ ఎన్నికల్లో కార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ వెంటనే కార్మిక సంఘాల నేతలను, కార్మికులను చర్చలకు పిలవాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికులు ఐక్యంగా పోరాటాలల్లో పాల్గొనాలని, ఐక్య కార్మిక సంఘాల కలిసి జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశ అధ్యక్షులు నీలం చిరంజీవి, మహంకాళి సూరి, ప్రకాష్, జీహెచ్ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.



ప్రజలకు మౌలిక వసతులను కల్పించేందుకు సిద్ధం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని మల్లంపేట్ ప్రజలకు అభివద్ధితోపాటు మౌలిక వసతులను కల్పిస్తామని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. మల్లంపేట్ ఇందిరమ్మ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీలకు చెందిన వందలాది మంది మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్గత రహదారులు వేయించాలని, డ్రయినేజీ పైప్ లైన్ వేయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ హన్మంతరావు, ఎంబరి ఆంజనేయులు, అమర్నాథ్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులందజేత

ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యంగా పేదల అభివద్ధితోపాటు వారి ఆరోగ్యాలకు అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన 39 మంది లబ్దిదారులకు రూ.12 లక్షల 72 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం శంబిపూర్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అదే విధంగా ఐదుగురు పేదలు వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.7 లక్షల ఎల్ఓసీలను మంజూరు చేయించి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై హత్యాయత్నం కేసులో నిందితుడు రిమాండ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అభం శుభం తెలియని బాలుడిపై బ్లేడుతో గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని జగద్గిరిగుట్ట పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. సీఐ క్రాంతి కుమార్ తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి కూనా మహాలక్ష్మి నగర్‌లో లక్ష్మీ దుర్గయ్య దంపతులు నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు ఆదిత్య (9) సోమవారం ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటుండగా అదే బస్తీలో నివాసముండే యాదగిరి సమీపంలోని ఓ పాఠశాల వద్దకు బాలుడిని తీసుకువచ్చి గొంతు అదిమిపెట్టి బ్లేడుతో కోసి పరారయ్యాడు. బాలుడు చికిత్స పొందుతున్నాడు. ఇదిలా ఉండగా సీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని మంగళవారం పట్టుకొని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని జయదర్శిని ఎనక్లేవ్ రూ. 20 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, సాయి కప అపార్ట్మెంట్ వద్ద 10 లక్షల వ్యయంతో బి.టి. రోడ్డు పనులు, రూ. 32 లక్షల వ్యయంతో డ్రయినేజీ పైప్ లైన్ పనులు, ప్రజయ్ అపార్ట్మెంట్‌లో రూ. 18 లక్షల వ్యయంతో కె.ఎల్ .సంప్ వెల్ పనులకు మంగళవారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక మున్సిపల్ చైర్మెన్ సన్నా శ్రీశైలం యాదవ్ , వైస్ చైర్మెన్ గంగయ్య, కౌన్సిలర్ల తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి కాలనీ అభివద్ధే తమ ధ్యేయం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘ నాయకులు, సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు వెల్లువ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సీఎం కేసీఆర్ మూడవసారి టికెట్ కేటాయించిన సందర్భంగా కెపిహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ , మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ లు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్ లో కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, కంచంపల్లీ నాగరాజు, పవన్ కుమార్, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, రమణ, సురేష్ గౌడ్, లక్ష్మణ్, పాతురి గోపి, రాజేష్ రాయ్, పులి మురళి, సాయి శ్రీనివాస్, జాన్ మోసెస్, దినేష్ నాయుడు, రావెల్ షా, సుశీల్, లలిత, శారద, అల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఓటరూ తప్పనిసరి ఓటింగ్‌లో పాల్గొనాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఓటరూ తప్పనిసరి ఓటింగ్‌లో పాల్గొనాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రపంచ వయో వృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్వీప్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్‌కు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్దులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తూ, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్ ల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎంతో చైతన్యం కలిగి ఉన్న వయోవృద్దులు ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతూ వివిధ రకాల సదుపాయాలను అందుబాటులోకి తెస్తోందని చెప్పారు. ఇందులో భాగంగానే 80 ఏండ్లు పైబడిన వయోవృద్దులు, వికలాంగులు తమ ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందని వివరించారు. ఇంటి నుంచి ఓటు వేయదల్చుకున్న వారు ఎన్నికల ప్రకటన వెలువడిన మీదట నిర్ణీత ఫారం నింపి తమ అభ్యర్థనను తెలియజేస్తే, పోలింగ్ అధికారి నేతృత్వంలోని సిబ్బంది వారి ఇంటి వద్దకు వచ్చి సీక్రెట్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తూ ఓటు హక్కును



వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సదుపాయాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయోవృద్దుల కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, వీల్ చెయిర్ వంటి సదుపాయాలూ అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేస్తూ, పూర్తి అవగాహన కల్పించేందుకు వీలుగా కలెక్టరేట్, ఇతర కార్యాలయాల్లో నమూనా కేంద్రాలను నెలకొల్పినట్టు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి పలువురు సీనియర్ సిటిజన్‌లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పలు వురు సీనియర్ సిటిజన్స్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిని హరిప్రియ, స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస మూర్తి, తహసీ ల్దార్ శామీర్‌పేట్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రయల్ రన్‌కు సిద్ధం చేయండి

- త్వరలో అందుబాటులోకి మరిన్ని ఎస్టీపీలు
- ఎండీ దానకిషోర్
- వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలోవున్న ఎస్టీపీ పనుల తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో నిర్మాణం లోవున్న మరిన్ని ఎస్టీపీలు త్వరలో అందిబాటులోకి రానున్నాయి. తుది దశ నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను ట్రయల్ రన్ కోసం సిద్ధం చేయాలని ఎండీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం సుదర్శన్‌తో కలిసి ఫతేనగర్, పెద్ద చెరువు, నల్ల చెరువు, నాగోల్ ఎస్టీపీలను సందర్శించారు. తొలుత ఫతే నగర్ (133 ఎంఎల్డీ సామర్థ్యం) ఎస్టీపీకి వెళ్లిన అధికారులు ఇన్ లెట్, అవుట్ లెట్, పైపు లైను విస్తరణ పనుల్ని పరిశీలించారు. ఎస్బీఆర్, పీటీయూ తదితర సివిల్ పనులు పూర్తి చేస్తూనే యాంత్రిక సామగ్రి బిగింపు పనులు చేపట్టాలన్నారు. అలాగే చిన్న చిన్న ప్యాచ్ వర్కులను త్వరగా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు వీలుగా తయారు చేయాలన్నారు. అనంతరం పెద్ద చెరువు, నల్ల చెరువు, నాగోల్ ఎస్టీపీలను సందర్శించారు. పెద్ద చెరువు, నల్ల చెరువు ఎస్టీపీల ప్రాంగణాల్లో అంతర్గత రహదారులు, ల్యాండ్ స్కేపింగ్, లైటింగ్ తదితర పనులను అదనపు కార్మిక బందాలతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇక నాగోల్ (320 ఎంఎల్డీల సామర్థ్యం) విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఎస్టీపీ ప్రాంగణంలో ఎస్టీపీ థీమ్ పార్కు నిర్మించడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీవరేజీ ట్రీట్ మెంట్ ప్లాంట్ ప్రక్రియ తదితర అంశాలపై అధ్యయనం చేసే విద్యార్థులు, ఔత్సాహికులకు ఎస్టీపీల గురించి అవగాహన కల్పించడానికి వీలుగా ఇండోర్ ఆడిటోరియం నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎంలు సుదర్శన్, సుజాత, జీఎంలు, ఇతర అధికారులతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అభినయ శ్రీనివాస్‌కు కీర్తి పురస్కారం

68 నాటకోత్సవాలు, నాటక నిర్వహకుడిగా 460పైగా ప్రదర్శనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగు నాటకరంగంలో విశిష్ట సేవలందించిన వారికి ఇచ్చే కీర్తి పురస్కారాన్ని ఈ సంవత్సరం అభి నయ శ్రీనివాస్‌కి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం ప్రకటించింది. గత 35 ఏండ్లుగా భారతీయ నాటకరంగంలో ఆయన సేవలు మరపురానివి. హైదరాబాద్ కేంద్రంగా మొదలైన నాటక ప్రస్థానం జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చుకున్నారు. 1989లో నటుడిగా మొదలైన నాటకరంగ ప్రయా ణంలో అనేక నాటికల్లో నటించడం, దర్శకత్వం వహించడంతోపాటు సినిమా, టీవీలలో నటించి పేరు తెచ్చుకున్నారు. తెలుగు నాటకానికి డిక్సూచి లాంటి 'అభినయ' మాసపత్రికని 2004లో ప్రారంభించారు. ఆ పత్రికలో ప్రచురితమైన నాటక సమీక్షలు తెలుగు నాటకరంగానికి మార్గనిర్దేశాన్ని కలిగించాయనడంలో అతిశయోక్తి లేదు. అందరికి తెలిసిన ఆయన మరో కోణం నాటక నిర్వహకుడిగా 460పైగా నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. భారతదేశంలో మరె వరూ చెయ్యనన్ని 68 నాటకోత్సవాలను నిర్వహించి రికార్డ్ సృష్టించారు. ఇందులో నాటక పరిషత్‌లు, బహుభాషా నాటకోత్సవాలు ఉన్నాయి. ఈ ఉత్సవాలలో ప్రదర్శించిన ఇతర భాషా నాటకోత్సవాల ద్వారా అనేక తెలుగు నాటకాలు రూపొందించబడ్డాయి.

అందరూ నాటకాలు చూసేలా 'ట్రై కలర్ టీవీ' యూట్యూబ్ ఛానల్

బహుభాషా నాటకోత్సవాల ద్వారా నాటకరం గంలో



దేశవ్యాప్తంగా పేరును గడించారు. ఈ ఉత్స వాల నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖతో పాటు దేశంలోని 21 ప్రభుత్వ సాంస్కృతిక సంస్థలతో కలిసి పనిచేయడం అతని నిర్వహణ స్థాయిని తెలియ జేస్తుంది. అంతేకాదు గతంలో జరిగిన కృష్ణ పుష్కరాల సందర్భంగా ఏపీ సాంస్కృతిక శాఖ రెండు నెలల పాటు ఆయన సేవలను వినియోగించుకుంది. భారత ప్రభుత్వ సంస్థ సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, తంజా వూరు వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నిర్వహించిన 19 జాతీయ జానపద ఉత్సవాల నిర్వహణ బాధ్యతను అభినయ శ్రీనివాస్‌కి అప్పజెప్పింది. కరోనా సమ యంలో కళాకారుల కోసం అనేక నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేసి.. వాటిని రికార్డ్ చేసి ఆన్‌లైన్‌లో ప్రదర్శిం పజేసి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. 300కు పైబడి నాటకాలను ఆన్‌లైన్‌లో యూట్యూబ్ ఛానల్ 'ట్రై కలర్ టివి'లో ప్రదర్శింపబడి అందరూ ఆ నాటకాలు చూసే విధంగా ఛానల్‌లో అందుబాటులో ఉంచారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుద్ఘాతానికి గురై గేదె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సబ్ స్టేషన్ పరిధిలో నిచింతల్ డివిజన్ వివేకానంద నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 6 లో ఉన్న కాలనీ



కమ్యూనిటీ హాల్ వద్ద ట్రాన్స్ఫార్మర్ కు కంచె లేకపోవటంతో మంగళవారం అటుగా వచ్చిన గేదె ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న చెత్తను మేత మేయడానికి వచ్చింది. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుకుని విద్యుద్ఘాతంతో మృత్యువాత పడింది. అక్కడ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎటువంటి కంచె లేకపోవటం ప్రమదానికి కారణం అయ్యిందని కాలనీ ప్రజలు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండ సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ వద్ద అవుట్సోర్సింగ్ కార్మికుల నిరసన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్, గాజులరామారం జీహెచ్ఎంసీ సర్కిల్ ఆఫీస్‌ల వద్ద అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా ఉన్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పాల్గొని జీహెచ్ఎంసీ కార్మికులకు మద్దతు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, బొక్క ప్రభాకర్ రెడ్డి, శంకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్/కూకట్‌పల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించినందుకు గాను కృతజ్ఞతగా మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , మంత్రి మల్లారెడ్డి , ప్రభుత్వ విప్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , ఎమ్మెల్సీ నవీన్ రావు , కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులతో కలిసి ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు.

టీజీవో చైర్మెన్‌ను కలిసిన నూతన సెక్రటరీ అబ్దుల్ ఖాదర్




నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవల తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా సెక్రటరీగా నియమితులైన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ టీజీవో చైర్మెన్, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై విశ్వాసముంచి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అబ్దుల్ ఖాదర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కష్ణ యాదవ్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు అవకాశం ఇవ్వకపోవడం సీఎం ఆహంకారానికి నిదర్శనం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా 115 మంది బీఆర్ఎస్ అభ్యర్థులతో ప్రకటించిన జాబితాలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించకపోవడం చాలా దుర్మార్గం, దారుణం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్ మండిపడ్డారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల జనాభా గల ముదిరాజ్ కుటుంబ సభ్యులను విస్మరించడం ఆయన ఆహంకారానికి నిదర్శనమని విమర్శించారు. ముదిరాజ్ కులస్తులను మీరు చాలా తక్కువ అంచనా వేస్తున్నారని, ఓట్ల కోసం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు మీ ఇండ్లకు వస్తే.. తరిమి తరిమి బట్టలిప్పి కొట్టండని ముదిరాజ్ సోదరులకు అమ్మలకు అక్కలకు చేతులు జోడించి ఆయన విజ్ఞప్తి చేశారు.

ముదురుతున్న వివాదం



- పట్టు వదలని మైనంపల్లి.. మెట్టు దిగని అధిష్టానం..
- నేడు హైదరాబాద్‌కు రాక.. కార్యాచరణ ప్రకటన
- అభ్యర్థిని మార్చే యోచనలో బీఆర్ఎస్ అధిష్టానం
- సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వ్యవహారం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ టికెట్ల కేటాయింపునకు ముందు మంత్రి హరీశ్‌రావుపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్నే రేపాయి. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలి వాన అయ్యింది. తన టికెట్‌కు తానే ఎసరు పెట్టుకేలా చేసినట్టు అయ్యింది. కాగా మంగళవారం మైనంపల్లి మరోసారి స్పందించారు. రెండు టికెట్లు ఇస్తేనే బీఆర్ఎస్ నుంచి బరిలో ఉంటానని స్పష్టం చేశారు. టికెట్ల కేటాయింపుపై మెట్టు దిగకపోగా.. తిరుమల శ్రీ వారి దర్శనంలో ఉన్న ఆయన నేడు హైదరాబాద్ వచ్చి భవిష్యత్‌ను కార్యాచరణను ప్రకటించనున్నారు. అధిష్టానం కూడా మైనంపల్లి తరహాలోనే ఉండటంతో వ్యవహారం ముదిరేలా కనిపిస్తుంది. రెండు టికెట్లు ఇవ్వకపోతే ఇద్దరం స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేస్తామని మైనంపల్లి మరోసారి స్పష్టం చేయడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. మైనంపల్లి బీఆర్ఎస్‌లో ఉంటారా..? స్వతంత్రంగా పోటీ చేస్తారా..? రెబల్‌గా బరిలో ఉంటారా..? లేక కాంగ్రెస్‌లో చేరి పోటీ చేస్తారా..? అని క్యాడర్ సందిగ్ధంలో పడింది.

మైనంపల్లిని మార్చే యోచనలో అధిష్టానం..

మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చే యోచనలో ఆ పార్టీ అధిష్టానం ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మైనంపల్లి సీఎం కేసీఆర్‌కు స్వయాన మేనల్లుడు, బీఆర్ఎస్‌లో కీలకనేత మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించని అధిష్టానం ఈసారి కూడా మల్కాజిగిరి బీఆర్ఎస్ టికెట్‌ను హనుమంతరావుకే కేటాయించింది. అయినప్పటికీ మైనంపల్లి ఏమాత్రమూ తగ్గడం లేదు. బీఆర్ఎస్‌పై విరుచుకుపడుతున్నారు. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్న పార్టీ అధిష్టానం మల్కాజిగిరి నుంచి మైనంపల్లిని తప్పించి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సీహెచ్. మల్లారెడ్డి అల్లుడు, బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఈ టికెట్‌ను కేటాయించే యోచనలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. పార్టీపై వెనుకా ముందు ఆలోచించకుండా మైనంపల్లి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన ఎమ్మెల్యే టికెట్‌కే ఎసరు పెట్టేలా పరిస్థితులు దారి తీశాయి.

సీఎం కేసీఆర్‌ను కలిసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి..!



మైనంపల్లి వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న సీఎం కేసీఆర్ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధిమైనట్టు తెలుస్తోంది. సీఎం కేసీఆర్ పరిశీలనలో మర్రి రాజశేఖర్‌రెడ్డితోపాటు అల్వాల్ కార్పొరేటర్ చింతల విజయశాంతి పేరు కూడా ఉన్నట్టు సమాచారం. బీఆర్ఎస్ అధిష్టానం నుంచి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మంగళవారం పిలుపు వచ్చింది. మామ మంత్రి మల్లారెడ్డితో కలిసి సీఎం కేసీఆర్‌ను మర్రి కలిసినట్టు సమాచారం. ఈ పరిణామాలన్నింటినీ చూస్తుంటే దాదాపు మర్రి రాజశేఖర్‌రెడ్డికే మల్కాజిగిరి టికెట్ ఖరారు అయినట్టు సంకేతాలు అందుతున్నాయి. నేడు బీఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థిని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కూకట్ పల్లి మండలంలో కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని లోని పాపిరెడ్డినగర్ కాలనీ లో దరఖాస్తు చేసుకున్న వారికి జి ఓ 59 ద్వారా యజమాన్య హక్కులను కల్పిస్తు అర్హులైన ఆరుగురు లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ యజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి కేసీఆర్ అని, దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు జీవో నెంబర్ 58 ప్రకారం వారికి రెగ్యులరైజ్ చేసి జీవితంపై భరోసా కల్పించిన గొప్ప మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా 59 జి.ఓ కింద ప్రభుత్వం నిర్ణయించిన డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సైతం పొందారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న స్థల వివాదాలు సమస్యలో పేద మధ్య తరగతి కుటుంబాలు, నివసిస్తున్న స్థలాలకు కూడా యాజమాన్య హక్కు లేకపోవడం ద్వారా పడుతున్న ఇబ్బందులను రాష్ట ప్రభుత్వం గుర్తించిందన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు ధర్మారావు, చెర్ల రామకృష్ణా రెడ్డి, కనకా రెడ్డి, తడకల రాజిరెడ్డి, ప్రేమకుమార్, తాటి కిరణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్ పల్లి

ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

FDIA No. 229 / 2019 in O.S. 135 / 2010

బత్తిన శివరామ్ ప్రసాద్, వగైరాలు – పిటీషనర్స్ / వాదులు
Vs
నార్నే సరళాదేవి, వగైరాలు – రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To: R8, దివి వెంకట వరప్రసాద్, S/o. పిచ్చయ్య చౌదరి, R/o. Flat No.301, H.No. 2-2-1103/6/2, శ్రీనివాస సోమశేఖర తిలక్ నగర్, రామాంతపూర్, న్యూ నల్లకుంట, హైదరాబాద్ – 44, అను వారికి

పై నంబరు దావాలో వాది పై నంబరున Final Decree నిమిత్తం పిటీషన్ దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం **తేది.12.09.2023** న, ఉ.గం.10.30 ని॥లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ అక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

"కోర్టు వారి అనుమతితో"

ముదివర్తి రాఘవరావు,
పెళ్ళూరి వసుంధర,
స్థలం: ఒంగోలు
తేది: 21-08-2023 అడ్వకేట్స్, సీతారాంపురం, ఒంగోలు.

PUBLIC NOTICE

General Public hereby informed that my client **G.PRASHANTH RAO,** Son of **G. PRABHAKAR RAO,** Residing at house No.6-96/90, Plot no.88, Sumitra enclave, Jilleluguda, Balapur Mandal, Ranga Reddy District, 500097, Telangana State, is the absolute owner and possessor of FLAT NO. **G-3 OF GROUND FLOOR,** BEARING H.NO.**15-261/2, "SHAILAJA ENCLAVE",** Having Plinth Area of **640** Square Feet (including Common Area) along with Undivided Share of Land Admeasuring 20.30 Square Yards or Equivalent to 16.97 Square Meters (out of Total Land 520 Square Yards), on Plot Nos. **3 & 7,** in Survey Nos.**1, 2, 3 And 4,** Situated at **adjacent to T.R.R., Township of Meerpet Village, Balapur Revenue Mandal, Ranga Reddy District, Under Meerpet Municipal Corporation And Bounded By North: Staircase And Corridor, South: Open To Sky, East: Flat No.2 And West : Open To Sky** (aforesaid property shall be referred as schedule property) by Virtue of Registered Sale Deed, Vide Document No.**8710/2006,** Book-I, Dated : 06/04/2006, Registered in the office of the Sub-Registrar, Champapet, Ranga Reddy District It is represented by my client, that the following original document i.e., Registered Sale Deed, Vide Document **No.8056/2003,** Book-I, Dated: 10/07/2003, Registered in the office of the Sub-Registrar, Champapet, Ranga Reddy District, while shifting house above said document (8056/2003) was lost and it is not traceable in spite of best efforts and it is lost beyond recovery.

Incase any Person(s) or claimant has come into possession of the said original document, the same be restored to us within 15 days from the date of publication of this notice, failing it will be presumed that the above said property is free from encumbrances and any claim in respect thereof against my client will proceed further and complete the transaction. No further objections will be entertained and it shall be Null and Void and ineffective and shall be deemed to have been waived.

KOTLA SUDHAKAR
Advocate & Legal Advisor
H.No.7-3-23, Mallikarjuna Nagar,
Bairamalguda Village, Saroornagar,
Hydeabad-500079. Mobile No.0-9390626508
Dated: 23/08/2023

IN THE COURT OF THE HOM'BLE ADDL JUNIOR CIVIL JUDGE -CUM-VII ADDL METRO-POLITAIN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYAIHNAGAR
OS. No. 136 OF 2023

Between:
Smt. Sarala.J and another ...Plaintiffs
AND
1. Sri. Arutla Ravi Kumar,
2. All Concerned ... Defendants

To,
All Concerned.

Whereas the plaintiffs have instituted a suit against you for declaration of legal heirs of late Joshi Shahsi Kumar. Please take notice that the said case stand posted on dt: 20.09.2023 at 10.30 AM for your appearance and Written statement, if any in person or through an advocate.

\\BY ORDER OF THE COURT
J. VENUDHAR REDDY
K.BINDU
Advocates
"VRINDAVANAM-2-3-927, Road.No. 2, Arunodayanagar Colony, Nagole, Hyderabad — 68
Cell: 9440718322

IN THE COURT OF THE HON'BLE IST ADDL DISTRICT JUDGE AT: SANGAREDDY
A.S. No. 15 OF 2009

BETWEEN:
Sri. P.Pitcheswara Rao ...Appellant
AND
Sri. A.Vishwender (Died) & others ...Respondents

To,
R3. Yadna Sree W/o Chandramouli, R/o Karmanghat, Hyderabad.

NOTICE

Take notice that the above named Appellant filed the Appeal against you and others for setting a side the judgment and decree in OS No. 30 of 2013 dated 30-03-2019 passed by the Hon'ble Senior Civil Judge at Sangareddy on the file of Hon'ble IST Addl. District Judge at Sangareddy. The said appeal is posted to 12-09-2023 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you..

// BY ORDER OF COURT //
G.RAVINDER GOUD,
Advocates-Sangareddy.

IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGE AT SANGAREDDY
O.S. No. 26 OF 2016

BETWEEN:
Sri. G.Srinivas ...Plaintiff
AND
Sri. Prakash and another .....Defendants

To,
1. S.Prakash S/o. Late. Chandhrashekar, R/o. H.No: 3-4-88 Edlabazar, Sadashivpet (T & M), Sangareddy District.
2. Smt. M. Chilakamma W/o. M.Lingaiah R/o. H.No. 5-5-190/12/3/A, Patel Nagar, Hyaderabad

NOTICE

Take notice that the above named Plaintiff filed the Suit against defendants for Specific performance of agreement of sale dated 23-01-2015 in respect of suit schedule property against the defendants on the file of HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY against you and another. The said case is posted to 13-09-2023 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
J.RAM REDDY,
P.VISHNU VARDHAN REDDY,
Advocates - Sangareddy.

IN THE COURT OF THE MACT CUM HON'BLE CHIF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P.NO.1196 OF 2021

Between:
Zareen Begum 6Another ....Petitioner
AND
APSRTC & Others ... Respondents

To,
1. Mohd owais uddin, S/o: Khaja Omeruddin, Age, 21 Years, Occ: Sales Boy, R/O: 16-7-496, Azampura, chaderghat, Hyd R4
2.Mohd Shareef, S/o: Mohd Shareef, Age, Major, Occs Owner of The Moter cycle, R/o. 18-12-419/C/499, Hafeez Baba Nagar, Bandlaguda, Hyd-500005 ... R5

Whereas the above named Petitioners have Filed the above O.P. against you and another for want of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to 01-09-2023 for your appearance, you are required to appear before Hon'ble Coun at 10:30 am on the above date either in person or through and advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//
C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No : 36/1143-125/36
Shanthinagar Colony, Uppal, Hyderabad-39

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA
O.S. No. 545 OF 2022

BETWEEN:
Sri. M.Ananthaiah. ...Plaintiff
AND
Smt. Satyamma and others. .....Defendants.

To,
D2. Smt. Laxmi W/o Late Srinivas D/o Late Pentaiah, Aged about 53 years, Occ: House wife, R/o H.No: 13-14-71/B, Serilingampally, Rangareddy District.
D4. Smt. Rajeshwari W/o Ram das D/o Late Pentaiah, Aged about 45 years, Occ: House wife, R/o H.No: 2-8-85, Uppal Basti, Uppal, Hyderabad.
D12. Sri. Kommuri Krishnaiah Goud S/o Jangaiah Goud, Aged about 67 years, Occ: Agriculture, R/o H.No: 1-86, Ootupally Village, Shamshabad Mandal, Rangareddy Dist.

NOTICE

Take notice that the above named Plaintiffs filed the Suit against defendants for partition and separate possession in respect of suit schedule property against the defendants on the file of HON'BLE JUNIOR CIVIL JUDGE AT CHEVELLA against you and others. The said case is posted to 11-09-2023 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
M.GIRIDHAR,
G.VISHNU VARDHAN,
Advocates Sangareddy.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO.528 OF 2018
IN
O.S.NO.184 OF 2018

BETWEEN:
Smt Chamakura Sunitha @ Edulla Sunitha @ Pottigari Sunitha ....Petitioner/ Plaintiff
AND
Edulla Malla Reddy @ Siddi Malla Reddy and others ....Respondents/ Defendants

NOTICE

To
5. Smt Maddala Sucharitha Reddy, S/o. M. Anil Kumar Reddy, Age 31 years,Occ: Pvt Employee, R/o. H.No.16-2-752/21/27/A, Thriveni Nagar, Gaddi Annaram,Hyderabad.
6. Teerpalli Somi Reddy, S/o. T. Malla Reddy, Age 40 years, Occ: Agriculture, R/o.H.No.9-92, Sri Gayatri Nagar, Jillelaguda, Saroor nagar, Ranga Reddy District.

That the above suit has been filed against you and others for Partition and Separate Possession of the Suit Schedule Property and to declare the Registered Sale Deeds (1) Doc No.5771/2006, dated 12-12-2006, (2) Doc No.7034/2009, dated 31-07-2009, (3) Doc No.1889/2013, dated 18-02-2013, (4) Doc No.2367/2013 , dated 27-02-2013, (5) Doc No. 893/2015, dated 16-01-2015, (6) Doc No.4420/2015, dated 27-02-2015, (7) Doc No.21310/2015, dated 18-11-2015 all are SRO-Yadagirigutta as Null and Void and not binding on the Plaintiff and also interlocutory application and the said case is posted on 05-10-2023 at 10.30AM before the above said court for your presence and in case you the addressee herein fail to attend before the above said court in the above said case at 10.30AM on 05-10-2023, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
SENIOR CIVIL JUDGE: AT BHONGIR

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.NO.184 OF 2018

BETWEEN:
Smt Chamakura Sunitha @ Edulla Sunitha @ Pottigari Sunitha ....Plaintiff
AND
Edulla Malla Reddy @ Siddi Malla Reddy and others ....Defendants

NOTICE

To
5. Smt Maddala Sucharitha Reddy, S/o. M. Anil Kumar Reddy, Age 31 years, Occ: Pvt Employee, R/o. H.No.16-2-752/21/27/A, Thriveni Nagar,Gaddi Annaram,Hyderabad.
6. Teerpalli Somi Reddy, S/o. T. Malla Reddy, Aged 40 years, Occ: Agriculture, R/o.H.No.9-92, Sri Gayatri Nagar, Jillelaguda, Saroor nagar, Ranga Reddy District.

That the above suit has been filed against you and others for Partition and Separate Possession of the Suit Schedule Property and to declare the Registered Sale Deeds (1) Doc No.5771/2006, dated 12-12-2006, (2) Doc No.7034/2009 , dated 31-07-2009, (3) Doc No. 1889/2013, dated 18-02-2013, (4) Doc No.2367/2013, dated 27-02-2013, (5) Doc No.893/2015, dated 16-01-2015, (6) Doc No.4420/2015 , dated 27-02-2015, (7) Doc No. 21310/2015, dated 18-11-2015 all are SRO - Yadagirigutta as Null and Void and not binding on the Plaintiff and the said case is posted on 05-10-2023 at 10.30AM before the above said court for your presence and in case you the addressee herein fail to attend before the above said court in the above said case at 10.30AM on 05-10-2023, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
SENIOR CIVIL JUDGE: AT BHONGIR

IN THE COURT OF THE HON'BIE, X ADDL, CHIEF .JUDGE CITY CIVIL COURT AT :HYDERABAD
O.S.NO. 476 OF 2021

BETWEEN:
S. MADAN MOHAN ...PLAINTIFF
AND
J.ASHOK & ANOTHER ...DEFENDANTS

TO,
1. J.Ashok S/o. J.Vittal Aged about 52 years, Occ: Business R/o. H.No.1-8-161, Ganeshpuri Colony Dilsukhnagar, Hyd-500060.
2. S.Nagaraju S/o. S.Krishnaiah Aged about 47 years, Occ: Pvt.Employee R/o. H.No.8-2-231/B/316, Krishna Nagar Yousuf guda, Hyderabad - 500045.

Please take notice that the above said Plaintiff has filed a Suit for permanent injunction against both of you in the above said Court and the same is posted for your appearance on 11-09-2023. Therefore both of you are hereby directed to appear before the said Hon'ble Court on 11-09-2023 at 10.30 A.M., either in person or through an Advocate, failing which ex-party orders will be passed.

(BY ORDER OF THE COURT).
M/s. P. ID ASAGAR REDDY, V.UDAYASIMHA, J.VEERABRAHMA CHARY, SMT.LAKSHMI LAVANYA ADVOCATES
Flat No.G 1, 1st floor, Kranti towers, Barkatpura,Hyderabad.
Phone No: 9848843865.

PUBLIC NOTICE

The general public hereby informed that **MOHAMMED RAHMAT ALI S/o. LATE. MOHAMMED GAFFAR ALI,** aged about 29 years, Oce: Business. R/o. H.No.3-78/ 1, Athvelly Village, Medchal Mandal. Medchal-Malkajgiri District., has approached the Shriram Finance Ltd., Kukatpally Branch. Hyderabad .by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **MOHAMMED RAHMAT ALI S/o. LATE. MOHAMMED GAFFAR ALI,** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Plot Bearing No.57 Part (South Side Portion), admeasuring 125 Sq.Yds, (Out of 250 Sq.Yds), in Sy.No.299, Situated at Athwelly Village, Under Medchal Municipality, Medchal Mandal, Medchal-Malkajgiri District.. and bounded by: NORTH :Plot No.57 Part (North Side Portion, SOUTH: Plot No.58, EAST :Plot No.68 WEST : 25.-0'. Wide Road

R.VENKATESHWAR RAO
Advocate.
Panel Advocate of SHRIRAM FINANCE LTD. 5-3-29 Near Ramlayam Temple, Kukatpally Hyderabad - 72
Cell 9391093566,

PASSPORT MISSING

I, **Rajender Gupta** would like to inform the general public that my **Passport No: N6009123** Date of Issue : 23-12-2015, Date of Expiry : 22-12-2025 and I, **Asha Gupta** Would like to inform that my **Passport bring no: N6009396** Date of Issue : 23-12-2015, Date of Expiry: 22-12-2025 issued by regional Passport Office, Hyderabad have been lost. If any person find it, it is requested to return the same to us at below mention Address: Plot no 1262, Road no 36, Jubilee Hills Check Post, Hyderabad-500033.

IN THE COURT OF HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S.No. 285 of 2023

Between:
S. Pushpalatha .....Plaintiff
And
Mahesh .....Defendant

To,
Mahesh S/o. Not known, Aged 45 years, Occ: Employee, R/o. H No. 2-93/3, V.T. Colony, Opp. Swagath Grand Hotel, Jillelaguda Balapur Mandal, Ranga Reddy District (Defendant)

Please take notice that the Plaintiff herein has filed the above SUIT for EVICTION in respect of Suit Schedule property against you and upon hearing the Plaintiff the Hon'ble Court was pleased to order the service of notice/summons against you by way of this publication and matter was posted on **08-09-2023 at 10:30 AM.** Hence, you are advised to appear before the Hon'ble Court on said date otherwise the matter will be decided against you.

// ORDER BY THE HON'BLE COURT //
S. Krishna Mohan
G. Janga Reddy
Advocates
Office: H No. 7-2-88, Seethramnagar Colony Bairamalguda, Saroornagar Ranga Reddy District. Cell: 9493106077

PUBLIC NOTICE

The Gencral public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is deling with financing business in the course of business **Smt. Katta Poloramma, W/o. Late Katta Rana Rao,** approached our client for finance and nccepted to deposit her title deeds in rospet of her property i.e. All that the piece and parcel of Plot No.38 Western Part, , admeasuring 125 Sq.yards or 104.51 Sq.mtrs, in Survey No.66, Situated at Munganur Village, Abdullapurmet Mandal, Ranga Reddy Distriet, under Turkayamjal Municipality and Bounded as follows:
NORTH : Plot No.35
SOUTH : 30 ft Wide Road
EAST : Plot No.38 Eastern Part
WEST : Plot Nos.36 and 37
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from he date of this publication or else our clinet will procced with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Santoshnagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Polasani Sunitha, W/o. Laqte P.Rammohan Rao and Polasani Sruthi, D/o. Late P.Rammohan Rao,** approached our client for finance and accepted to deposit their title deeds in respct of their property i.e. All that the Flat No.240, in Second Floor of "Surya Saroj Apartment", bearing GHMC house No.11-20-1/240, having Plith area 850 Sq.feet, including common area, along with an undivided share of land admeasuring 23.13 Sq.yards or 19.33 Sq.mtrs, out of 1569.38 Sq.mtrs, in Plot No.1 and 4, in Survey No.5, Situated at HUDA Complex, Saroornagar Village and Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municipal circle of GHMC and Bounded as follows:-

BOUNDARIES FOR ENTIRE LAND :
NORTH : Plot No.5 and Road
SOUTH : 6 Mtrs Wide Road
EAST : Plot No.2 and 3
WEST : Neighbours Land

BOUNDARIES FOR FLAT
NORTH : Open to Sky
SOUTH : Corridor
EAST : Open to Sky
WEST : Flat No.239

towards security for the loan availed by them. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT:: HYDERABAD
O.S.No.350 OF 2020

BETWEEN:
BANK OF BARODA, NALLAKUNTA BRANCH, REP.BY IT'S CHIEF MANAGER. HYDERABAD. ......PLAINTIFF
AND
1) Chinthaluri Mahesh S/o.Somaiah R/o.H.No.15-12/1, 1st floor Swaroop Nagar, Uppal, Medchal Malkajgiri Dist.,-39
2) ChinthaluriYadaiah, S/o.Mogulaiah, R/o.H.No.2-58/C, Vardamankota, Nagaram, Suryapet 508279. ...DEFENDANTS

To
1) Chinthaluri Mahesh S/o. Somaiah R/o.H.No.15-12/1, 1st floor Swaroop Nagar, Uppal, MedchalMalkajgiri Dist.,-39

Take notice that plaintiff have filed the above suit being O.S.No.350 of 2020 on the file of the Hon'ble 20 th Junior Civil Judge's Court, City Civil Courts, Hyderabad for recovery of Rs. 4,29,094.34/- against the defendants. The Hon'ble Court ordered to serve the notice to defendant No.1 by way of publication and the above suit stands posted to **29.08.2023 at 10-30 A.M.** for your appearance in the above court, if you failed to appear on the said date, the case will be heard and decided against you in your absence.

(BY ORDER OF THE COURT)
Sravan Kumar Mannava, Advocate,
"APARAJITHA"
1-8-702/33/7,
Padma Colony, Veg. Market Road, Nallakunta, Hyderabad-44.

PUBLIC NOTICE

The general public hereby informed that our Client **Sri. Arijala Yadagiri Reddy S/o Late A.Narsi Reddy,** aged 62 years. Occ, Business, R/O H.No.11-09-55, Laxmi Nagar Colony, Kothapet, Saroor Nagar, Hyderabad, Ranga Reddy Dist, our client had purchased the schedule of the property in the year of 2022 by way of the Agreement of Sale cum General Power of Attorney with possession Doc No 5977/2022 Dated 23.07.2022 registered at Choutuppal, Nalgonda Dsit. Present Bhonghiri Dist. Recently our client came to know that he lost his original Link Document No.3308/2008 Dated 23.06.2008. In Sy. No. 669/P, 670, 674, 672, 679, 680/P, 681, 683, 684, 687/P & other Survey Numbers Situated at Malkapur Village, Choutuppal Mandal, Nalgonda Dist present Yadadri Bhongirir Dist. Plot No 3064 to an extent of 240 Sq. yds. If any person has found to return to me or our client we shall be thankful for the kind hearted.

If any person or persons found above document shall be return within the period of seven (7) days from the date of this publication. Otherwise our client will take necessary steps as per law for sale the property and no claim will be entertained thereafter on the above Original Link Document No.3308/2008.

(B.PRABHAKAR REDDY)
ADVOCATE,
H.NO. 11-10-85/3, Road No.4, S.B.I. Colony, Kothapet, Saroornagar, R.R.Dist.
Cell No.: 9885751488

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURT :: AT HYDERABAD
O.S. No. 2598 OF 2023

BETWEEN:
Kasetty Vimala & Kasetty Sailesh .....Plaintiffs
AND
1. The Tahsildar, Asif Nagar Mandal and Anr. .....Defendants

To
All Concerned.

NOTICE

Please take notice that the above named plaintiffs have filed above Suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late Kasetty Raghunath was passed away on 13-03-2023 and the matter is posted for publication regarding any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may appear before this Hon'ble Court on **31-08-2023 at 10:30 AM,** either in person are through on advocate duly instructed by you, with all relevant evidences, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Court //
M/s KALYAN RAM LAW ASSOCIATES
PUVVULA VIJAYA BHASKAR
Advocate
MIG-51, Dharmareddy Colony, Phase-I, KPHB Colony, Hyderabad, T.S-500072.
Ph : 7386644864

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL CHIEF JUDGE: CITY CIVIL COURTS COMPLEX, AT; HYDERABAD
I.A.No.381 OF 2019
IN
O.S.NO, 366 OF 2019

Between:
Sri. Kishore A Kamath and another .....Petitioner/Plaintiff
Vs
Penn Biochemical India Private Limited and 3 others .... Respondents/ Defendants

To,
Smt. Bhu Devi Reddy, W/o G. Ravinder Reddy, Aged: 59 years, Occ: Business, R/o. Plot No.7, Road No-5, Film Nagar Jubilee Hills Hyderabad, Telangana State-500033 .....Respondent No -3/D3

NOTICE TO RESPONDENT NO-3 /DEFENDANT No-3

Please take notice that, the petitioner/plaintiff filed the above case against you and three others for recovery of money an amount of Rs.60,39,500/- and also filed a petition for attachment before judgement of the above said amount out of the sale proceeds of house bearing No 8-2-293/82/F II / A/7 deposited in Indian Bank, Bank Street, Kothi and to pay the same to the petitioner. The Hon'ble court issued Summons/Notice to you on many occasions but you are avoiding to receive the same purposefully. Now the case is posted to 13-09-2023 for your appearance. Therefore, you are hereby informed that, you have to attend before the Hon'ble Court on 13-9-2023 at 10.30 A.M. either directly or through a Counsel to file your counter and written statement if any otherwise the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
V.NAGESWARA RAO
ADVOCATE
F.No.11, Satya Apartment, Road.No-3, Srinikethan Colony Banjara Hills, Hyderabad-34

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL.METROPOLITAN MAGISTRATE, HAYATHNAGAR, RANGA REDDY DISTRICT, AT HAYATHNAGAR
O.S.No. 668 of 2023

Between:-
Smt.Telukunta Bramaramba And others ......Plaintiffs
And
1. T.Saivineeth, S/o.Srinivas,
2. All Concerned .....Defendants

To
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the the Plaintiffs herein are the Legal Heirs and Successors of Late Telukunta Anjaiah, S/o.T.Bala Ramaiah @ Bal Ramaiah, who died on 17-01-2019 and also Consequently to declare the Plaintiffs herein are the absolute Owners and Possessors of the SUIT SCHEDULE 'A', 'B', 'C' AND 'D' PROPERTIES being the Legal Heirs and Successors of Late Telukunta Anjaiah, S/o.T.Bala Ramaiah @ Bal Ramaiah, who died on 17-01-2019 and the suit is stands posted to 11/09/2023. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on **11/09/2023 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE 'A' PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot No.67, admeasuring 205 Sq.yards or equivalent to 171.47 Sq.mtrs, in Sy.No.18, forming Part of the Layout Plan approved by the Gram Panchyath of Hayathnagar Village, Hayathnagar Mandal, R.R. District and bounded by: **NORTH** : Plot No.68 **SOUTH** : 30' feet wide Road, **EAST** : Plot No.66, **WEST** : Plot No.64

SCHEDULE 'B' PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot No.7, admeasuring 144 Sq.yards or equivalent to 120.38 Sq.mtrs, in Sy.No.601, situated at PEDDA AMBERPET VILLAGE, now Abdullapurmet Mandal (Erstwhile Hayathnagar Mandal), R.R.Dist and bounded by: **NORTH**: Neighbour's Land in Sy.No.601, **SOUTH** : Plot No.8, **EAST** : 25' feet wide Road, **WEST** : Plot No.6

SCHEDULE 'C' PROPERTY

All that the piece and parcel of Open House Plot bearing No.1821, admeasuring 202 Sq.yards or equivalent to 168.87 Sq.yards, which falls exclusively/jointly in Part of Land Sy.No.217, situated at DESHMUK Village, Pochampally Revenue Mandal, now Yadadri-Bhongir District (Erstwhile Nalgonda District) and being part and parcel of the Venture "ADILAKSHMI NAGAR" (commonly developed Lay-out Plan omprising a pool of lands bearing Sy.Nos.215 [illegible] Sy.No.217/ [illegible] Sy.No.218/ [illegible] of DESHMUK Village, Pochampally Revenue Mandal, now Yadadri-Bhongir District (Erstwhile Nalgonda District) and bounded by: **NORTH** : Plot No.1820, **SOUTH** : Plot No.1822, **EAST** : Plot No.1838 **WEST**: 33' feet wide Road

SCHEDULE 'D' PROPERTY

All that the piece and parcel of Open Land bearing Plot No.31, Block No.02, admeasuring 155 Sq.yards or equivalent to 129.58 Sq.mtrs, in Sy.Nos.27, 28 & 31, attached to A.P.H.B. Colony, situated at MEDCHAL Village and Mandal, Medchal-Malkajgiri District (Erstwhile Ranga Reddy District) and bounded by: **NORTH** : Plot No.30, **SOUTH** : Plot No.32, **EAST** : 20' feet wide Road, **WEST** : Plot No.24

(BY ORDER OF COURT)
Sd/-
M/s. P.Indra Reddy,
K.K.D.Prasad,
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు మానండి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనే ప్రదీప్‌రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రతిపక్ష పార్టీలు కావాలని ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనే ప్రదీప్‌రావు అన్నారు. మంగళవారం తిలక్ నగర్ లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మరోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రెండవసారి కాలేరు వెంకటేశ్‌ని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు మానాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీట్ల కేటాయింపు పై పునరాలోచించండి

-ముఖ్యమంత్రికి ముదిరాజ్ మహాసభ విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులను ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క నేతకు అవకాశం దక్కకపోవడం తీవ్ర విచారకరమని ముదిరాజ్ మహాసభ ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభ ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్,యువజన విభాగం అధ్యక్షుడు అల్లుడు జగన్‌లు మాట్లాడారు. తమకు జరిగిన అన్యాయంపై సమాజంలోని ఇతర వర్గాలు సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే పునః ఆలోచించుకొని తమ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈనెల 25 వరకు సీఎం సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం తమకు ఉందని, 25న జరిగే ప్లీనరీలో తమ భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి ప్రభాకర్,లక్ష్మణ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధం

● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేసేందుకుసిద్ధంగా ఉన్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్‌లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా డివిజన్‌లలో త్వరలోనే రూ.30 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. ఇప్పటికే నూతన డ్రయినేజీ, వాటర్ లైన్ లను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. అమీర్‌పేట డివిజన్ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం నూతన రిజర్వాయర్ నిర్మాణం, నూతన డ్రయినేజీ, వాటర్‌లైన్‌ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను వారం రోజు లలోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. శంఖుస్థాపన జరిగిన వెంటనే పనులు ప్రారంభించే విధం గా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సనత్ నగర్‌మెయిన్ రోడ్డు పై ఆక్రమణలను తొలగించి రోడ్డు విస్తరణ, డివైడర్‌ల పెండింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖైరతాబాద్ జోన్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకటేష్, డీసీ జగన్, ఈఈ ఇందిర, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, హరి శంకర్, హార్టికల్చర్, శ్రీనివాస్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

సహాయ సహకారాలు అందిస్తాం

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

శిశు విహార్ అభివృద్ధికి, నిర్వహణకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం వెంగళరావునగర్‌లోని శిశు విహార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా 0-6 వయసు గల పిల్లలకు శిశు విహార్ అందిస్తున్న వసతులు, మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా సంక్షేమాధికారి అధికారి శిశు విహార్ నిర్వహణ విధానాన్ని, అనాథ పిల్లలు, తల్లిదండ్రులు వదిలేసినా పిల్లలు, అశ్రద్ధ చేయబడిన 0-6 సంవత్సరాల పిల్లలకు భద్రత కల్పించి పునరావాసం కల్పించడం జరుగుతుందని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం శిశు విహార్‌లోని పిల్లల గదులు, వంటగది, స్టోర్ రూమ్, సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. నిత్యావసర సరుకులు సరఫరా చేసే ఏజెన్సీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లి పాలను అందించడంపై ఆరా తీశారు. ప్రాథమిక పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ కల్పిస్తున్న ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపి, ప్రత్యేక విద్య, వృత్తిలో నైపుణ్య శిక్షణ, వివిధ రకాల సేవలు అందిస్తున్న వారితో ముచ్చటించారు. శిశు విహార్ అందిస్తున్న సేవలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సీట్ల జాబితాను సవరించాలి



● 62 శాతం ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం

● ఈనెల 24న పూలే, అంబేద్కర్ విగ్రహాల ఎదుట ర్యాలీలు, ధర్నాలు, నిరాహార దీక్షలు

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ అభ్యర్థులపై బీసీలు తిరగబడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో 62 శాతం ఉన్న బిసిలకు 23 సీట్లు మాత్రమే కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే సీఎం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాను సవరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరిం చారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బీసీ కులాల నాయకులతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలలో 136 కులాలు ఉంటే కేవలం 5 కులాలకు టికెట్లు ఇచ్చారని, మిగిలిన 131 కులాలు ఓట్లు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో 80 మంది బీసీలు బలమైన అభ్యర్థులు ఉన్నారన్నారు. అర శాతం లేని రెడ్లకు 60 శాతం టికెట్లు కేటాయించారని, రెడ్లకు కేసీఆర్ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో సామాజిక న్యాయం లేదని, ఈటలను బర్తరఫ్ చేసిన మంత్రి స్థానాన్ని మరో రెడ్డికి కేటాయించేందుకు చూస్తున్నారన్నారు. పథకాలు అణగారిన వర్గాలకు, పదవులు అగ్రకులాలకు ఇస్తున్నారని మండిపడ్డారు. మహిళ బిల్లు కావాలని ఢిల్లీలో ధర్నా చేసిన కవిత రాష్ట్రంలో 7 మంది మహిళలకు టికెట్లు ఇచ్చారని, అందులో ఒక్క బీసీ మహిళ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 24న రాష్ట్రవ్యాప్తంగా పూలే, అంబేద్కర్ విగ్రహాల ఎదుట ర్యాలీలు, ధర్నాలు, నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు.26న బీఆర్ఎస్ పార్టీలో మోసపోయిన అభ్యర్థులతో హైదరాబాద్ నగరంలో మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆత్మ గౌరవం ఉన్న బీసీలు తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ నాయకులు దుర్గయ్య గౌడ్, కానకల శ్యామ్, గొడుగు మహేష్ యాదవ్, నాగరాజు గౌడ్, మధు, సింగం నాగేష్, శ్యామల, కుందారం గణేష్ చారి పాల్గొన్నారు.

బీసీల ద్రోహి సీఎం కేసీఆర్

● సెప్టెంబర్ నెలలో 5 లక్షల మందితో రాజకీయ యుద్ధభేరి

● బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగేందర్ గౌడ్

సీఎం కేసీఆర్ బీసీల ద్రోహి అని, బీసీలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరుతామని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్‌గౌడ్ హెచ్చరించారు.మంగళవారం బషీర్ బాగ్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన తెలిపి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో బీసీల త్యాగం వెలకట్టలేనిదని, అమరులైన వారిలో 90 శాతం మంది బీసీలే ఉన్నారని తెలిపారు.త్యాగాలు చేసిన బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ రాజకీయంగా అణగదొక్కుతున్నారని విమర్శించారు.అరశాతం కూడా లేని వెలమ సామాజిక వర్గానికి 11.5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 40 సీట్లను కేటాయించిన కెసిఆర్ 60 శాతం ఉన్న బీసీలను విస్మరిస్తూ టికెట్లు కేటాయి ంచకపోవడం అగ్రకుల దురహంకారానికి నిదర్శనమన్నారు. వెంటనే బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని, లేనిపక్షంలో బీసీలందరం ఏకమై వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు విజయ భాస్కర్ ,అనుదీప్, అజయ్, చంద్రశేఖర్, గణేష్, కుమార్, గౌతమ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కమబద్ధీకరించాలి



● డాక్టర్ కోట నీలిమ డిమాండ్

నవతెలంగాణ-బేగంపేట్

జీహెచ్ఎంసీ అవుట్ సోర్సింగ్ ఒప్పంద ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ డిమాండ్ చేశారు. బన్సీలాల్‌పేటలో మేకలమండి దగ్గర గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరి ంచాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా కొనసాగు తున్న సమ్మెకు మంగళవారం డాక్టర్ కోట నీలిమ సం ఘీభావం ప్రకటిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరి స్తామని కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని, ఈ సమ్మెకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 5 రోజులుగా సమ్మె చే స్తున్న స్థానిక మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పందిం చకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు కృష్ణ మాట్లాడుతూ క్రమబద్ధీకరణ సాధిం చే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు. కార్యక్రమంలో బాన్సిలాల్ పేట్ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నస్రిన్ బేగం, నాయకులు మధు, జి ఎల్ రమేష్ బాబు, చిరంజీవి, షాహిద్ బేగం పాల్గొన్నారు

గ్రేవియాడు పనులు పూర్తి చేయండి

● కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

గ్రేవి యాడ్ పనులు త్వరగా పూర్తి చేయాలని భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారు లు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని వాటర్ వర్క్స్ వెనుక ప్రాంతంలో ముస్లిం మైనార్టీల కోసం నిర్మిస్తున్న గ్రేవీయార్డ్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఇ.విజయ్ కుమార్ గౌడ్ మైనార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేవీ యార్డ్ పనులను ప్రారంభించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,అతిక్,మోసిన్,రఫిక్, యూసుఫ్ బాబా, జమీల్, అజార్, వేణు, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ల కేటాయింపు బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇప్పటికైనా పునరాలోచించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీఆర్ఎస్ పార్టీని హెచ్చరించారు. మంగళవారం కాచిగూడ అభినందన్ హెూటల్‌లో బీసీ సంఘాల ఆధ్వ ర్యంలో జాతీయ బీసీ సంక్షేమం కన్వీనర్ గుజ్జా కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, దీనిని సహించమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిన్న ప్రకటించిన 115 సీట్లు బీసీలకు కేవలం 21 సీట్లు మాత్రమే కేటాయించారు. ఒకవైపు బీసీలకు 50 శాతం టికెట్లు పెంచాలని బీసీ సంఘాలు, బీసీలు డిమాండ్ చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ గతం కంటే రెండు సీట్లు తగ్గించి 21 సీట్లు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్రంలో బీసీ వాదం బలంగా ఉందని, ఇలాంటి పరిస్థితులు బీసీలకు టిక్కెట్లు ఇస్తే ఖచ్చితంగా గెలుస్తారని, ప్రతి పార్టీ 70 అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించాలని, లేనిపక్షంలో బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి 50శాతం అసెంబ్లీ సీట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్ కోట్ల శ్రీనివాస్ అనంతయ్య వేముల రామకృష్ణ, రాజకుమార్, పగిళ్ల సతీష్, రాందేవ్, రాజేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

చెట్ల పొదలలో అప్పుడే పుట్టిన పసిపాప..



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అప్పుడేపుట్టిన పసి పాపను చెట్ల పొదలలో వదిలివెళ్లిన సంఘటన మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఉదయ్ తెలిపిన వివరాలు ప్రకారం, శ్రీరామ్‌నగర్ వద్ద గల ముబారక్ హెూటల్ పక్కనగల మైదానంలోని గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పాపను చెట్ల పొదలలో వదిలివెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అటువైపు వెళ్ళే వారు మధురానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడడంతో పోలీసులు అంబులెన్స్ ద్వారా పాపను నీలోఫర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయినట్లు గుర్తించారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కేసునమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

కార్మికులకు డబల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

● సీఐటీయూ సికింద్రబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్

నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్నా డబుల్ బెడ్ రూవమ్ ఇండ్లు వ్వకపోవడం దుర్మార్గం అని సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్. సికింద్రాబాద్‌లో మంగళవారం వారసిగుడలోని కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. వారు మాట్లా డుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 44 కార్మిక చట్టాలనుతుంగలోతొక్కి,నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్ర యత్నం చేస్తున్నా న్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మి కులు తినడానికి తిండి లేని, ఉండడానికి గూడు లేని పేదలు ఉన్నారని, వారికి డబల్ బెడ్ రూం ఇండ్లు కేటా ంచాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో పేదలందరిని సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరిం చారు. 31 మందితో బీసీడబ్ల్యు నూతన కమి టీని ఎన్నుక జరి గిందన్నారు. గౌరవాఅధ్యక్షులుగాటి.మహేందర్, అధ్యక్షు లుగా బి.కృష్ణ, కార్యదర్శిగానర్సింహ, కోశాధికారిగా శ్రీశైలం ఉపాధ్యక్షులుగా ఉప్పలయ్య, కొండయ్య, పర్శరాములు, వెంకటయ్యసహాయకార్యదర్శులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ నియోజకవర్గ పరిధిలో మంగళవారం రూ.కోటి 55లక్షల వ్యాయంతో సివరేజి లైన్, రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే దానం నాగేందర్, సోమాజిగూడ కార్పోరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్‌తో ప్రారం భించారు. అనంతరం సుబహాని బస్తీలో పర్యటించి గృహ లక్ష్మి పథకానికి సంబంధించిన ఆపోహలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డివిజన్ పరిధిలోని నిమ్స్ రామకృష్ణ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులతో సమావేశమై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన ప్రతివారికి ఇండ్లు ఇస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. గృహ నిర్మాణ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అండగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా టిక్కెట్ ఖరారు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నియోజకర్గం ఐక్యంగా ఉండి విజయం సాధించి సీఎంకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖైర తాబాద్ డివిజన్ అధ్యక్షులు అరుణ్, మహేందర్ బాబు, నగేశ్వర్ రావు, గణేష్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

25న యాదవ యుద్ధభేరి మహాసభ

● యాదవ విద్య వంతులు, సంఘాల వేదిక



నవతెలంగాణ-బంజారాహిల్స్

జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో యాదవులకు తగినన్ని సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25 న యాదవ యుద్ధభేరిమహాసభని నిర్వహిస్తున్నట్లు ఆ సభకు అఖిల భారత యాదవ మహాసభ, విద్య వంతుల,యాదవ సంఘాలు,33 జిల్లాలనుంచి భారీ సంఖ్యలో కదలి రావాలని విద్యా వంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలసాని వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమజిగుడా ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జవహర్ కార్పొరేటర్ లలితయాదవ్, కరాటే కళ్యాణి, శ్రీకృష్ణ విద్య సంస్థల అధినేత రవీంద్రనాథ్, లాస్య ఇన్ఫోటెక్ అధినేత ఓరుగంటి వెంకటేష్ తదితరుల యాదవులతో కలిసి మాట్లాడారు. ఈ సభలో వివిధ సమస్యలపై చర్చలు జరుగుతాయని, అవి పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25న నాగోల్ శుభం కన్వెన్షన్‌లో జరిగే ఈ సభకు యాదవులు కదలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు రేణుక, కనక లక్ష్మి,మంజుల, గౌతమ్, వెంకటేష్, కుమార్ యాదవులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి




● పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్

నవతెలంగాణ-అడిక్‌మెట్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అన్నారు. మంగళ వారంపీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్వర్యంలో విద్యా నగర్ నుంచి రాంనగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ మద్యం టెండర్స్‌కు మూడు నెలల ముందే నోటికేషన్ విడుదల చేసిన ముఖ్యమంత్రి సంవత్సరాల గడుస్తున్న 5వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ బకాయిలు చెల్లింకపోవడం దుర్మార్గం అని అవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాల పట్ల ఉన్న శ్రద్ధ విద్యార్థుల చదువులపై లేకపోవడం శోచనీయం అన్నారు. జిల్లా అధ్యక్షులు గడ్డం శ్యామ్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నాకల అని చెప్పి నేడు పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరంచేసే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట వ్యాప్త ఉద్యమ నిర్మాణం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కంచనపల్లి శ్రీను, జిల్లా నాయకులు గౌతం,గణేష్, లక్ష్మణ్, మహేష్, వికాస్,శివ,సాయి తదితరుల పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ సర్వతోముఖభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నామని, అడ్డగుట్ట ప్రాంతాన్ని సమస్యల రహితంగా తీర్చిదిద్దామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. అడ్డగుట్టకు కొత్తగా రూ.13.05 కోట్లతో 30 పడకల ఆసుపత్రిని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అడ్డగుట్టలో రూ.1.39 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మంగళవారం ప్రారంభించారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బీ ఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, అధికారులు, నాయకులతో కలిసి అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. పలు బస్తీలను పర్యటించి మంచినీటి పైప్‌లైన్లు, రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లోహియానగర్ సమీపంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజ శేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు దీపిక, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలతో కలిసి సివరేజ్ లైన్‌ను ప్రారంభించారు.

ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జి.నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌ఫర్‌ఉమెన్ (అటానమస్) ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ సెంటర్..జెంట్స్ అనే అంశంపై చర్చాగోష్టిని నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థినులైన హిమశ్రీ దేశాయ్ (పిక్సెల్ డేటా వ్యవస్థాప కురాలు), సృజన పెనుగొండ,రేణుకాచల్లా, రుద్రాక్ష రెడ్డి ,ప్యానలిస్టులుగా ఉ న్నారు. చర్చ సందర్భంగా వారు తమ వ్యవస్థాపక ప్రయాణం, నిర్ణయాత్మక దృక్పథం, ఆ ప్రయాణంలో ఎదుర్కొన్న ఇబ్బందులను పంచుకున్నారు. ఎంట్ర ప్రెన్యూర్‌షిప్‌ను కెరీర్‌గా ఎంచుకోవడంలో పూర్వ విద్యార్థులు, విద్యార్థుల మధ్య పరస్పర చర్చ వేదికగా ప్యానెల్ చర్చ కొనసాగింది. ప్రీ-ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ గ్రాడ్యుయేట్‌లకు సర్టిఫికెట్లు, మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం జెనీట్స్ ఇంక్యుబేషన్ సెంటర్ నిర్వహించిన ఐడియాథాన్ విజేతలకు నగదు బహు మతులను డీన్ అకడమిక్స్ డాక్టర్ కె.రామలింగారెడ్డి, డీన్ఐఅండ్ఐ డాక్టర్ఎన్. కల్యాణి పంపిణీ చేశారు. చర్చలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థినులకు కార్యక్రమ నిర్వాహకులు డా.పి.రేఖ, టి.మాలతిలత, డా.కె.మృదుల కృతజ్ఞతలు తెలిపారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల కోటా పెంచాలి

● మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గాప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మావతి దుర్గా ప్రసాద్‌రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను కోరారు. మంగళవారం బాగ్ అంబర్‌పేటలో ఏర్పాటు చేసి న మహిళా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహి ళలకు అవకాశం ఇస్తే భారీ మెజార్టీతో గెలిచే అవకాశం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యునికి కేటాయిం చిన సీటు పునఃపరి శీలించి, ప్రజల కోరిక మేరకు తనకు కేటాయించాలని ఆమె అధిష్టా నాన్ని కోరారు. తాను గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్నానని ఆమె వివరిం చారు. మహిళా కోటాలో తనకు సీటు కేటాయించాలని ఆమె సీఎం కేసీఆర్‌ను కోరారు.

119నియోజకవర్గ స్థానాల నుంచి 'బీఎస్ఎస్ఎం' పోటీ



● బీఎస్ఎస్ఎం సౌత్ ఇండియా ఇన్‌చార్జి మద్దిశెట్టి సామ్యేల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్నట్లు భారతీయ సర్వ సమాజ్ మహా సంఘ్(బీఎస్ఎస్ఎం) సౌత్ ఇండియా ఇన్‌చార్జి మద్దిశెట్టి సామ్యేల్ ప్రకటించారు. బీఎస్ఎస్ఎం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్ఎస్ఎం జాతీయ అధ్యక్షులు రామ్ కుమార్ వాలియా ఆదేశాల మేరకు నూతన కమిటీని ప్రకటించారు. బిఎస్ఎస్ఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రొ.మహమ్మద్ ఫయాజ్, వైస్-చైర్మన్ కాసీ సతీష్ కుమార్, మహిళా ఇన్‌చార్జిగా సర్దార్ రంజిత కౌర్, జాయింట్ సెక్రెటరీగా వడ్లూరి కనకరాజ్, యువజన అధ్యక్షులుగా ఐనపర్తి జఫణ్య, సనత్ నగర్ చైర్మెన్ మహ్మద్ అస్లాం, వైస్-చైర్మెన్ షేక్ రంజాన్, జనరల్ సెక్రటరీగా ఎస్.పాల్, ఏపి వైస్-చైర్మెన్ ఆర్.పీటర్‌లను ఎన్నుకున్నారు.

ఆశా పాటిల్ తన చిన్నతనంలో గిరిజనుల సాంప్రదాయ వస్త్రధారణ చూసి మురిసిపోయేది. వారి కళకు ఆకర్షితురాలయింది. శ్రామిక మహిళలు ధరించే వేషధారణ చూస్తే ఆమె కండ్లలో ఓ మెరుపు వెలిగేది. అయితే మారుతున్న ఫ్యాషన్ ప్రపంచంలో అలాంటి సాంప్రదాయ వస్త్రధారణకు గిరిజనులు సైతం దూరం కావడం గమనించింది. అందుకే మాయమవుతున్న ఆ సాంప్రదాయ హస్తకళను సంరక్షించాలనుకుంది. దాని కోసమే బంజారా కసుతి అనే సంస్థను స్థాపించింది. దీని ద్వారా కళను బతికించడమే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తుంది. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...

బంజారా హస్తకళలకు జీవం పోస్తూ...



గిరిజన హస్తకళలను ప్రోత్సహించాలనే ఆలోచన మీకు ఎలా వచ్చింది?

మాది కర్ణాటకలోని బీజాపూర్. నా చిన్నతనంలో ఎంబ్రాయిడరీ, మిర్రర్ వర్క్‌తో అలంకరించిన గిరిజన రంగురంగుల వస్త్రధారణ నన్ను ఆకర్షించేవి. అయితే వేగంగా మారిపోతున్న ఫ్యాషన్ ప్రపంచంలో చాలా మార్పు గమనించాను. చౌకైన, సౌకర్య వంతమైన ప్రత్యామ్నాయాలు దొరుకుతున్నాయి. దాంతో వారు క్రమంగా తమ సాంప్రదాయ దుస్తులను విడిచిపెట్టి సింథటిక్ చీరలకు మారుతున్నారు. ఈ మార్పు లంబానీ సమాజంలో ప్రత్యేక వారసత్వం, గుర్తింపు, ప్రశంసలలో క్షీణతకు దారితీసింది. తద్వారా సాంస్కృతిక గుర్తింపును కూడా కోల్పోతుంది. ఈ ధోరణి నాకు చాలా బాధ కలిగించింది. అయితే వారు సాంప్రదాయ దుస్తులు ధరించడం మానేసినప్పటికీ వారి గొప్ప వారసత్వాన్ని కాపాడుకోవడంలో, వారి నైపుణ్యాన్ని కాపాడుకోవడంలో ఇప్పటికీ అపారమైన విలువ ఉందని నేను గ్రహించాను. అందుకే లంబానీ కమ్యూనిటీ వారి సాంప్రదాయ ఎంబ్రాయిడరీ కళను పెంపొందించడానికి, అదే సమయంలో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడానికి 'బంజారా కసుతి' అనే సంస్థను స్థాపించాను.

బంజారా వారి నైపుణ్యం కోసం చేతివృత్తుల వారికి ఉపాధి కల్పించిన తర్వాత ఈ ప్రాంతంలో వచ్చిన మార్పు గురించి కొంచెం చెప్పగలరా?

సంస్థలో బంజారా కమ్యూనిటీకి చెందిన మహిళలను నియమించడం ప్రారంభించినప్పటి నుండి ఈ ప్రాంతంలో కొన్ని గుర్తించదగిన మార్పులను చూశాము. గిరిజన మహిళలు ఇప్పుడు జీవనోపాధి పొందగలుగుతున్నారు. తమ నైపు ణ్యాలు ప్రదర్శించడంతో పాటు కుటుంబాలను కూడా పోషించు కోగలుగుతున్నారు. ఆర్థిక స్వాతంత్ర్య భావాన్ని పొందారు. ఈ ఆర్థిక సాధికారత వారి శ్రేయస్సు, జీవన నాణ్యతపై సానుకూల ప్రభావాన్ని చూపింది. అదే సమయం లో వారి గొప్ప వారసత్వాన్ని కూడా కాపాడుతుంది. హస్త కళాకారులకు నా హృదయం లో ప్రత్యేక స్థానం ఉంది. వారిని నేను కలిసినప్పుడల్లా నన్నెంతో అభిమానంగా చూసు కుంటారు. జానపద నృత్యాల ద్వారా వారి వారసత్వాన్ని మా ముందు ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శ నల సమయంలో వారు చూపే ఉత్సాహం కళ పట్ల వారికున్న లోతైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. వారి కళ, సంస్కృతిని మరింతగా పెంచుకోవాలనే తపన కనబడుతుంది. ముఖ్యంగా ఈ స్త్రీల జీవితాలలో సానుకూల పరివర్తనకు కారణం కావడం నాకు సంతృప్తినిస్తుంది.

మార్కెట్‌కి తీసుకువచ్చే ఉత్పత్తులకు ఆదరణ ఎలా వుంది?

బంజారా హ్యాండ్ వర్క్ అనేది లంబానీ కమ్యూనిటీకి చెందిన మహిళలు చేపట్టే ఉచిత హ్యాండ్ ఎంబ్రాయిడరీ. ఈ క్రాఫ్ట్ రంగురంగుల దారాలు, క్లిష్టమైన డిజైన్స్, మిర్రర్ వర్క్, కుట్టు పద్ధతులు, ప్యాచ్‌వర్క్ వంటి విభిన్న నైపుణ్యాలతో కూడుకొని ఉంటుంది. సున్నితమైన చేతిపని, శ్రద్ధ, అధ్యయనం, నైపుణ్యం, కళాత్మకతలతో కూడిన విభిన్న కలయిక మా ఉత్పత్తులను మార్కెట్‌లోని ఇతరుల నుండి వేరు చేస్తుంది. అలాగే ఈ ఉత్పత్తు పట్ల వినియోగదారుల నుండి ప్రతిస్పందన చాలా సానుకూలంగా ఉంది. మంచి ప్రశంసలు వస్తున్నాయి.

ఏ ప్రయాణంలోనైనా అడ్డంకులు తప్పవు, మీరు వాటిని ఎలా అధిగమించారు?

సానుకూల మార్పు కోసం మనం ప్రయాణం ప్రారంభిస్తున్నప్పుడు అడ్డం కులు కచ్చితంగా ఉంటాయి. మేము ఎదుర్కొన్న ముఖ్య మైన సవాళ్ల లో ఒకటి మా కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను అర్థం చేసు కోవడం. అలాగే మా ఉత్పత్తులకు మార్కెట్ సరిపోతుందని నిర్ధా రించుకోవడం. ఈ సవాలును అధిగ మించడానికి మేము చేతి పనుల ప్రమోషన్, పునరుద్ధరణకు అంకితమైన ప్రసిద్ధ ఎన్‌జీఓ దస్కర్ మద్దతు తీసుకున్నాం. దస్కర్ వారు మా ఉత్పత్తులను మార్కెట్లో విలక్షణంగా, ఆకర్షణీయంగా ఉండేలా డిజైన్ చేయడంలో విలువైన నైపుణ్యాన్ని అందించారు. వారి సహకారంతో మేము మా ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశ పెట్టగలిగాం. అదే సమయంలో లంబానీ కళారూప సారాన్ని కూడా కాపాడుకున్నాం.

మహిళలను మరింత బలోపేతం చేయడానికి ప్రణాళికలు ఏమిటి?

భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాతో కలిసి పని చేస్తున్న మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడం మా లక్ష్యంగా పెట్టుకున్నాం. వారు నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం పొందేలా చేయడం మా ప్రాథమిక లక్ష్యం. వ్యవస్థాపక ప్రయత్నాలలో వృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలు, వనరులు, మద్దతు వారికి అందించడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి.

ప్రజల నుండి మీరేం కోరుకుంటున్నారు?

సాంప్రదాయ హస్తకళను స్వీకరించండి. సాంప్రదాయ కమ్యూనిటీల పనిని గుర్తించడానికి సమయాన్ని వెచ్చించండి. నైపుణ్యం కలిగిన డిజైన్ వ్యవస్థాప కులుగా మారడానికి వారి ప్రయాణంలో వారికి మద్దతు ఇవ్వండి.







కంట్రోల్ చేసుకోవచ్చిలా...!

బరువు తగ్గడానికి అందరికీ ఒకే విధమైన డైట్ ఉంటుందని చెప్పలేం. అది జీవన విధానాలు, శారీరక తీరు, అవసరాలపై ఆధారపడి ఉంటుంది. అయితే బరువు సమతూకంగా ఉండి, చక్కని ఆరోగ్యం కోసం మాత్రం ఓ ప్రణాళిక ఎంతైనా అవసరం. అందుకోసం డైట్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే...

- ధాన్యాలు, పప్పులు, తృణ ధాన్యాలు, పండ్లు, నట్స్, గింజలు ఆహారంలో భాగంగా తీసుకోవాలి.
- రిఫైండ్ పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండడం ఉత్తమం. కొవ్వు పదార్థాలు బాగా తగ్గించాలి.
- నువ్వుల్లో ఐరన్ చాలా అధికంగా లభిస్తుంది.
- కూరగాయల రసాలు ఆహారంలో భాగం చేసుకుంటే యాంటీ ఆక్సిడెంట్లు బాగా లభిస్తాయి. కీరా, టమాటా, క్యారెట్, బీట్ రూట్ వంటి రసాలు ఎక్కువగా తాగుతుండాలి.
- పీచు పదార్థాల శాతాన్ని బాగా పెంచాలి. పండ్లు, కూరగాయలలో పీచు సహజంగానే ఎక్కువగా ఉంటుంది. కనుక వీలైనంత అధికంగా తీసుకోవాలి. జొన్నలు, రాగులు, ముడిబియ్యం, సజ్జలు వంటి ధాన్యాల వాడకం పెంచాలి. జొన్న, సోయా, సజ్జల రోటీలలో పీచు అధికంగా లభిస్తుంది.
- ఎవరైనా సరే ఉదయాన్నే మంచి ఉపాహారం తీసుకోవాలి. రోజంతా చురుగ్గా పనిచేయడానికి ఇవి చాలా అవసరం. సరైన వేళకు భోజనం చేస్తుండాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల రాత్రి పడుకునే సమయానికి ఆకలి వేస్తే ఓ గ్లాసు పాలు తాగాలి.
- కొద్దిగా బాదం పప్పు తినడం లేదా ఒక కప్పు సూప్ తాగడం చేయవచ్చు. డైటింగ్‌లో ఉన్న వారికి కమలాలు మంచి ఆహారం. పుచ్చకాయ రసం కూడా బాగా మేలు చేస్తుంది. బాదం పప్పులు కొవ్వును పెంచుతాయని చాలా మంది భావిస్తారు. కానీ అవి చాలా శక్తినిస్తాయి. పోషకాలు, పీచు, ప్రోటీన్లు, ఖనిజాలు, విటమిన్లు, జింక్ పుష్కలంగా ఉండే బాదం పప్పులు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.
- బరువు అదుపులో వుండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేస్తుండాలి. ఏ వ్యాయమాన్ని ఇష్టపడితే దాన్ని చేయవచ్చు.
- ఏ రకమైన ఆరోగ్య సమస్యలు లేని వారికి వాటర్ థెరపి బాగా పని చేస్తుంది. మామూలు నీరైనా, వేడి నీరైనా కొద్దిగా అల్లం లేదా నిమ్మరసం కలుపుకుని తాగితే బాగా పనిచేస్తాయి.

ముందుంది ధరల మంటే..

(మొదటిపేజీ తరువాయి)

ధరలు ఎగిసిపడటంతో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) ఏకంగా 7.44 శాతానికి పెరిగింది. ఇంతక్రితం నెల జూన్‌లో ఇది 4.87 శాతంగా ఉంది. గడిచిన నెలలో ముఖ్యంగా అహారోత్పత్తుల ధరలు 11.5 శాతం పెరిగాయి. దీంతో ద్రవ్యోల్బణం సూచీ 15 మాసాల గరిష్టానికి చేరింది. ఇంతక్రితం 2022 ఏప్రిల్‌లో ఈ స్థాయిలో ధరలు నమోదయ్యాయి. గడిచిన జులైలో కూరగాయల ధరలు 37.3 శాతం పెరిగాయి, తృణధాన్యాలు, పప్పులు 13 శాతం పైగా ప్రియమయ్యాయి. పట్టణాల్లో అహార ద్రవ్యోల్బణం 12.3 శాతానికి చేరగా.. గ్రామీణ ప్రాంతాల్లో 11 శాతంగా చోటు చేసుకుంది.రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 6 శాతానికి రెండు శాతం అటూ, ఇటుగా కట్టడి చేయాలనే ఆర్‌బిఐ లక్ష్యానికి భిన్నంగా చోటు చేసుకోవడం గమనార్హం. మసాలా దినుసులు 21.6 శాతం, పాలు 8.34 శాతం చొప్పున పెరిగాయి. జూన్‌తో పోలిస్తే బంగాళాదుంప ధరలు 8 శాతం ఎక్కువగా ఉన్నాయి. ఉల్లిపాయలు కూడా 28 శాతం ఎగిశాయి.

నిన్న టమాటా...నేడు ఉల్లి

న్యూఢిల్లీ : నిన్నటి వరకూ టమాటా ధరల సెగతో విలవిలలాడిన ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పుడు ఉల్లి ఘాటుతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉల్లి ధరలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆయన కలవరపాటుకు గురవుతున్నారు. ఇటీవల పెరిగిన టమాటా ధరల కారణంగా రాజకీయంగా జరిగిన నష్టంతో పోలిస్తే ఇప్పుడు ఉల్లి ధరల ఘాటు బాగా ఎక్కువగా ఉంది. ఐదు రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో ఆకాశాన్ని తాకుతున్న కూరగాయల ధరలతో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందేమోనని బీజేపీ ఆందోళన చెందుతోంది. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు చర్యలకు ఉపక్రమించారు.

ఉల్లి ఎగుమతులపై కేంద్రం 40% పన్ను విధించిన విషయం తెలిసిందే. మరోవైపు సబ్సిడీ రేటుతో స్థానిక మార్కెట్లలో ఉల్లిని విక్రయించి ప్రజలకు కొంత ఉపశమనం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు దిగుబడులు తగ్గిపోయి ధరలు పెరగడం సహజమే అయినప్పటికీ ఆ ప్రభావం పాలక పార్టీలపై పడిన సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. ప్రజాగ్రహానికి గురైన పాలక పక్షాలు ఎన్నికలలో పరాజయం చవిచూసిన ఉదంతాలూ చోటుచేసుకున్నాయి. భారతీయ వంటలలో టమాటా, ఉల్లికి ఉన్న ప్రాధాన్యతను చెప్పాల్సిన అవసరం లేదు. వాటికి ప్రత్యామ్నాయ కూరగాయలే లేవు. మరి వాటి ధరలు పెరిగితే ప్రభుత్వాలపై ప్రభావం పడకుండా ఎలా ఉంటుంది?

టమాటాలు అధికంగా పండించే రాష్ట్రాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దిగుబడులు దెబ్బతిన్నాయి. ఫలితంగా ధర అనేక రెట్లు పెరిగింది. ధరల నియంత్రణలో దారుణంగా విఫలమవుతున్న ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పుడు టమాటా ధరలు తగ్గుతున్నప్పటికీ ఉల్లి ధరలు గృహిణుల కంట కన్నీరు తెప్పిస్తున్నాయి. మరోవైపు అననుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా గోధుమలు, బియ్యం ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని మోడీ ఉవ్విళ్లూరుతున్నారు. ఆయన మరోసారి అధికారం దక్కించుకోవాలంటే నిత్యావసరాలు, కూరగాయల ధరలు స్థిరంగా ఉండడం అవసరం. రిటైల్ ద్రవ్యోల్బణం పదిహేను నెలల గరిష్ట స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గోధుమలు, బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఉల్లి పంటను ఎక్కువగా వేసే మహారాష్ట్రలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో దిగుబడులు బాగా పడిపోయాయి. ప్రస్తుత సీజన్‌లో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ వర్షపాతం సాధారణం కంటే 7% తక్కువగా నమోదైంది. దీంతో ధరలు పెరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే రాజధానిలో గోధుమల ధర 12%, బియ్యం ధర 22%, టమాటాల ధర 80%, ఉల్లి ధర 32% పెరిగింది. ప్రభుత్వ ఆంక్షలను ముందుగానే ఊహించిన కొందరు మహారాష్ట్ర రైతులు ఉల్లి సాగుకు స్వస్తి చెప్పారు. పంట విషయంలో ప్రభుత్వ జోక్యం పెరిగిపోతోందని, ఎగుమతి సుంకాన్ని విధించాలని ఇటీవల తీసుకున్న నిర్ణయం ధరలపై ఒత్తిడి పెంచిందని వారు అంటున్నారు. దేశంలో జరిగే ఉల్లి ఉత్పత్తిలో 40% మహారాష్ట్ర నుండి వస్తున్నదే. అక్కడ సంవత్సరానికి మూడు పంటలు వేస్తారు. రెండు పంటలు వర్షాకాలంలోనూ, ఒక పంట శీతాకాలంలోనూ సాగు చేస్తారు. ఈ ఏడాది రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఇప్పటి వరకూ సాధారణం కంటే 18% తక్కువగా వర్షపాతం నమోదైంది. ఇది దిగుబడులపై ప్రభావం చూపింది.

ఆ 17 నిమిషాలే కీలకం !

బెంగళూరు : జాబిల్లి ఉపరితలంపై మన అంతరిక్ష నౌక చంద్రయాన్-3 అడుగుపెట్టేందుకు సర్వం సిద్ధమైంది. అపురూపమైన ఈ ఘట్టం ఆవిష్కరించే క్రమంలో చివరి క్షణాలు అత్యంత కీలకమైనవని ఇస్రో అధికారులు చెబుతున్నారు. దాన్ని '17 నిమిషాల టెర్రర్'గా అభివర్ణిస్తున్నారు. ఈ చారిత్రక క్షణాల కోసం యావత్ భారతీయులు ఉద్విగ్నంగా ఎదురుచూస్తున్నారు. చంద్రుడిపై పరిశోధనలకు రోదసిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-3 లక్ష్యం దిశగా చివరి అంకానికి చేరుకుంది. బుధవారం సాయంత్రం 6:04 గంటలకు ఆ అపరూప ఘట్టాన్ని ఆవిష్కరించేందుకు ఇస్రో సిద్ధమైంది. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌తో కూడిన ల్యాండింగ్ మాడ్యూల్ చంద్రుడిపై నిర్దేశిత ప్రదేశం (సాఫ్ట్ ల్యాండింగ్)లో ల్యాండ్ అయ్యే క్రమంలో చివరి 17 నిమిషాలు అత్యంత కీలకమని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం ల్యాండింగ్ మాడ్యూల్‌ను నిరంతర తనిఖీ చేస్తున్నారు. నిర్దేశిత ప్రదేశంలో ల్యాండర్ దిగేందుకు చంద్రునిపై సూర్యోదయం కోసం ఎదురు చూస్తున్నట్లు ఇస్రో తెలిపింది. సూర్యుడి వెలుగు రాగానే సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు. బుధవారం సాయంత్రం సుమారు 5:45 గంటల తర్వాత ఈ ప్రక్రియ మొదలుకానున్నట్లు అంచనా వేస్తున్నారు. అత్యంత క్లిష్టమైన ఈ సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ పూర్తిగా స్వతంత్రమైనది. సరైన ఎత్తులో, సరైన సమయంలో, సరిపడా ఇంధనాన్ని వినియోగించుకుని ల్యాండర్ తన ఇంజన్లను మండించుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత సురక్షిత ల్యాండింగ్ కోసం సరైన ప్రదేశాన్ని స్కాన్ చేసుకుంటుంది. ఇదంతా ల్యాండర్ స్వయంగా చేసుకోవాల్సిందే.

ల్యాండింగ్ ప్రక్రియ ఇలా....

- ల్యాండర్ మాడ్యూల్‌లో పేరామీటర్లు అన్నింటినీ తనిఖీ చేసి, ఎక్కడ ల్యాండ్ అవ్వాలో నిర్దేశించుకున్న తర్వాత బెంగళూరులోని ఇండియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్ నుంచి ఇస్రో సంబంధిత కమాండ్లను ల్యాండర్ మాడ్యూల్‌కు అప్‌లోడ్ చేస్తుంది. షెడ్యూల్డ్ ల్యాండింగ్‌కు రెండు గంటల ముందు ఇది జరుగుతుంది.
- సాఫ్ట్ ల్యాండింగ్ కోసం చంద్రుడి ఉపరితలానికి 30 కిలోమీటర్ల ఎత్తులో ల్యాండర్ పవర్ బ్రేకింగ్ దశలోకి అడుగుపెడుతుంది. ఇక్కడి నుంచి చివరి 17 నిమిషాలు చాలా ఉత్కంఠభరితంగా కొనసాగుతాయి.
- జాబిల్లి ఉపరితలానికి చేరువయ్యేందుకు ల్యాండర్ తన నాలుగు ఇంజిన్లను మండించుకుంటుంది. ఆ తర్వాత క్రమంగా తన వేగాన్ని తగ్గించుకుంటుంది. ల్యాండర్ కుప్పకూలకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుంది. జాబిల్లి గురుత్వాకర్షణకు అనుగుణంగా ఈ ప్రక్రియ కొనసాగుతుంది.
- జాబిల్లి ఉపరితలానికి వెళ్లే సమయంలో ల్యాండర్ వేగం సెకనుకు 1.68 కిలోమీటర్లుగా ఉంటుంది. ఒక విమానం వేగం కంటే ఇది పది రెట్లు ఎక్కువ.
- జాబిల్లి ఉపరితలానికి 6.8 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకున్న తర్వాత ల్యాండర్ తన రెండు ఇంజిన్లను ఆఫ్ చేసి మరో రెండు ఇంజిన్లనే ఉపయోగించుకుని వేగాన్ని తగ్గించుకుంటుంది. రివర్స్ థ్రస్ట్‌తో మరింత కిందకు వచ్చేందుకు ప్రయత్నిస్తుంది.
- అప్పటికీ ల్యాండర్ ఇంకా జాబిల్లి ఉపరితలానికి సమాంతరంగానే ఉంటుంది. దీన్ని 'రఫ్ బ్రేకింగ్ దశ' అంటారు. ఇదంతా 11 నిమిషాల పాటు సాగుతుంది.
- ఆ తర్వాత ల్యాండర్ 'ఫైన్ బ్రేకింగ్ దశ'లోకి అడుగుపెడుతుంది. ఇక్కడ చంద్రయాన్-3 అంతరిక్ష నౌక 90 డిగ్రీలు వంపు తిరుగుతుంది. అప్పుడు చంద్రుని ఉపరితలంపై నిలువు స్థానానికి వస్తుంది. గతంలో ఇక్కడే చంద్రయాన్-2 నియంత్రణ కోల్పోయి క్రాష్ అయ్యింది.
- అలా క్రమంగా వేగాన్ని తగ్గించుకుంటూ జాబిల్లి ఉపరితలానికి 800 మీటర్ల ఎత్తుకు చేరుకున్న తర్వాత ల్యాండర్ నిలువు, అడ్డం వేగాలు సున్నాకు తగ్గుతాయి. అప్పుడు ల్యాండర్ అనువైన ప్రదేశం కోసం అన్వేషిస్తుంది.
- ఆ తర్వాత ల్యాండర్ మరింత కిందకు దిగి 150 మీటర్ల ఎత్తుకు వస్తుంది. అప్పుడు మరోసారి ల్యాండింగ్ కోసం ఎగుడు దిగుళ్లు, బండరాళ్లు లేని ప్రదేశం కోసం వెతుకుతుంది.
- అన్నీ అనుకూలంగా కన్పిస్తే రెండు ఇంజిన్ల సాయంతో ల్యాండర్ జాబిల్లిపై అడుగుపెడుతుంది. అప్పుడు దాని కాళ్లు సెకనుకు మూడు మీటర్ల వేగంతో చంద్రుని ఉపరితలాన్ని తాకుతాయి.
- ల్యాండర్ కాళ్లకు అమర్చిన సెన్సార్లు.. జాబిల్లి ఉపరితలాన్ని నిర్ధారించుకున్న తర్వాత ఇంజిన్లు ఆఫ్ అవుతాయి. ఆ 17 నిమిషాల టెన్షన్‌కు తెరపడి ప్రయోగం విజయవంతమవుతుంది.

ల్యాండర్ జాబిల్లిపై దిగిన తర్వాత దాని ఒక తలుపు తెరుచుకుంటుంది. అందులో నుంచి రోవర్ జారుకుంటూ కిందకు వస్తుంది. ఆ తర్వాత ల్యాండర్ జాబిల్లి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తుంది. ల్యాండర్, రోవర్ మొత్తం 14 రోజులపాటు చంద్రుడిపై పరిశోధనలు సాగిస్తాయని ఇస్రో వెల్లడించింది.

27కి సాఫ్ట్ ల్యాండింగ్ వాయిదా పడొచ్చు !

ఒకపక్క చంద్రునిపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌కి ఇస్రో శాస్త్రవేత్తలు సన్నద్ధమవుతుండగా, అవసరమైతే ఈ ప్రక్రియను 27వ తేదీకి వాయిదా వేయవచ్చని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ల్యాండర్ మాడ్యూల్‌కి సంబంధించిన పేరామీటర్లలో ఏవైనా అసాధారణంగా వున్నాయని తేలితే ఈ ప్రక్రియను వాయిదా వేస్తామన్నారు.

ప్రస్తుతం అంతరిక్ష నౌక వేగాన్ని తగ్గించడంపైనే శాస్త్రవేత్తల దృష్టి కేంద్రీకృతమై వుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ డైరెక్టర్ నీలేష్ దేశాయ్ తెలిపారు. "ఆ వేగాన్ని మనం నియంత్రించలేకపోతే క్రాష్ ల్యాండింగ్ అయేందుకు అవకాశం వుంటుంది. అందువల్ల టెలిమెట్రీ సిగ్నల్స్‌ను విశ్లేషించి, చంద్రునిపై పరిస్థితులను పరిశీలించి ఎక్కడ ఏది సరిగా లేకపోయినా ల్యాండింగ్ ప్రకియను 27న నిర్వహించేందుకు సిద్ధమవుతామని చెప్పారు.

ఒకవేళ 27కే ల్యాండింగ్ ప్రక్రియ చేపట్టాల్సి వస్తే అప్పుడు ప్రధాన ల్యాండింగ్ ప్రదేశం నుండి 400కిలోమీటర్ల దూరంలో ల్యాండర్ దిగేందుకు మరో ప్రదేశాన్ని ఎంపిక చేశామని కూడా చెప్పారు.

కమ్యూనిస్టులం కలిసే నడుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

నాయకుల ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, జాన్‌వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, తక్కళ్లపల్లి శ్రీనివాస్, ఎన్ బాలమల్లేష్, బాలనర్సింహ్మ, కలవేణి శంకర్, హేమంత్ కుమార్, ఈటి నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ రాజకీయ వైఖరిలోనే మార్పు : తమ్మినేని

తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఏకపక్షంగా బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారని చెప్పారు. ఇది ఊహించని పరిణామమని అన్నారు. ఇది మిత్రధర్మం కాదన్నారు. మునుగోడు ఎన్నికలపుడు వారే తమ మద్దతు అడిగారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ కలిసే పనిచేస్తామంటూ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రకటించారని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు సైతం ఆహ్వానించారనీ, కేరళ సీఎం విజయన్ వచ్చారని అన్నారు. అఖిల భారత స్థాయిలో బీజేపీని ఓడించడమే లక్ష్యమంటూ కేసీఆర్ ప్రకటించారని వివరించారు. ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఏకపక్షంగా వ్యవహరించారన్నారు. అయితే ఇక్కడ సీట్లు సమస్య కాదనీ, బీఆర్ఎస్ రాజకీయ వైఖరిలోనే తేడా వచ్చిందని అన్నారు. బీజేపీని ఓడించేందుకే ఇండియా కూటమి ఏర్పడగా, తాము ఎన్డీఏ, ఇండియా కూటములకు దూరంగా ఉన్నామంటూ బీఆర్ఎస్ నేతలు వివరించారని గుర్తు చేశారు. అయితే 2024లో బీజేపీని గద్దెదించడమే తమ లక్ష్యమనీ, కేరళలో సీపీఐ(ఎం)కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ ఉన్నా దేశ సమైక్యత, బీజేపీని ఓడించడం కోసమే ఆ కూటమిలో ఉన్నామని చెప్తామన్నారు. అయితే ఇండియా కూటమిలో ఉంటే పొత్తుండబోదని వారు ఎప్పుడూ ప్రకటించలేదన్నారు. ఇప్పుడేమో కనీస చర్చకూడా లేకుండా ఏకపక్షంగా అభ్యర్థులను ప్రకటించారనీ, దీనిని బట్టి తాము అడిగిన సీట్లపై కాకుండా వారి రాజకీయ వైఖరిలోనే తేడా వచ్చిందని అర్థం చేసుకోవాల్సి వస్తుందన్నారు. అయితే సీట్లు ప్రకటించాక పొత్తు కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదన్నారు. మునుగోడులో మద్దతు ఇవ్వడంలో ఇసుమంత తప్పులేదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అని తాము అనడం లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పనిచేయాలని కోరారు. బీజేపీ పట్ల బీఆర్ఎస్ వైఖరి ఏమిటో కేసీఆర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేండ్లలో అప్రజాస్వామిక పాలన కొనసాగించారనీ, ఏకపక్ష, నియంతృత్వ విధానాలను అవలంభించారనీ, ధర్నాచౌక్‌ను ఎత్తేశారనీ, ఉద్యమాలను అణచివేశారని చెప్పారు. అయితే బీజేపీని వ్యతిరేకించినందుకే మునుగోడులో మద్దతిచ్చామనీ, రాజకీయ స్నేహం కొనసాగించామని అన్నారు.

ఇది రాజకీయ అవకాశవాదం : కూనంనేని

సీఎం కేసీఆర్ ఏకపక్షంగా బీఆర్ఎస్ జాబితాను ప్రకటించిన తీరు అభ్యంతకరమనీ, కనీసం మిత్రధర్మాన్ని, స్నేహాన్ని పాటించలేదనీ, ఇది పొమ్మనకుండా పొగ పెట్టినట్టుగా ఉన్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. బీజేపీతో ఎక్కడో సఖ్యత వచ్చిందనే అంశం తమకు అర్థమైందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రమాదం ఉందా? లేదా?అనే దానిపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాలంటేనే మోసం అనే పద్ధతుల్లో నిర్వచనం ఇచ్చారా?అని ప్రశ్నించారు. వామపక్షాలు లేకపోతే మునుగోడులో బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటని అడిగారు. వామపక్షాల్లేకుంటే బీఆర్ఎస్ గెలిచేదా?, బీజేపీ గెలిచేదా?అని ప్రశ్నించారు. అక్కడ బీజేపీ గెలిస్తే ప్రస్తుతం తెలంగాణలో రాజకీయ పరిస్థితి, కేసీఆర్ ప్రభుత్వ పరిస్థితి ఏమయ్యుండేదని నిలదీశారు. సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి పనిచేస్తాయనీ, వచ్చే ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తాయని చెప్పారు. కమ్యూనిస్టులంటే ఏంటో తెలియజేస్తామన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు చెడినా తాము వ్యక్తిగతంగా కాకుండా విధానపరంగానే విమర్శిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ది రాజకీయ అవకాశవాదమని విమర్శించారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాల్సిందే..

- నియామకాల నోటిఫికేషన్ రద్దు చేయాలి : యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నేతల డిమాండ్
- కొనసాగుతున్న సమ్మె

నవతెలంగాణ-అడిక్‌మెట్

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టులను నింపుతామనడం హేయమైన చర్య అని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) హైదరాబాద్ నగర అధ్యక్షులు కుమారస్వామి అన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరిని వీడటం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలందర్నీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్‌మెంట్ చేస్తామనడం దారుణమన్నారు. నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి.. యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన లెక్కలు తీస్తే ఏఎన్‌ఎం పోస్టులు పెంచొచ్చని చెప్పారు. దాంతో రాష్ట్రంలో రెండో ఏఎన్‌ఎంలందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు ఈ రాత పరీక్ష వల్ల నష్టపోతారన్నారు. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ.. ఏఎన్‌ఎంల విషయంలో ప్రభుత్వం ఎందుకు ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఏ.కవిత, హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, అమ్మాజీ, విజయ, ప్రణయశీల పాల్గొన్నారు. భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండలంలో ఆందోళన కొనసాగించారు. సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.

ఆ.. రెండూ ప్రేక్షకుల్ని మెప్పిస్తాయి



కార్తికేయ, నేహా శెట్టి జంటగా నటించిన సినిమా 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి. యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు.

ఈనెల 25న ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా హీరో కార్తికేయ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

- 2012లో యుగాంతంపై బాగా చర్చ వినిపించింది. దీనిపై రెండు మూడు హాలీవుడ్ సినిమాలు కూడా వచ్చాయి. వాటిని కూడా నేను చూశా. కరోనా సమయంలో క్లాక్స్ కథ చెప్పాడు. ఆ సమయంలో ప్రపంచం అంతా అయిపోతుందని అన్నట్లు ప్రచారం జరిగింది కదా! అందుకే కథకు బాగా కనెక్ట్ అయ్యాను.
- ఈ కథకు రిఫరెన్స్ అంటూ ఏమీ లేదు. అంత కొత్తగా ఉంటుంది. సినిమా కంప్లీట్ అయ్యాక చూసుకున్నా. నాకు చాలా హ్యాపీగా అనిపించింది. బాగా వచ్చింది. ఫన్, మెసేజ్ రెండూ ఉన్నాయి. సినిమాకు వచ్చిన ప్రేక్షకులు ఆలోచించేలా సన్నివేశాలు, డైలాగులు ఉంటాయి. వారిలో చిన్న మార్పు వస్తుందని నమ్ముతున్నాను. రెండున్నర గంటలు పూర్తిగా ఎంజాయ్ చేస్తారు.
- ఇందులో శివ అనే కుర్రాడి పాత్రలో నటించా. తనొక స్వేచ్ఛా జీవి. తనకు నచ్చినట్లు జీవిస్తాడు. వాడి పని వాడు చేసుకుంటాడు. నచ్చని విషయం చేయమంటే అసలు చేయడు. 'ఆర్‌ఎక్స్ 100'లో, ఇందులోనూ నా పేరు శివ. రెండూ గోదావరి నేపథ్యంలో తీసినవే. కథలు నచ్చి రెండు సినిమాలు చేశా. పేరు పరంగా ఆ సెంటిమెంట్ వర్కవుట్ అయ్యి ఈ సినిమా కూడా హిట్ అయితే హ్యాపీ. హిట్ అవుతుందని నమ్మకంగా ఉన్నాం.

సిటీ నుంచి ఊరికి వచ్చిన యువకుడిగా నా క్యారెక్టర్ ఉంటే, బెదురులంక ప్రపంచం మాత్రమే తెలిసిన ప్రెసిడెంట్ కూతురిగా నేహా శెట్టి కనబడుతుంది. సాంగ్స్, సీన్స్ షూట్ చేసినప్పుడు మా మధ్య కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యిందని అర్థమైంది.

- ఈ కథ 2012 నేపథ్యంలో, పల్లెటూరిలో జరుగుతుంది. ఖర్చు విషయంలో నిర్మాత బెన్నీ అసలు రాజీ పడలేదు. సంగీత దర్శకుడిగా మణిశర్మను తీసుకొచ్చారు. కథానాయికగా నేహా శెట్టిని సజెస్ట్ చేశారు. ఆయన నిర్మాణంలో సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది. దర్శకుడు క్లాక్స్ సినిమాని చాలా చక్కగా తీశాడు.

> రామ్ చరణ్ ట్రైలర్ విడుదల చేశారు. ఆయనకు ట్రైలర్ నచ్చింది. మ్యూజిక్, షాట్స్ మేకింగ్, నేహా శెట్టితో నా జోడీ బావుందన్నారు. నా గురించి కొన్ని మంచి విషయాలు చెప్పారు(నవ్వుతూ). అలాగే శివ శంకర వరప్రసాద్ డైలాగ్ గురించి సరదాగా మాట్లాడు కున్నాం. ప్రస్తుతం యువి క్రియేషన్స్ సంస్థలో ప్రశాంత్ అని కొత్త దర్శకుడితో ఓ సినిమా చేస్తున్నాను. యాక్షన్ అండ్ క్రైమ్ కామెడీ జోనర్ ఫిల్మ్ అది. అలాగే మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి.
>
> - కార్తికేయ

మంచి కాన్సెప్ట్‌తో రెంట్

జెఎంఎం జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై శివారెడ్డి, జాష్ణిని, వనిత రెడ్డి హీరో హీరోయిన్లుగా రఘువర్ధన్‌రెడ్డి దర్శకుడిగా బలగం జగదీష్ నిర్మించిన చిత్రం రెంట్. ఈ హర్రర్ థ్రిల్లర్ చిత్రం ఈనెల 25న విడుదల అవుతుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది.



ఈ సందర్భంగా హీరో శివారెడ్డి మాట్లాడుతూ, 'ఇదొక మంచి థ్రిల్లింగ్ కథ, మంచి కామెడీ, యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. అలాగే మంచి మెసేజ్ కూడా ఉంది. ఈ సినిమా యూత్‌తో పాటు అందరికీ బాగా నచ్చుతుంది' అని అన్నారు.

'ఈ చిత్రంలో నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు. సినిమా బాగా వచ్చింది' అని నటుడు అమిత్ చెప్పారు. హీరోయిన్ జాష్ణిని మాట్లాడుతూ, 'నేను ఈ సినిమాలో పని చేయడం చాలా సంతోషంగా ఉంది. తెలుగులో విడుదల అవుతున్న నా మొదటి సినిమా' అని తెలిపారు. 'నాకు మంచి క్యారెక్టర్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. అందరూ థియేటర్‌కి వచ్చి మా సినిమాకి మంచి విజయం అందిస్తారని ఆశిస్తున్నాను' అని మరో హీరోయిన్ వనిత రెడ్డి చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: వల్లి, సంగీతం : డి ఎస్ ఆర్ బాలాజీ.

నవచిత్రం

బర్త్‌డే గిఫ్ట్‌గా ఫ్యాన్స్‌కు డబుల్ ధమాకా



చిరంజీవి

చిరంజీవి పుట్టిన రోజుని పురస్కరించుకుని స్వచ్ఛంద సేవా, రక్తదానం వంటి కార్యక్రమాలు చేస్తూ బర్త్‌డేని జరుపుకునే అభిమానులకు ఇదొక పండగ లాంటి రోజు. ఈ పండగ రోజు తన అభిమానులను మరింత ఖుషీ చేయడానికి బర్త్‌డే గిఫ్ట్‌గా మెగాస్టార్ నటించబోయే సినిమాల అనౌన్స్‌మెంట్స్‌ని మేకర్స్ చేశారు.

తనయ సుస్మిత నిర్మాణంలో 156వ సినిమా

చిరంజీవి నటించబోయే ఆయన 156వ చిత్రాన్ని ఆయన తనయ సుస్మిత కొణిదెల భారీ స్థాయిలో నిర్మించబోతున్నారు. చిరంజీవి రీ ఎంట్రీ ఇస్తూ నటించిన 'ఖైదీ నంబర్ 150'వ చిత్రం నుండి ఆమె చిరుకి స్టైలిస్ట్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఆమె నిర్మించనున్నారు. త్వరలోనే చిత్ర దర్శకుడిని అనౌన్స్ చేస్తారు. చిరు బర్త్‌డే నేపథ్యంలో "నాలుగు దశాబ్దాలుగా వెండితెరను ఏలుతున్న లెగసీ. భావోద్వేగాలను కలిగించే అపారమైన వ్యక్తిత్వం. తెరపైన, బయట పండగ లాంటి వ్యక్తి. 155 చిత్రాల తర్వాత, ఇప్పుడు మెగా156 మెగారాకింగ్ ఎంటర్టైనర్ అవుతుంది. చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు' అని ప్రొడక్షన్ హౌస్ ట్వీట్ చేసింది.

బింబిసార దర్శకుడితో 157వ చిత్రం



వశిష్ట

చాలా కాలం తర్వాత చిరంజీవి ఒక ఫాంటసీ మూవీకి సైన్ చేశారు. తన తొలి చిత్రం 'బింబిసార'తో మనల్ని మరో ప్రపంచంలోకి తీసుకెళ్లిన వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వి వంశీకృష్ణా రెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డి కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మకంగా రూపొందబోతున్న మెగా157 చిరంజీవి కెరీర్‌లోనే మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ చిత్రంగా ఉండనుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం (పంచభూతాలు) నక్షత్ర ఆకారపు ఎలిమెంట్, త్రిశూలంతో ఉన్నాయి. 'జగదేకవీరుడు అతిలోక సుందరి' వంటి బ్లాక్‌బస్టర్ ఫాంటసీ మూవీ తర్వాత చిరంజీవి నటిస్తున్న ఫాంటసీ మూవీ కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

సమాజం గురించి ఆలోచించేలా చేసే సినిమా



వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన యాక్షన్, ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ఈ సినిమాలో సాక్షి వైద్య హీరోయిన్‌గా నటించారు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ పతాకంపై రూపొందిన ఈ సినిమా ఈనెల 25న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'వెరైటీ సినిమాలు తీసిన ప్రతీసారి కమర్షియల్ సినిమాలు తీసుకోవచ్చు కదా? అని చాలా మంది సలహాలు ఇస్తుండేవారు. కానీ కొత్త కథలు చేయడమే నాకు ఇష్టం. సినిమా హిట్టైనా ఫ్లాపైనా నా ప్రయత్నం ఆగదు. ఆడియెన్స్ సపోర్ట్ ఉంటే ఇంకా ఇలాంటి కొత్త కథలు చేస్తూనే ఉంటాను. సోషల్ మెసెజ్ ఉన్న సినిమాలు, అలాంటి కథలు అరుదుగా వస్తాయి. ఎప్పుడూ మన కుటుంబం గురించి ఆలోచిస్తుంటాం. కానీ ఇలాంటి సినిమాలు చూసినప్పుడు సమాజం గురించి ఆలోచిస్తుంటాం. అలాంటి ఆలోచనల రావాలనే ఈ సినిమాను తీశాం. అవగాహన కల్పించాలనే ఈ చిత్రాన్ని తీశాం. నిన్న రాత్రే ఈ సినిమాను చూశాను. మంచి సినిమా తీశామనే ఫీలింగ్ వచ్చింది' అని తెలిపారు. 'నేను ఇప్పటి వరకు చాలా జోనర్లు టచ్ చేశాయి. చందమామకథలు, గరుడవేగ చాలా ఇష్టం. యాక్షన్ సినిమాలు తీసేటప్పుడు వచ్చే కిక్కే వేరు. ఎమోషన్స్, హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్సులతో ఈ సినిమాను తీశాను. గ్లోబల్ ఇష్యూ మీద ఈ సినిమాను తెరకెక్కించాను. ఎమోషన్‌ను జోడించి ఎంటర్టైనింగ్, యాక్షన్ జోనర్‌లో తీశాను. వరుణ్ లేకుంటే ఈ సినిమా ఇంత బాగా వచ్చేది కాదు. నా మనసుకు నచ్చిన సినిమా ఇది' అని దర్శకుడు ప్రవీణ్ సత్తారు అన్నారు. నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, 'వరుణ్ తేజ్‌తో మేం చేసిన 'తొలి ప్రేమ' పెద్ద హిట్ అయింది. ఇప్పుడు ఈ సినిమా కూడా హిట్ అవుతుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు. 'వరుణ్ తేజ్ మంచి స్క్రిప్టులను ఎంచుకుంటూ ఉంటారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల మీద వచ్చిన ఈ స్క్రిప్టును ఎంచుకున్నారు. ఆయనతో మళ్లీ సినిమా చేయాలని అనుకుంటున్నాను' అని హీరోయిన్ సాక్షి వైద్య అన్నారు.

800.. పంపిణీ హక్కులు శ్రీదేవి మూవీస్ సొంతం

లెజెండరీ క్రికెటర్, టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్ శ్రీలంకన్ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా రూపొందుతున్న సినిమా '800'. మూవీ ట్రెన్ మోషన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. మురళీధరన్ పాత్రలో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' ఫేమ్ మధుర్ మిట్టల్, మురళీధరన్ భార్య మదిమలర్ పాత్రలో మహిమా నంబియార్ నటిస్తున్నారు. '800' ఆలిండియా పంపిణీ హక్కులను నిర్మాత, శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సొంతం చేసుకున్నారు.

ప్రతి గ్రామానికో కెసిఆర్ స్పోర్ట్స్ కిట్

- మున్సిపల్ వార్డుకు సైతం ఓ కిట్ అందజేత
- 25 వేల క్రీడా కిట్ల పంపిణీకి రంగం సిద్ధం

ఏర్పాట్లు పూర్తి చేసిన శాట్స్ యంత్రాంగం

నవతెలంగాణ-హైదరాబాద్





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించటం, గ్రామీణ క్రీడలకు తోడ్పాటు అందించటమే లక్ష్యంగా ఇప్పటికే సుమారు 18 వేల క్రీడా ప్రాంగణాలు నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా మరో అడుగు ముందుకేస్తోంది. ప్రతి గ్రామానికి, ప్రతి మున్సిపల్ వార్డుకు ఓ సమగ్ర స్పోర్ట్స్ కిట్ అందించేందుకు రంగం సిద్ధం చేసింది. ప్రతి క్రీడా ప్రాంగణానికి ఓ స్పోర్ట్స్ కిట్‌ను అందించేందుకు శాట్స్ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 'కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లను' పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నారు.

23 క్రీడా పరికరాలతో..

సహజంగా స్పోర్ట్స్ కిట్ అనగానే మనకు క్రికెట్ కిట్ ఒక్కటే గుర్తుకొస్తుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేయటం సర్వ సాధారణం. కానీ రాష్ట్ర ప్రభుత్వమే ఈ స్థాయిలో సమగ్ర స్పోర్ట్స్ కిట్‌ను అందించటం ఇదే ప్రథమం కానుంది. 23 క్రీడా పరికరాలు, సామాగ్రితో కూడిన సమగ్ర కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌ను డిజైన్ చేశారు. కాశ్మీర్ విల్లోతో చేసిన రెండు క్రికెట్ బ్యాట్లు, వికెట్ కీపింగ్‌కు లెదర్‌తో చేసిన గ్లోవ్స్, ఫోమ్/కాటన్‌తో తయారు చేసిన బ్యాటింగ్ గ్లోవ్స్, ఆరు క్రికెట్ బంతులు సహా 12 రకాల వస్తువులు క్రికెట్ కిట్‌లో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆదరణ ఎక్కువగా ఉండే వాలీబాల్‌కు సంబం ధించి.. నాలుగు సింథటిక్ వాలీబాల్స్, రెండు వాలీబాల్ నెట్స్, ఓ సైకిల్ పంప్‌ను అందిస్తున్నారు. జిమ్‌కు సంబంధించి 2.5 కేజీలు, 5 కేజీలు, 7.5 కేజీల డంబుల్స్ సెట్ (30 కేజీలు) ఉన్నాయి. డిస్కస్ త్రో (1, 2 కేజీలు), ఆరు టెన్నికాయిట్ రింగ్స్, నాలుగు స్కిప్పింగ్ రోప్స్, ఓ విజల్ సహా స్టాప్ వాచ్‌ను కిట్‌లో పొందుపరిచారు.

ప్రతి కిట్‌లో 75 టీ షర్టులు

కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌లో ప్రత్యేకం 75 టీ షర్ట్‌లు. క్రికెట్, వాలీబాల్, సహా ఇతర క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని అందిస్తున్న శాట్స్.. ప్రతి గ్రామానికి 75 టీషర్టులు ఇవ్వనుంది. సీఎం కెసిఆర్, రాష్ట్ర ప్రభుత్వం లోగోలతో కూడిన ఫోటోలను స్పోర్ట్స్ కిట్, టీ షర్ట్‌లపై ముద్రించారు!. కబడ్డీ, ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్ సహా ఇతర క్రీడల్లో ఆసక్తి కలిగిన యువతకు ఈ టీ షర్ట్‌లు పంపిణీ చేయనున్నారు. మండల కేంద్రంలో జరిగే కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడి చేతుల మీదుగా కెసిఆర్ స్పోర్ట్స్ కిట్, టీ షర్ట్‌లు పంపిణీ చేసేందుకు శాట్స్ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఈ స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేయనున్నారు.

దేశ చరిత్రలో ప్రథమం!



'ప్రతి గ్రామానికి, మున్సిపల్ వార్డుకు ఓ సమగ్ర స్పోర్ట్స్ కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వమే అందించటం దేశ చరిత్రలోనే ఇదే ప్రథమం. సీఎం కప్ పోటీలతో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీశాం. ఇప్పుడు ప్రతి గ్రామానికి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేసి.. గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకురానున్నాం. క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలుపటమే సిఎం కెసిఆర్ లక్ష్యం. అందుకు అనుగుణంగా గుణాత్మక పురోగతి సాధించేందుకు శాట్స్ కృషి చేస్తుంది'

- డాక్టర్ ఆంజనేయ గౌడ్, శాట్స్ చైర్మెన్

ఆటలు

ఐర్లాండ్ పర్యటన లక్ష్యం సిద్ధించింది!. బుమ్రా, ప్రసిద్ కృష్ణలు ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్ నిరూపించుకున్నారు. సిరీస్ సైతం 2-0తో భారత్ సొంతమైంది. దీంతో నామమాత్రపు మూడో టీ20లో బెంచ్ ఆటగాళ్లను ప్రయోగించేందుకు సిద్ధమవుతుంది. జితేశ్, షాబాజ్, అవేశ్‌లు నేడు చివరి మ్యాచ్‌లో తుది జట్టులో నిలిచే అవకాశం కనిపిస్తుంది. భారత్, ఐర్లాండ్ మూడో టీ20 నేడు

ప్రయోగాలకు వేళాయె!

- బెంచ్ ఆటగాళ్లకు నేడు చాన్స్?
- 3-0 విజయంపై భారత్ గురి
- నేడు ఐర్లాండ్‌తో మూడో టీ20
- రాత్రి 7.30 నుంచి స్పోర్ట్స్18లో..

నవతెలంగాణ-డబ్లిన్



కొత్త వాళ్లకు అవకాశం

ఐర్లాండ్ పర్యటనలో అవకాశం కోసం ఎదురుచూస్తున్న ముగ్గురు క్రికెటర్లకు నేడు అవకాశం దక్కే వీలుంది. రుతురాజ్ గైక్వాడ్, సంజు శాంసన్ రెండో టీ20లో రాణించారు. ఆసియా కప్ నేపథ్యంలో తిలక్ వర్మ, సంజు శాంసన్‌లకు అవకాశాలు కొనసాగించనున్నారు. అయినా, వికెట్ కీపర్ బ్యాటర్‌గా జితేశ్ శర్మను ఆడించే ఆలోచనను కొట్టిపారేయలేం. తొలి బంతి నుంచే ఎదురుదాడి చేయగల జితేశ్‌కూ ఓ చాన్స్ ఇవ్వాలనే వాదన వినిపిస్తోంది. ఇక వాషింగ్టన్ సుందర్ జాతీయ జట్టులో తనేంటో నిరూపించుకున్నాడు. గాయాలే అతడి కెరీర్‌ను కాస్త వెనక్కి నెట్టాయి. అతడి స్థానంలో షాబాజ్ అహ్మద్ నేడు తుది జట్టులో నిలువనున్నాడు. బౌలింగ్ విభాగంలో అవేశ్ ఖాన్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. అర్షదీప్ సింగ్‌కు విశ్రాంతి అందించి.. అవేశ్ ఖాన్‌ను ఆడించనున్నారు. 3-0 విజయంపై కన్నేసిన బుమ్రా సేన.. ఎటువంటి మార్పులు లేకుండానే మూడో టీ20లో బరిలో దిగినా ఆశ్చర్యం లేదు. యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, శివం దూబె, రింకూ సింగ్‌లు మెరుపు ఇన్నింగ్స్‌లు నమోదు చేయాలని చూస్తున్నారు.

బోణీ కొడతారా?

ఐర్లాండ్ ఇప్పటి వరకు భారత్‌పై నెగ్గలేదు. డబ్లిన్‌లోనూ టీమ్ ఇండియాకు తిరుగులేని రికార్డుంది. అయితే, తొలి రెండు టీ20ల్లో ఐర్లాండ్ ఓడినా.. ఆతిథ్య జట్టు ఆకట్టుకునే ప్రదర్శనే చేసింది. మరీ తీసికట్టుగా ఆడలేదు. ఆండీ బల్‌బిర్నె, బారీ మెక్‌కార్టీ, మార్క్ ఎడెర్ సమా లార్కాన్ టక్కర్, పాల్ స్టిర్లింగ్‌లు ప్రతిభావంతులైన బ్యాటర్లు. నాణ్యమైన భారత బౌలర్లపై సమిష్టిగా రాణించేందుకు ఐర్లాండ్ తడబడుతోంది. బ్యాటింగ్ లైనప్‌లో సమిష్టితత్వం చూపితే టీమ్ ఇండియాకు చివరి మ్యాచ్‌లో ఇబ్బందులు తప్పవు. బంతితోనూ ఐర్లాండ్ మంచిగానే కనిపిస్తుంది. జోశ్ లిటిల్, క్రెయిగ్ యంగ్, బెన్ వైట్‌లు మనోళ్లకు సవాల్ విసురుతున్నారు. అంత సులువుగా పరుగులు ఇవ్వటం లేదు. ఊరట విజయం వేటలో ఐర్లాండ్ నేడు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధంగా ఉంది.

వర్షం సూచన

భారత్, ఐర్లాండ్ మూడో టీ20కి వర్షం ముప్పు పొంచి ఉంది. బుధవారం కాస్త ఎండ, కాస్త మేఘావృత వాతావరణం ఉండనుంది. సాయంత్రం సమయంలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకే మ్యాచ్ ఆరంభం కానుండగా.. మ్యాచ్‌పై ప్రభావం తక్కువనే అంటున్నారు. టాస్ నెగ్గిన జట్టు బ్యాటింగ్ ఎంచుకోనుంది!.

తుది జట్లు (అంచనా)

భారత్ : యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్/జితేశ్ శర్మ (వికెట్ కీపర్), శివం దూబె, వాషింగ్టన్ సుందర్/షాబాజ్ అహ్మద్, అర్షదీప్ సింగ్/అవేశ్ ఖాన్, రవి బిష్ణోయ్, జస్‌ప్రీత్ బుమ్రా (కెప్టెన్), ప్రసిద్ కృష్ణ.

ఐర్లాండ్ : పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), ఆండీ బాల్‌బిర్నె, లార్కాన్ టక్కర్ (వికెట్ కీపర్), హ్యారీ టెక్టర్, కర్టిస్ కాంపెర్, జార్జ్ డాకొరెల్, మార్క్ ఎడెర్, బారీ మెక్‌కార్టీ, క్రెయింగ్ యంగ్, జోశ్ లిటిల్, బెన్ వైట్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేసీఆర్‌కు దమ్ముంటే

ఈటల, అక్బరుద్దీన్‌పై పోటీ చేయాలి

సీఎం కాళ్లు మొక్కి గౌరవం తగ్గించుకుంటున్న ఐఏఎస్‌లు : డీకే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ అభ్యర్థిని కాదని కామారెడ్డిలో పోటీచేయడం తగదనీ, దమ్ముంటే ఈటల రాజేందర్, అక్బరుద్దీన్ ఓవైసీపై పోటీచేయాలని సీఎం కేసీఆర్‌కు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ సవాల్ విసిరారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. లిక్కర్ కేసును దారిమళ్లించేందుకే చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కావాలని కవిత దొంగ దీక్ష చేశారని విమర్శించారు. నగరం నడిబొడ్డున మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు సీఎం క్యాంపు ఆఫీసులోని ఒక్క అధికారికి కూడా కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలోని అధికారులందరికీ రాజకీయ పిచ్చి పట్టుకుందనీ, ఐఏఎస్ ఆఫీసర్లు సీఎం కాళ్లు మొక్కి తమ గౌరవాన్ని తగ్గించుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలపై ఆసక్తి ఉంటే రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావాలని అధికారులకు సూచించారు. ప్రజాసేవ కంటే డబ్బు సంపాదన ముఖ్యమనే భావనను ఎమ్మెల్యేల్లో తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దేనని విమర్శించారు. కార్పొరేట్లతో కుమ్మక్కై భూములను వారికి కట్టబెట్టి దోచుకుంటున్నారని ఆరోపించారు. ఖరీదైన భూములను పార్టీ ఆఫీసుల పేరు మీద తక్కువకు కొట్టేశారని విమర్శించారు. ఖజానా నింపుకునేందుకు ముందస్తు మద్యం టెండర్లని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వానికి మద్యం టెండర్ల మీద ఉన్న శ్రద్ధ విద్య ఉద్యోగ నోటిఫికేషన్లపై ఎందుకు లేదని ప్రశ్నించారు. దళిత బంధును ఐదుగురు కార్యకర్తలు పంచుకుంటున్నారని తెలిపారు. ఆరోపణలున్న వారిని ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక తెగలకు చెందిన వారి ఐదు సీట్లను మాత్రమే మార్చి.. మిగతా వారిని కొనసాగించారని విమర్శించారు. బీసీలకు 22 సీట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ముదిరాజ్ సామాజిక తరగతికి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు.

మహిళా ఉద్యోగులపై ఏఐ ప్రభావం

ఐఎల్‌ఓ నివేదిక

న్యూఢిల్లీ : కృత్రిమ మేథ (ఏఐ) కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగులపై ప్రభావం పడుతుందని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) అభిప్రాయపడింది. అయితే అదే సమయంలో ఈ సాంకేతిక పరిజ్ఞానం నూతన అవకాశాలు కూడా సృష్టిస్తుందని ఈ సంస్థ విడుదల చేసిన నివేదిక తెలిపింది. అనేక ఉద్యోగాలు, పరిశ్రమలు 'ఆటోమేషన్'పై పెద్దగా ఆధారపడవని, కాబట్టి ఏఐ పరిజ్ఞానం ఉద్యోగులకు సహాయకారిగా ఉంటుందే తప్ప వారికి పూర్తి ప్రత్యామ్నాయం కాజాలదని వివరించింది. మేనేజర్, సేల్స్ రిప్రజెంటేటివ్ వంటి ఉద్యోగాలు చేసే వారికి ఆటోమేషన్ అవసరం అంతగా ఉండదని అంటూ కార్యాలయాలలో గుమస్తా విధులు నిర్వర్తించే వారిపై మాత్రం ఏఐ ప్రభావం అధికంగా ఉండవచ్చునని అంచనా వేసింది. గుమస్తాలకు ఆటోమేషన్ అవసరం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి వీరిపై ఏఐ ప్రభావం అనివార్యమని తెలిపింది.

పురుషులతో పోలిస్తే కార్యాలయాలలో దిగువ స్థాయి ఉద్యోగాలు చేసే మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉంటారని, ఈ నేపథ్యంలో ఏఐ ప్రభావంతో వారు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం అధికంగా ఉన్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక హెచ్చరించింది. ముఖ్యంగా సంపన్న దేశాలలో ఈ పరిస్థితి కన్పిస్తుందని తెలిపింది. ప్రభుత్వ పెద్దలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, సాంకేతిక మార్పిడుల ఫలితంగా చోటుచేసుకునే లింగ అసమానతలను నివారించడానికి వ్యూహాలు రూపొందించాలని సూచించింది.

కృత్రిమ మేథ పరిజ్ఞానం ఉద్యోగులకు సహాయకారిగా ఉంటుందే తప్ప వారిని రోడ్డున పడేయబోదని నివేదిక భరోసా ఇస్తున్నప్పటికీ బాధిత ఉద్యోగులపై దాని ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని హెచ్చరించింది కూడా.

ఏఐ తెచ్చే మార్పుల కారణంగా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోవడం జరగదు కానీ కొన్ని రకాల ఉద్యోగాలపై మాత్రం తప్పనిసరిగా ప్రభావం పడుతుంది. ప్రతికూల పరిణామాలను నివారించి, అంతా సజావుగా సాగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నివేదిక సూచించింది.

ఎరువుల సంచులపై రాజకీయ ప్రచారమా..?

- 'ఒకే దేశం-ఒకే ఎరువు' సర్క్యులర్‌పై ఏఐకేఎస్ మండిపాటు
- వ్యవసాయంలో క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడం ఆపాలని డిమాండ్

న్యూఢిల్లీ : ఎరువుల సంచులపై రాజకీయ ప్రచారం చేయాలనుకునే కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎఐకెఎస్ తీవ్రంగా ఖండించింది. ప్రధానమంత్రి భారతీయ జనుర్వరక్ పరియోజన్ అనే పథకం ద్వారా 'ఒకే దేశం- ఒకే ఎరువు' అమలు చేస్తామని ఇటీవల కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్‌పై ఎఐకెఎస్ మండిపడింది. ప్రతీ ఎరువు బస్తాపై మోడీ ఫోటో, పేరు ముద్రించడాన్ని తప్పుపట్టింది. ఈ పథకం పేరు కూడా బిజెపి పేరును గుర్తు చేసే విధంగా ఉందని విమర్శించింది. ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఖజానాను రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకునేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసిందని పేర్కొంది. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ ధవలే, విజూ కృష్ణన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతీ అవకాశాన్ని తమ పార్టీ ప్రచారానికి ఉపయోగించుకోవాలనే పట్టుదలతో అధికార బిజెపి ఉందని ప్రకటనలో విమర్శించారు. కోవిడ్ టీకా ధ్రువపత్రాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడిన ఆహార ధాన్యాల ప్యాకెట్లపై మోడీ ఫోటోలను ముద్రించడాన్ని ఎఐకెఎస్ గుర్తు చేసింది. ఎరువుల సబ్సిడీ వ్యవస్థ మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం సృష్టించినది కాదనీ, 1970 నుంచి ఇది ఉనికిలో ఉందని తెలిపింది. అయినా ప్రతీ బస్తాపై తన ఫోటో, పేరు ముద్రించుకోవడం ద్వారా మోడీ తాను చేయని పనికి క్రెడిట్ తీసుకుని సెల్ఫ్ ప్రమోషన్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారని ప్రకటన విమర్శించింది. నిజానికి 'ఒకే దేశం-ఒకే ఎరువు' అనే భావనే పూర్తిగా అసంబద్ధమైనదని, దేశంలో వివిధ ప్రాంతాల్లో నేలలు, అవసరాలు, వివిధ పంటలు బట్టీ ఎరువులు వర్తించబడతాయని తెలిపింది. అలాగే పథకంతో దేశంలో వ్యవసాయరంగంలో క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించాలనే కేంద్ర మంత్రితత్వ శాఖ దుష్ట ఉద్దేశ్యం కూడా ఉందని ఎఐకెఎస్ విమర్శించింది. ప్రస్తుతం ఎక్కువ శాతం ఎరువులు ప్రైవేటు కంపెనీల ద్వారా ఉత్పత్తి చేయబడుతున్నాయని లేదా దిగుమతి అవుతున్నాయని, ఈ ప్రైవేటు సంస్థలను మోడీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రచారానికి వాహనంగా ఉపయోగించుకోవాలనుకుంటుందని విమర్శించింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా ఎరువుల ఉత్పత్తి, సరఫరా తీవ్రంగా దెబ్బతిన్నాయని ఎఐకెఎస్ తెలిపింది. అశాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించడం, దేశీయ ఉత్పత్తిని అణగదొక్కడం, ఎరువులను పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెటింగ్‌కు అనుమతించడం వంటి కారణాలతో ఎరువుల సరఫరా తీవ్ర సంక్షోభంలో ఉందని గుర్తు చేసింది. ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి భారతీయ జనుర్వరక్ పరియోజన్ వంటి పథకాలతో జిమ్మిక్కులకు పాల్పడ్డం కంటే కేంద్ర ప్రభుత్వం కఠినంగా ధరల నియంత్రణను అమలు చేయాలని, రైతుల నుంచి కార్పొరేట్ కంపెనీల దోపిడీని అరికట్టాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది.



బీసీ సమాజానికి బీఆర్ఎస్ మొండిచేయి

ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నో ఆశలతో పోరాడి సాధించుకున్న రాష్ట్రం సామాజిక తెలంగాణగా ఏర్పడాలని సబ్బండ వర్గాలు కాంక్షించాయని, కానీ ప్రస్తుత పాలన అందుకు విరుద్ధంగా ఉందని, 21న విడుదల చేసిన అభ్యర్థుల ప్రకటనే ఇందుకు నిదర్శనమని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆధిపత్య కులాలకే 58 సీట్లు కేటాయించడం, 60శాతం ఉన్న బీసీలకు 23 సీట్లు, మిగిలిన 30 స్థానాలు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం బీసీ సమాజానికి కేసీఆర్ మొండిచేయి చూపించారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యాలయం(ఓంకార్ భవన్)లో రాష్ట్ర కమిటీ సభ్యులు మైదంశెట్టి రమేష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ ఏ బూర్జువా భూస్వామ్య పాలక వర్గంతో ఏ నాడు ఎన్నికల్లో కలిసి పోటీ చేయలేదన్నారు. మతోన్మాద బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, సామాజిక శక్తులు ఐక్యంగా పోరాటాలు చేయాలని సూచించారు. కమ్యూనిస్టు, అంబేద్కర్ శక్తులను ఐక్యం చేయడానికి ఎంసీపీఐ(యు) శక్తి వంచన లేకుండా కషి చేస్తున్నదని, మిగిలిన వామపక్ష, సామాజిక శక్తులు కలిసి రావాలి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వసుకుల మట్టయ్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, ఎస్కే నజీర్, వడ్డీయ తుకారాంనాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

థాయిలాండ్ ప్రధానిగా స్థిరాస్తి దిగ్గజం శ్రద్ధ థవిసిన్ ?

బ్యాంకాక్ : పాపులిస్ట్ ఫెయూ థాయి పార్టీకి చెందిన రియల్ ఎస్టేట్ దిగ్గజం శ్రద్ధ థవిసిన్ థాయిలాండ్ 30వ ప్రధానిగా నియమితులు కావడానికి అవసరమైనన్ని ఓట్లు లభించాయి. ఓటింగ్ ఇంకా పూర్తి కానప్పటికీ గెలుపునకు అవసరమైన ఓట్లు శ్రద్ధకు వచ్చాయి. అయితే పార్లమెంట్ వేదికపై ఒకరు కుప్పకూలడంతో ఇంకా దాదాపు 20 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి వుండగానే ఓటింగ్‌ను నిలిపివేశారు. 11 పార్టీల సంకీర్ణానికి శ్రద్ధ నేతృత్వం వహించనున్నారు. ఎనిమిది కేబినెట్ పదవులు, 9 డిప్యూటీ కేబినెట్ పదవులను తాము తీసుకోనున్నట్లు ఫెయూ థాయి పార్టీ తెలిపింది. కాగా ఎన్నికల ఫలితాలకు ద్రోహం చేసేలా కొత్త ప్రభుత్వం వుందని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయ ప్రతిష్టంభనకు స్వస్తి పలికి, సామరస్యతను నెలకొల్పాలంటే ఇది అవసరమని ఫెయూ థాయి నేతలు సమర్ధిస్తున్నారు. నెలల తరబడి నెలకొన్న సస్పెన్స్, చట్టపరమైన తగాదాలు, సభ్యుల బేరసారాలు వీటన్నింటి ఫలితంగా ఎన్నికల్లో రెండో స్థానంలో వచ్చిన వ్యక్తి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి నెలకొంది. 2006లో సైనిక కుట్రలో పదవీచ్యుతుడైన మాజీ ప్రధాని తక్సిన్ షినవ్రత 15 ఏళ్ళ తన ప్రవాసాన్ని ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన గంటల వ్యవధిలోనే పార్లమెంటరీ ఓటింగ్ జరిగింది. ఫెయూ థాయి పార్టీ విజయానికి తాను స్వదేశానికి తిరిగి రావడానికి సంబంధం ఏమీ లేదని తక్సిన్ చెబుతున్నారు. అయితే స్నేహపూర్వక ప్రభుత్వం గనక అధికారంలో వుంటే తన శిక్షా కాలం తగ్గుతుందని తక్సిన్ ఆశిస్తున్నట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు.

కవిత మాటల్లో చిత్తశుద్ధేది? : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

33 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చిన కవితమ్మ చిత్తశుద్ధి ఇదేనా? అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 115 సీట్లలో 7 స్థానాలు ఇచ్చిన మీకు చిత్తశుద్ధి ఉన్నట్లా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు.. రాష్ట్రంలో సీట్ల కోసం పోరాడాలని హితవు పలికారు.రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులపై స్పందించే తీరిక లేదా? అని ప్రశ్నించారు.

డాక్టర్ రెడ్డీస్ బ్రాండ్ అంబాసిడర్‌గా సునీల్ గవాస్కర్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ అంతర్జాతీయ ఔషధ కంపెనీ అయిన డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్, తమ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ సునీల్



గవాస్కర్‌ని ఎంపిక చేసుకున్నట్లు వెల్లడించింది. హైపర్‌టెన్షన్, దాని లక్షణాలు, కారణాల గురించి అవగాహన పెంచడం మరియు ఆరోగ్యకరమైన జీవితం కోసం రక్తపోటును సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని సూచించడం ఈ ప్రచారం లక్ష్యంగా చేసుకుంది. హైపర్‌టెన్షన్ మేనేజ్‌మెంట్‌లో దాని మూడు దశాబ్దాల నైపుణ్యాన్ని ఉపయోగించుకుని, రక్తపోటు నియంత్రణకు సంబంధించి అభిప్రాయాన్ని మార్చడానికి డాక్టర్ రెడ్డీస్ యొక్క ఈ సహకారం లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు మరియు ప్రమాదంలో ఉన్నవారికి ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. టెన్షన్ మత్ లో ప్రచారం ఒక ప్రత్యేకమైన మరియు ఊహాజనిత విధానాన్ని ఉపయోగిస్తుంది. రక్తపోటును నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నిలుపుదల చేయడానికి, ఆలోచించడానికి, ప్రశ్నించడానికి ప్రజలను ప్రేరేపిస్తుంది. రక్తపోటు యొక్క అంతర్లీన సమస్యలను పరిష్కరించడం ద్వారా, సాధారణ రక్తపోటు పరీక్షల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా, ఈ ప్రచారం వ్యక్తుల ఆరోగ్య నిర్ణయాలపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది.

గుజరాత్‌కు అందని 'గ్రామ్ స్వరాజ్' నిధులు

కేంద్రం దృష్టి నగరాల పైనే అంటున్న విమర్శకులు

అహ్మదాబాద్ : 2022-23 సంవత్సరంలో రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్ఏ) పథకం కింద గుజరాత్ రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయించలేదు. అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా గ్రామీణ స్వయం పాలనా సంస్థలకు ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. పథకానికి కేంద్రమే నిధులు అందజేస్తున్నప్పటికీ నిధుల వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే పర్యవేక్షిస్తాయి. 2022-23లో ఈ పథకం కింద గుజరాత్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులేవీ అందలేదని, అయినప్పటికీ గుజరాత్‌కు నిధులు విడుదల కాలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభకు తెలిపింది. గుజరాత్‌కు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదంటే ఆ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం లేదని కేంద్రం భావిస్తోందని అర్థమవుతోందని, ఇది సరైన చర్య కాదని ఆర్థికవేత్త హేమంత్ కుమార్ షా తెలిపారు. 'సర్పంచ్, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ఆర్‌జీఎస్ఏ నిధులను ఖర్చు చేస్తారు. మరి శిక్షణే ఇవ్వనప్పుడు చట్టాల గురించి వారికి ఎలా తెలుస్తుంది? గుజరాత్‌లో 14 వేల గ్రామ పంచాయతీలు ఉంటే కేవలం 200 పంచాయతీలలో మాత్రమే గ్రామసభలు జరుపుతున్నారు. మిగిలిన చోట కేవలం అవి రికార్డులలో మాత్రమే కన్పిస్తున్నాయి' అని చెప్పారు.

బీజేపీ ప్రభుత్వం కేవలం నగరాలపై మాత్రమే దృష్టి సారించిందని, 1995 తర్వాత గుజరాత్‌లో స్థానిక సంస్థలను పట్టించుకోవడమే మానేశారని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు నైషాద్ దేశాయ్ విమర్శించారు.

గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్లను విస్తరించడం పైనే శ్రద్ధ పెడుతోందని, ఇక సర్పంచ్‌లకు నిధులు ఎలా ఇస్తుందని ప్రభుత్వాధికారి ఒకరు ప్రశ్నించారు.

సెప్టెంబర్ 1 నుంచి ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె

నోటీసు అందజేసిన టీయుఎంహెచ్‌ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ ఆరోగ్య పథకం (నేషనల్ హెల్త్ మిషన్-ఎన్‌హెచ్‌ఎం)లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ, జీతభత్యాల పెంపు కోసం సెప్టెంబర్ 1 నుంచి సమ్మె బాట పట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్‌ఇయూ-సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఫసియొద్దీన్, కె.యాదానాయక్‌లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్, ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్‌కు మంగళవారం సమ్మె నోటీస్‌ను అందజేశారు.

ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న 17 వేల మంది ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి-సమాన వేతనం చెల్లించాలని కోరారు. 510 జీఓ అమలుకాని క్యాడర్లకు కూడా బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏ తదితరాలను కలిపి గ్రాస్ శాలరీ నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్ఆర్ పాలసీని రూపొందించాలనీ, మెడికల్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్సుల సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. ఉద్యోగుల్లో అత్యధిక మందికి పీఆర్సీ ప్రకారం జీతభత్యాలు చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని కేటగిరీల వారికి పర్మినెంట్ ఉద్యోగి బేసిక్ కన్నా తక్కువ చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన దాదాపు 7 వేల మందికి కనీస బేసిక్ కాకుండా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు.

అర్బన్ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న పారామెడికల్ సిబ్బంది, అకౌంటెంట్స్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పబ్లిక్ హెల్త్ మేనేజర్ (మ్యూనిటీ ఆర్గనైజర్లు)లతో పాటు సపోర్టింగ్ సిబ్బందిలో మెడికల్ అసిస్టెంట్లు, వాచ్‌మెన్, స్వీపర్లు, బస్తీ దవాఖానాల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులు, సపోర్టింగ్ స్టాఫ్‌కు పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయకుండా తక్కువ వేతనాలిస్తున్నారని విమర్శించారు.

బ్లడ్ బ్యాంక్ డీఇఓ, ల్యాబ్ అటెండర్, ఎస్ఎన్‌సీయూ సిబ్బంది, ఎంసీహెచ్ ఆస్పత్రుల్లోని ఓటీ అసిస్టెంట్లు, సెక్యూరిటీ గార్డులు, సపోర్టింగ్ స్టాఫ్, ఆర్‌బీఎస్కే మెడికల్ ఆఫీసర్లు, ఫార్మాసిస్టులు, ఏఎన్‌ఎంలు డ్రైవర్లు ఇదే విధమైన అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు.

ఆయుష్ విభాగంలో పని చేస్తున్న ఎస్ఎస్ఓ, ఎఫ్ఎస్ఓ, డీఎస్‌సీ, ఎన్‌సీడీ, టీబీ, లెప్రసీ, ఎస్ఆర్‌సీ, టీడీ హబ్, పీహెచ్‌సీ కంటింజెంట్ తదితర విభాగాల్లో పని చేస్తున్న వారికి కూడా తక్కువ వేతనాలే అందుతున్నాయని పేర్కొన్నారు.ఆయా క్యాడర్ల ప్రకారం వైద్యారోగ్యశాఖలోని పర్మినెంట్ ఉద్యోగుల బేసిక్, అలెవెన్సులు నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

సంక్షేమ భవన్ ఎదుట టీఎన్ఎస్ఎఫ్ ధర్నా



నవతెలంగాణ-హైదరాబాద్

హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పదుల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుపాల కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి అధ్వానంగా మారిందనీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల హాస్టళ్లను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే హాస్టళ్లను ఎత్తేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్‌చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైనా ఇప్పటి వరకు దుప్పట్లు లేక చలికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ హాస్టళ్లలో కనీస అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ హాస్టల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలనీ, అలాగే పెండింగ్‌లో ఉన్న చార్జీలు వెంటనే చెల్లించాలన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం పక్కా భవనాలు నిర్మించాలనీ, ఖాళీగా ఉన్న వాచ్‌మెన్, కామాటి, వార్డెన్ తదితర పోస్టులను వెంటనే భర్తీ చేయాలంటే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు డీజే శివ గౌడ్, పోల్కార్ సాయిరాం, మచ్చ సైదులు, ప్రధాన కార్యదర్శి శివానంద్, అధికార ప్రతినిధి చీమ మహేష్, అమరేందర్, కార్యనిర్వాహక కార్యదర్శులు అజయ్ నకిరేకంటే గణేష్ జయేందర్, కార్యనిర్వాక కార్యదర్శి కులుకులపల్లి జయేందర్, రవీందర్ నాయక్, అజయ్, హరికష్ణ, కార్యదర్శి వినయ్, అజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్ర కిన్వాట్ కు వెళ్లే మార్గంలో దట్టమైన అటవీప్రాంతంలో కొండ కోనాల మధ్య వెళ్తున్న రైలు పరుగులు. తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి దృశ్యం కమీపించడం అరుదు. ఈ ఫోటో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ మంగళవారం తన కెమెరాలో బంధించాడు.

జియో ఫైనాన్సియల్‌లో ఎల్ఐసీకి 6.66 శాతం వాటా..

ముంబయి : జియో ఫైనాన్సియల్ సర్వీసెస్‌లో 6.66 శాతం వాటాను స్వాధీనం చేసుకున్నామని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) వెల్లడించింది. ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూపులో నుంచి జియో ఫైనాన్సియల్‌ను సంలీనం చేసి.. ఆగస్ట్ 21న లిస్టింగ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి మార్కెట్ కాపిటలైజేషన్ రూ.1.60 లక్షల కోట్లుగా నమోదయ్యింది. మంగళవారం బిఎస్ఇలో జియో ఫైనాన్సియల్ సర్వీసెస్ 4.99 శాతం కోల్పోయి రూ.239.20 వద్ద ముగిసింది.

ఎస్‌బీఐ చీఫ్ దినేష్ పదవీకాలం పొడిగింపు..!

న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మెన్ దినేష్ ఖారా పదవీ కాలాన్ని పొడగించే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే అక్టోబర్ ముగింపు నాటికి ఆయన పదవీ విరమణ పొందాల్సి ఉంది. కాగా.. పది నెలల పాటు పదవీ కాలాన్ని పొడగించే అవకాశం ఉందని సమాచారం.

ఎఐతో ఉద్యోగాలకు ముప్పు : ఐబీఎం

న్యూఢిల్లీ : చాట్‌జిపిటి, గూడుల్ బార్డ్ తరహా కృత్రిమ మేధా టూల్స్‌తో ఉత్పాదకత పెరిగినప్పటికీ ఉద్యోగులకు ముప్పు ప్రమాదం పొంచి ఉందని ఐబిఎం ఛైర్మన్, సీఈఓ అరవింద్ కృష్ణ ఉన్నారు. ఏఐ టూల్స్ రాకతో ముందుగా బ్యాక్ ఆఫీస్, వైట్ కాలర్ ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. కృత్రిమ మేధా నాణ్యమైన జీవితాన్ని అందించగలదన్నారు. నూతన టెక్నాలజీని యాక్సెస్ చేసుకునేందుకు సంస్థలకు సాయపడేలా ఐబీఎం ఇటీవల జనరేటివ్ ఏఐ ప్లాట్‌ఫాంలతో కూడిన వేదిక వాట్సన్‌ఎక్స్‌ను ప్రవేశపెట్టింది. ఎఐ ప్రభావం తమ కంపెనీ ఉద్యోగులపై కూడా ఉండనుందన్నారు. దీంతో ఐబిఎంలోనూ ఉద్యోగాలు ఊడొచ్చని స్పష్టమవుతోంది.

మంతెన గ్రూపుపై ఈడీ కేసు కొట్టివేత

హైదరాబాద్ : మనీ లాండరింగ్ కేసులో మాక్స్ మంతెన అనే ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) పెట్టిన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసిందని మంతెన గ్రూపు ఓ ప్రకటనలో తెలిపింది. తమ గ్రూపు ప్రమోటర్ ఎంఎస్ రాజును ఈ కేసులో నిర్దోషిగా తేల్చినట్లు పేర్కొంది. ఇడి పెట్టిన హవాలా కేసులో ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొన్న విషయం తెలిసిందే. సాక్ష్యాలు, ఆధారాలను పరిగణనలోకి తీసుకుని పరిశీలించగా మంతెనపై చర్యలు చట్టాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందని న్యాయమూర్తి ఎం. లక్ష్మణ్ పేర్కొన్నారు. కేవలం అనుమానమే నమ్మకానికి కారణం కాదని తెలిపారని పేర్కొంది. మధ్యప్రదేశ్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో జారీ చేసిన ఇ-టెండర్‌ను అనధికారికంగా మంతెన గ్రూప్ యాక్సెస్ చేశారని, రూ.1,030 కోట్ల విలువైన నీటిపారుదల శాఖ టెండర్ ధర బిడ్లను తారుమారు చేశారని ఇడి ఆరోపించింది. టెండర్ జారీచేసే అధికారి డిజిటల్ సంతకాన్ని దుర్వినియోగం చేశారని, 2016 నుంచి రూ.80,000 కోట్ల విలువైన టెండర్లలో రిగ్గింగ్ జరిగిందని ఇడి ఆరోపించింది. అయితే..ఆ తర్వాత ఈ అనుమానాలను రుజువు చేయడంలో ఇడి విఫలమైంది. అయినా ఈ అనుమానాల ఆధారంగానే హవాలా చట్టం కింద ఇడి కేసు నమోదు చేసింది.

సామూహిక లైంగిక దాడికి గురైన బాధితురాలిని సంరక్షించాలి

నిందితులను కఠినంగా శిక్షించాలి

టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా మీర్‌పేటలో మైనర్ బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన ఘటన తీవ్రంగా కలచివేసిందని తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాల్ని సంరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందనీ, ఇంతటి ఘాతుకానికి ఒడిగట్టిన ఆ నిందితుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల్లేని ఆ బాలిక తన తమ్ముడితో కలిసి జీవిస్తుంటే, నలుగురు మగాళ్ళు చేసిన అఘాయిత్యం మానవత్వానికి ఒక మచ్చగా మారిందన్నారు. బాధిత బాలిక తమ్ముణ్ణి బెదిరించి, గంజాయి మత్తులో తూగుతూ లైంగిక దాడిచేయడాన్ని ఖండించారు. ఆ బాలిక, ఆమె సోదరుడు మనో ధైర్యంతో జీవించేలా చూడాలని కోరారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో గంజాయి ముఠాలు పెచ్చరిల్లుతున్న క్రమంలోనే ఇలాంటి అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ ముఠాలను ప్రభుత్వం కఠినంగా అణచివేసి ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయాలని కాసాని జ్ఞానేశ్వర్ కోరారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గాల్లో ప్రాణాలు !

- కేబుల్ కార్‌లో చిక్కుకున్న చిన్నారులు
- 1200 అడుగుల ఎత్తులో విలవిల
- పాక్‌లో ఘటన

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో పర్వతప్రాంతమైన ఖైబర్ ఫక్తూన్‌ఖ్వా (కెపి)లోని బట్టగ్రామ్‌లో 8 మంది చిన్నారులు సహా 9 మంది కేబుల్ కారులో చిక్కుకొని విలవిల్లాడారు. స్కూలుకు వెళ్ళేందుకు ఈ పిల్లలు ప్రతి రోజూ లోయను దాటాల్సి వుంటుంది. అందుకోసం కేబుల్ కారును ఉపయోగిస్తారు. అయితే మంగళవారం నాడు మారుమూల పర్వత ప్రాంతంలో ప్రయాణం మధ్యలో కేబుల్ కారు వైర్ తెగింది. దీంతో 1200 అడుగుల ఎత్తులో పిల్లలు వేలాడుతూ విలవిల్లాడారు. చిన్నారులను రక్షించేందుకు హెలికాప్టర్‌ను రంగంలోకి దింపినా.. వాతావరణం అనుకూలించకపోవడంతో ఫలితం లేకుండాపోయింది. దీంతో కేబుల్ కార్ వరకూ వెళ్లిన హెలికాప్టర్ చిన్నారులను రక్షించకుండానే వెనుదిరిగింది. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పసి పిల్లలు బిక్కుబిక్కుమంటూ కేబుల్ కారులోనే వేలాడుతున్నారు. రక్షణ కోసం చిన్నారులు ఎదురుచూపులు చూస్తున్నారని సీనియర్ అధికారి అబ్దుల్ బసిత్ ఖాన్ తెలిపారు. దీంతో సైన్యాన్ని రంగంలోకి దింపి రక్షించే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

మూతపడుతున్న చారిత్రక ఇండియా క్లబ్

లండన్ : బ్రిటన్ రాజధాని లండన్ నడిబొడ్డున గల చారిత్రక ఇండియా క్లబ్ మూతపడుతోంది. క్లబ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన కృష్ణ మీనన్‌తో సహా జాతీయవాదులకు కేంద్రంగా వున్న, భారత స్వాతంత్ర్య ఉద్యమం తొలినాళ్ళ మూలాలు కలిగిన ఈ క్లబ్‌ను వచ్చే నెల్లో మూసివేయనున్నారు. ఈ క్లబ్‌ను మరింత ఆధునాతనమైన హోటల్‌గా మార్చడానికి ఆ స్థల యజమానులు నిర్ణయించారు. క్లబ్ మూసివేతకు నోటీసులిచ్చారు. దాంతో క్లబ్ మూసివేయడానికి వ్యతిరేకంగా క్లబ్ ప్రొప్రయిటర్లు యాద్గార్ మార్కర్, ఆయన కుమార్తె ఫిరోజాలు 'సేవ్ ఇండియా క్లబ్' పేరుతో సుదీర్ఘంగా పోరాటం సాగించారు. ఎలాగైనా ఈ క్లబ్‌ను కొనసాగించాలని వారు ప్రయత్నించారు. కానీ ఆ పోరాటంలో వారు ఓడిపోయారు. మూసివేతను ప్రకటించారు. సెప్టెంబరు 17 చివరగా ప్రజలకు అందుబాటులో వుండే రోజని వారు తెలిపారు. 70ఏళ్ళ క్రితం ప్రారంభించిన ఈ ఇండియా క్లబ్ భారత ఉపఖండానికి చెందిన మొదటి తరం ఇమ్మిగ్రెంట్లకు ఒక ఇల్లు వంటిదని ఫిరోజా వ్యాఖ్యానించారు. యువకులైన భారతీయులు ఇక్కడ కూర్చుని, తింటూ, రాజకీయాలు చర్చించుకుంటూ, తమ భవితవ్యాల గురించి ప్రణాళికలు వేసుకుంటారనే ఉద్దేశ్యంతోనే మీనన్ ఈ క్లబ్‌ను నెలకొల్పారని ఎస్‌ఓఎఎస్ (స్కూల్ ఆఫ్ ఓరియంటల్ ఆఫ్రికన్ స్టడీస్)కి చెందిన పార్వతి రామన్ వ్యాఖ్యానించారు.

ఆరావళి పర్వత ప్రాంతంలో నుహ్ మత ఘర్షణల నిందితుడి అరెస్టు

కాల్పులకు తెగింపు

గురుగ్రామ్ : నుహ్‌లో మతపరమైన హింసాకాండకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడ్ని ఆరావళి పర్వతాల్లోని టౌరు ప్రాంతంలో హర్యానా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసే సయయంలో నిందితుడు పోలీసులపై కాల్పులకు తెగబడ్డాడు. దీంతో పోలీసులు కూడా ఎదురు కాల్పులు చేసి నిందితుడ్ని అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో నిందితుడి కాలికి గాయమయింది. చికిత్స కోసం నల్హార్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించారు. నిందితుడ్ని దిధర గ్రామానికి చెందిన ఆమీర్‌గా గుర్తించారు. నిందితుడు, అతని సహాయకులు టౌరు ప్రాంతంలో ఉన్నారనే ఖచ్చితమైన సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతంలో గాలింపుచర్యలు ప్రారంభించారు. ఈ సమయంలోనే నిందితుడు పోలీసులపై కాల్పులకు దిగాడు. కాగా, మిగిలిన నిందితులు కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఆమీర్ వద్ద నుంచి స్వదేశీ తయారీ తుపాకీ, ఐదు క్యాట్రిజ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పెండింగ్ కేసులతో దిగజారుతున్న సీబీఐ ప్రతిష్ట : సీవీసీ

న్యూఢిల్లీ : సీబీఐ అధికారులపై నమోదైన శాఖాపరమైన కేసుల విచారణ వివిధ దశలలో ఉన్నదని కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) తన తాజా నివేదికలో తెలిపింది. 2022 డిసెంబర్ నాటికి గ్రూప్-ఏ అధికారుల పైన 52 కేసులు, గ్రూప్-బీ, సీ అధికారుల పైన 19 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. సీబీఐ అధికారుల పైన కేసులు పెండింగ్‌లో ఉండడంతో ఆ సంస్థ పేరు ప్రతిష్టలు దిగజారుతున్నాయని సీవీసీ వ్యాఖ్యానించింది. గ్రూప్-ఏ అధికారులపై పెండింగులో ఉన్న 52 కేసులలో 23 కేసులు నాలుగు సంవత్సరాలుగా అపరిష్కృతంగానే ఉన్నాయి. ఐదు కేసులు 3-4 సంవత్సరాలుగా, ఏడు కేసులు 2-3 సంవత్సరాలుగా, తొమ్మిది కేసులు 1-2 సంవత్సరాలుగా, ఎనిమిది కేసులు సంవత్సరం లోపు పెండింగులో ఉన్నాయి. రెండు కేసులు ఇప్పటికీ తుది ఆదేశాల కోసం సిబ్బంది, శిక్షణ శాఖ వద్ద ఉన్నాయి. మిగిలిన 50 కేసులలో విచారణ వేర్వేరు దశలలో ఉంది.

గ్రూప్-బీ, సీ అధికారులకు సంబంధించి 19 కేసులు శాఖాపరమైన చర్యల కోసం ఎదురు చూస్తున్నాయి. వీటిలో 12 కేసులు ఒక సంవత్సర కాలంగా పెండింగులో ఉండగా మూడు కేసులు నాలుగు సంవత్సరాల నాటివి. సీబీఐలో వివిధ ర్యాంకులలో 1,695 పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీవీసీ తెలిపింది. సీబీఐ విచారణ జరుపుతున్న 6,841 అవినీతి కేసులలో 313 కేసుల విచారణ 20 సంవత్సరాలకు పైగానే సాగుతోంది. విచారణను సంవత్సర కాలంలో ముగించాల్సి ఉన్నప్పటికీ వందలాది కేసులలో అది సాధ్యపడడం లేదు.

మళ్లీ వరద భయం!

- పెరుగుతున్న గోదావరి ఉధృతి
- భద్రాచలం వద్ద 32 అడుగుల నీటిమట్టం

ఏలూరు : గోదావరి నదిలో నీటి ఉధృతి పెరుగుతుండడంతో ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలను మళ్లీ వరద భయం వెంటాడుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు రెండ్రోజులుగా గోదావరి వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. గడిచిన 24 గంటల్లో భద్రాచలం వద్ద ఆరు అడుగుల మేర ప్రవాహం పెరిగింది. సోమవారం సాయంత్రం నాటికి 26 అడుగులు ఉన్న నీటిమట్టం మంగళవారం సాయంత్రం నాటికి 32 అడుగులకు

చేరుకుంది. అక్కడ నుంచి దిగువకు 3.9 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని అధికారులు తెలిపారు. ఏలూరు జిల్లాలోని ఎద్దువాగు, గుండేటి వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఎద్దువాగు పొంగడంతో వేలేరుపాడు మండలంలోని బోళ్లపల్లి, చిగురుమామిడి మధ్య ఉన్న కాజ్‌వేపై వరద నీరు చేరింది. దీంతో, కొయిదా, కట్కూరు, కాకిసనూరు, బోళ్లపల్లి, టేకూరు తదితర 12 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కుక్కునూరు, దాచారం మధ్య గుండేటి వాగుపై ఉన్న కాజ్‌వే నీట మునగడంతో బెస్తగూడెం, సీతారామపురం, నెమలిపేట, గుణ్ణంబోరు తదితర గ్రామాలకు ఈ మార్గంలో రాకపోకలు స్తంభించాయి. ఈ గ్రామాలకు 15 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. వరద నీరు చేరడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని గండిపోశమ్మ ఆలయం మూడు రోజులుగా ముంపులోనే ఉంది. కాటన్ బ్యారేజీ వద్ద ఎనిమిది అడుగుల నీటిమట్టం నమోదైంది. బ్యారేజీ 175 గేట్లను పైకిలేపి 3.6 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురవడంతో రానున్న 24 గంటల్లో మరింత ప్రవాహం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలో 93.42 శాతం ఉత్తీర్ణత

ఉత్తీర్ణులైన వారిలో 67 శాతం అమ్మాయిలే

- సీపీగెట్ 2023 ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలు, వాటి అనుబంధ కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సీపీగెట్ 2023)లో 93.42 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పరీక్షకు మొత్తం 68,543 మంది దరఖాస్తు చేసుకోగా, 59,665 మంది హాజరయ్యారు. అందులో 55,739 (93.42 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డి.రవీందర్, సీపీగెట్ కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డితో కలిసి మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్.లింబాద్రి ఆ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ ఆర్.లింబాద్రి మాట్లాడుతూ, ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాత వాహన, మహిళా యూనివర్సిటీ, జెఎన్‌టియుహెచ్ వర్సిటీలతో పాటు వాటి అనుబంధ కాలేజీల్లో ఎంఎ, ఎం.కాం, ఎమ్మెస్సీ తదితర పీజీ కోర్సులతో పాటు ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని అన్నారు.

ఓయూ వీసీ డి.రవీందర్ మాట్లాడుతూ, అన్ని యూనివర్సిటీల్లో మొత్తం 44,756 పిజి సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మహిళలు క్రమంగా పెరుగుతున్నారని చెప్పారు. సిపిగెట్ ఉత్తీర్ణులైన వారిలో 67.39 శాతం మంది అమ్మాయిలే ఉన్నారని వెల్లడించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిలో 37,567 మంది అమ్మాయిలుంటే, 18,172 మంది మాత్రమే అబ్బాయిలున్నారని చెప్పారు. రాష్ట్రంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న కార్యక్రమాలతో ఉన్నత విద్యను అభ్యసించే అమ్మాయిల సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతున్నదని అభిప్రాయపడ్డారు. ఇతర కోర్సులు చదివిన విద్యార్థులకూ అవకాశం కల్పించడంతో ఇంజనీరింగ్, ఇతర డిగ్రీలు చదివిన విద్యార్థులు ఎం.ఎ కోర్సుల్లో చేరుతున్నారని చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 849 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఎం.ఎ కోర్సుల్లో చేరేందుకు అర్హత సాధించారని తెలిపారు.

31న ఎం.ఏ జర్నలిజం పరీక్ష

సీపీగెట్ పరీక్షల్లో ఎం.ఏ జర్నలిజం పరీక్ష ప్రశ్నాపత్రంలో కొంత గందరగోళం తలెత్తడంతో ఆ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించినట్టు కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డి వెల్లడించారు. ఈ నెల 31న ఎం.ఏ జర్నలిజం పరీక్షను నిర్వహిస్తామని అన్నారు. జూన్ 30 నుంచి జులై 10వ తేదీ వరకు రోజు మూడు సెషన్లలో సిపిగెట్ పరీక్ష నిర్వహించామని చెప్పారు. ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికీ కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ వ్యూహానికి విపక్షాలు కకావికలం

- ఏ రాజకీయ పార్టీ ఇంత మంది అభ్యర్థులను ప్రకటించలేదు
- మెదక్ వేదికగా ప్రగతి శంఖారావం పూరించనున్న సీఎం కేసీఆర్
- ఉమ్మడి మెదక్‌లో పదికి పదిసీట్లు గెలిచి సీఎంకు బహుమతి ఇస్తాం
- నేటి మెదక్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలి : ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మెదక్

సీఎం కేసీఆర్ వ్యూహానికి విపక్షాలు కకావికలం అయిపోయాయని, ఏ రాజకీయ పార్టీ ఇంత మంది అభ్యర్థులను ప్రకటించిన దాఖలాలు లేవని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో కలిసి మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్, ఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం సీఎం ప్రారంభించనున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన తర్వాత జరుగుతున్న మొదటి సభ కావడంతో ప్రాధాన్యత ఉందని, మెదక్ సభా వేదికగా సీఎం ప్రగతి శంఖారావం పూరించబోతున్నట్టు తెలిపారు. మెదక్ సభ నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 5.5 లక్షల మంది దివ్యాంగులకు పెంచిన రూ.4,016 పింఛన్ పెంపు, బీడీ కార్మికులు, టేకేదార్లు, ప్యాకర్స్‌కు సైతం ఆసరా పింఛన్ కార్యక్రమాలను సీఎం ప్రారంభించనుండగా, రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు కార్యక్రమాన్ని ఏకకాలంలో కొనసాగించనున్నట్టు తెలిపారు. ఉమ్మడి మెదక్‌లో పదికి పది సీట్లు గెలిచి సీఎంకు బహుమతిగా ఇస్తామని స్పష్టంచేశారు. తెలంగాణ తరహా స్కీమ్‌లు కావాలని దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అడుగుతున్నారన్నారు. జిల్లాలో బీజేపీకి క్యాడర్ లేక ఢీలా పడితే, కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేక ఉత్తుత్తి గోల చేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతున్నదని ఆరోపించారు. దుష్ప్రచారంతో ప్రజల మనసు గెలుస్తామని అనుకోవడం భ్రమ మాత్రమేనని వ్యాఖ్యానించారు. దశాబ్దాల మెదక్ కలను కేసీఆర్ నెరవేర్చారని, ఎస్పీ, కలెక్టరేట్, 14 చెక్ డ్యామ్, రైల్వే, రూ.100 కోట్లతో ఘనపూర్ ఆనకట్ట, 4 లైన్ రోడ్డు, కాళేశ్వరం జలాలు, ఏడుపాయల అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాపై కేసీఆర్‌కు ప్రేమ ఉందని, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సీఎంను ఆశీర్వదించాలని కోరారు.

రోడ్డు మార్గంలో సీఎం కేసీఆర్ మెదక్ రాక

రోడ్డు మార్గంలో హైదరాబాద్, పటాన్ చెరువు, గుమ్మడిదల, నర్సాపూర్, కౌడిపల్లి మీదుగా సీఎం కేసీఆర్ మెదక్ పట్టణానికి రానున్నట్టు తెలిపారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డి గుమ్మడిదల వద్ద స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణానికి మధ్యాహ్నం 1 గంటలకు చేరుకొని మొదటగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభిస్తారని, తర్వాత 1.20 గంటలకు ఎస్పీ కార్యాలయం, 1.40 గంటలకు సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రసంగం, అనంతరం భోజనం విరామం తరువాత మధ్యాహ్నం 3.30లకు బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారన్నారు.

పార్లమెంటు పరిధిలో మూడు చొప్పున బీసీలకు టికెట్లు ఇవ్వాలి

- ఓబీసీ జాతీయ నేత కత్తి వెంకటస్వామి విజ్ఞప్తి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జనాభా ప్రాతిపదిక 56 శాతం లెక్క ప్రకారం బీసీలకు టికెట్లు కేటాయించాలని ఏఐసీసీ ఓబీసీ జాతీయ నేత ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి టీపీసీసీని విజ్ఞప్తి చేశారు. ప్రతి పార్లమెంటు పరిధిలో కనీసం మూడు చొప్పున బీసీలకు ఇవ్వాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 20-30 ఏండ్ల నుంచి పార్టీ కోసం పని చేస్తున్న నేతలను గుర్తించి వారికి టికెట్లు కేటాయించాలని కోరారు. ఆర్థిక అంశాలను సాకు చూపకుండా బీసీ నేతల సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను ఎదుర్కొనేందుకు బీసీలు అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకుని పని చేస్తున్న నాయకులకు పూర్తిగా పని చేస్తామనీ, బీసీలు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో బీసీలకు సహకరించి గెలిపించాలని కోరారు. పార్టీ గెలుపే అంతిమ లక్ష్యంగా పని చేస్తామని విజ్ఞప్తి చేశారు.

బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య

- సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కలకలం



(ఫైల్)

నవతెలంగాణ- హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుఫూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఆర్సీఓ షకీల తెలిపిన వివరాల ప్రకారం..

పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను హుజూర్‌నగర్‌లోని మిర్యాలగూడ రోడ్డు నందు ఉన్న పాత గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన వీరాచారి, ధనమ్మల పెద్దకూతురు శివాని(14) ఐదవ తరగతి నుంచి ఇదే పాఠశాలలో చదువుతోంది. ప్రస్తుతం 9వ తరగతి. ఇటీవల స్నేహితురాళ్లతో కలిసి రోడ్ల వెంట వెళ్లేవారికి హాయ్ అని చెబుతున్నారని తెలిసింది. దాంతో ఎనిమిది మంది విద్యార్థినులను గుర్తించి టీచర్లు వారి పద్ధతి మార్చుకోవాలని చెప్పారు. అయినా.. వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో సోమవారం తల్లిదండ్రులను పిలిచి మీటింగ్ నిర్వహించారు. 8 మందిలో ఆరుగురు విద్యార్థినుల తల్లిదండ్రులు వచ్చారు. విద్యార్థినుల ప్రవర్తన గురించి వారికి చెప్పారు. అంతకు ముందుకే ఒక విద్యార్థిని ఉప్పలమ్మ పండుగ ఉందని ఇంటికి వెళ్లింది. అందుబాటులో లేకపోవడంతో మంగళవారం వస్తామని శివాని తల్లిదండ్రులు టీచర్లకు చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున క్లాసురూమ్‌లో ఫ్యాన్‌కు శివాని ఉరేసుకుంది. నైట్ కేర్‌గా ఉన్న భరణి గమనించి ప్రిన్సిపల్‌కు, సిబ్బందికి సమాచారం అందజేశారు.

అయితే.. అంతకు ముందు మీటింగ్‌కు వచ్చిన తల్లిదండ్రులు బాలికల ప్రవర్తనపై టీచర్ల ముందే కొట్టడంతోపాటు తిట్టి ఇంటికి తీసుకెళ్లినట్టు తెలిసింది. దాంతో తనను కూడా తల్లిదండ్రులు కొడతారేమోనన్న భయంతోనే శివాని ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం నుంచి శివాని ప్రవర్తనలో మార్పు ఉన్నట్టు స్నేహితులు చెప్పారు. విద్యార్థిని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విషయం తెలిసిన వెంటనే పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు, స్థానికులు ధర్నా చేశారు. పాఠశాలలో వేధింపుల వల్లే శివాని ఆత్మహత్య చేసుకున్నట్టు తమకు అనుమానం ఉందని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య అన్నారు. శివాని ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్య తీసుకోవాలన్నారు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు ధైర్యం కోల్పోయే ప్రమాదం ఉందని, వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని కోరారు.

24న ఛత్తీస్‌గఢ్‌లో ఈసీ పర్యటన..

త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు..!

న్యూఢిల్లీ : తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి రెండు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సారథ్యంలో ఎన్నికల కమిషనర్లు, అధికారులు పర్యటిస్తారు. ఈ నెలాఖరులో మిజోరంలో పర్యటిస్తారని ఈసీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి ముందుగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)తోపాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పర్యటించి.. ఏర్పాట్లను సమీక్షిస్తారు. వచ్చే అక్టోబర్-నవంబర్‌లో ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరం, రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ ఏడాది డిసెంబర్ 17తో మిజోరం అసెంబ్లీ పదవీ కాలం ముగుస్తుంది. మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉంది.

ఫూలే పరిశోధనా కేంద్రాలను ప్రారంభించాలి

ఓబీసీ పార్లమెంటరీ కమిటీకి సెంట్రల్ వర్సిటీ బీసీ అసోసియేషన్ల వినతి

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

జోతిబాపూలే పేరుతో బీసీ సమ స్యలపై దేశవ్యాప్తంగా, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)లో పరిశోధనా కేంద్రాలనే ప్రారంభించాలని బీసీ అసోసియేషన్లు డిమాండ్ చేశాయి. మంగళవారం ఓబీసీ పార్లమెంటరీ కమిటీలోని 30 మంది సభ్యులతో హెచ్‌సీయూలో బీసీ అసోసియేషన్ల ప్రతినిధులు సమా వేశమయ్యారు. 30 బీసీ సమస్యలు, వివిధ అంశాల మీద చర్చించారు. పార్లమెంటరీ కమిటీ చైర్‌పర్సన్ రాజేష్ వర్మ, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌ను కలిసిన వారిలో హెచ్‌సీయూ ఓబీసీ ఎంప్లాయి స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఈ వెంకటేశ్, అధ్యక్షుడు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుర్గేష్ సింగ్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కేతన్, జాతీయ కార్యదర్శి సాయికిరణ్ తదితరులున్నారు. రోస్టర్ ను తప్పకుండా పాటించాలనీ, ప్రొఫె సర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాడర్లలో 27 శాతం రిజర్వేషన్లను పాటించాలని కోరారు. బీసీ విద్యార్థులకు రీసెర్చ్ ఫెలోషిప్‌ల ను రూ.ఐదు వేలకు పెంచాలనీ, ప్రధాన మంత్రి రీసెర్చ్ ఫెలోషిప్‌లో రిజర్వేషన్లను పాటించాలనీ, ఎంప్లాయ్ క్వార్టర్స్ లొకేషన్‌లో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపారు. వర్సిటీ ల ఉపకులపతుల నియామకంలో జాతీయస్థాయి కమిటీల్లో బీసీలను జనాభా ప్రాతిపదికన నియమించా లనీ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కు ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ వారు పరిశోధన కోసం ఇచ్చే ఆర్థిక నిధుల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ క్రమాన్ని మార్చే దిశగా... బ్రిక్స్

నెల్లూరు నరసింహారావు



దక్షిణాఫ్రికా రాజధాని జొహన్నెస్‌బర్గ్‌లో ఆగస్టు 22-24 తేదీల్లో జరుగుతున్న శిఖరాగ్ర సమావేశం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నది. 2009లో రష్యాలోని ఎకాటరిన్ బర్గ్‌లో ఐదు దేశాల సభ్యత్వంతో మొట్ట మొదటి సమావేశం జరిగింది. 15వ బ్రిక్స్ దేశాధినేతల సమావేశం మంగళవారం నుంచి జరుగుతున్నది. బ్రిక్స్‌లో చేరేందుకు 40దేశాలకుపైగా సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడ రెండు విషయాలను ప్రధానంగా గుర్తించాలి. ప్రపంచం ఎలా నడవాలనే విషయంలో భాగస్వామ్యం కోసం అమెరికా నాయకత్వంలోని పశ్చిమ దేశాలకు సమాంతరంగా ఇతర దేశాలు కూడా ఆకాంక్షిస్తున్నాయనేది మొదటి ది. ప్రపంచ రాజకీయాల మీద, ఆర్థిక వ్యవస్థ మీద, ఫైనాన్స్, మీడియాల మీద పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని తగ్గించాలనే ఆలోచన రెండవది.

అయితే బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్‌ఆఫ్రికా దేశాలతో ప్రారంభమైన బ్రిక్స్ ప్రమేయం తో ప్రపంచ క్రమం(వరల్డ్ ఆర్డర్) రాత్రికి రాత్రే మారిపోతుందని కాదు. ఈ శిఖరాగ్ర సమావేశానికి ముందు బ్రిక్స్ పరిణామానికి రెండు సవాళ్ళు ఎదురవుతున్నాయి. మొదటిది సభ్యత్వ విస్తరణ. బ్రిక్స్‌లో చేరటానికి యావత్ ప్రపంచ దేశాలు క్యూలో నిలుచున్నాయి. ఇలా బ్రిక్స్‌లో సభ్యత్వాన్ని ఆశిస్తున్న దేశాల్లో అల్జీరియా, అర్జంటీనా, బంగ్లాదేశ్, బెలారస్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ద కాంగో, క్యూబా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, ఖజకిస్తాన్, మెక్సికో, నైజీరియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉన్నాయి. ఇలా పెద్ద ఎత్తున్న జరగనున్న బ్రిక్స్ విస్తరణ అమెరికా నేతృత్వంలోని కూటములకు, భాగస్వామ్యాలకు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తున్నదన్నది స్పష్టం.

అయితే ఇంత విభిన్నంగా విస్తృతీకరింపబడుతున్న బ్రిక్స్ తక్షణమే బలోపేతం అవగలదా అనే ప్రశ్న ఎదురవుతున్నది. ఇలా విస్తృతీకరించటంపైన బ్రిక్స్ దేశాల్లో బిన్నాభిప్రాయాలున్నాయి. ఈ విషయంలో షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీఓ) అనుభవం ఉపయోగపడొచ్చు. ఈ గ్రూపును రష్యా, చైనాలతోపాటు మూడు మధ్య ఆసియా దేశాలు ప్రారంభించాయి.

అనతికాలంలోనే వివిధ దేశాలను చేర్చుకునేందుకు అవసరమైన నియమాల ను, ప్రక్రియను రూపొందించుకున్నాయి. దాని ప్రతిపదికనే ఇండియా, పాకిస్తాన్, ఉజ్బకిస్తాన్, ఇరాన్‌లకు సభ్యత్వాన్ని ఇవ్వటం జరిగింది.

అమెరికన్ డాలర్ పైన ఆధారపడటాన్ని తగ్గించే ఫైనాన్సియల్ సాధనాలను రూపొందించటం బ్రిక్స్ ముందున్న మరో సమస్య. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌లో ఒక పరోక్ష యుద్ధాన్ని నడుపుతూ అమెరికా తన కరెన్సీని ఆయుధంగా మార్చటం, చైనాకు వ్యతిరేకంగా వాణిజ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతికూలం చేయటంవంటి విషయాలు ఈ సమస్యను సత్వరం చేపట్టేలా చేస్తున్నాయి. దీనిలో భాగమే బ్రిక్స్ న్యూ డెవెలప్‌మెంట్ బ్యాంకును అభివృద్ధి చేయటంతోపాటు ప్రపంచ ఫైనాన్స్ రంగంలో డాలర్ ఆధిపత్యానికి గండి కొట్టటానికి ఒక సమిష్టి నూతన కరెన్సీని సృష్టించాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. అయితే దీనికి మూడింట రెండు వంతులున్న చైనా ఆర్థిక ప్రాబల్యం దేశాల సార్వభౌమత్వానికి, ఆర్థిక స్వతంత్రతకు అడ్డంకిగా ఉంటుందని భావిస్తున్నారు.

బ్రిక్స్ దేశాల మధ్య ఆయా దేశాల కరెన్సీలతో వాణిజ్యం జరగటం మరింత ఆచరణీయమైన పరిష్కారంగా ఉంటుందని చాలామంది భావిస్తున్నారు. చైనా, రష్యాల మధ్య జరుగుతున్న వాణిజ్యంలో యువాన్, రూబుల్ కరెన్సీల పాత్ర సగానికి మించి ఉంది. భారత్ కు రష్యా ఎగుమతి చేస్తున్న చమురుకు రూపాయలలో చెల్లింపును రష్యా అంగీకరిస్తోంది. చైనాతో బ్రాజిల్ చేస్తున్న వాణిజ్యంలో యువాన్‌లో చెల్లింపులు జరుగుతున్నాయి. ఇలా జరుగుతున్న చెల్లింపులలో మూడవ దేశ ప్రమేయం లేనప్పటికీ ఇతర కరెన్సీలలోకి మార్చటానికి, మారకం రేటులో అస్థిరత వంటి సమస్యలను పరిష్క రించవలసిన అవసరం ఉంటుంది. అంతేకాకుండా ఈ గ్రూపులో అంతర్జాతీయ చెల్లింపుల, సెటిల్ మెంట్ల వ్యవస్థను మెరుగుపరచవలసి ఉంటుంది.

బ్రిక్స్ జీ-7 దేశాల గ్రూపుకు భిన్నమైంది. జీ-7 రాజకీయంగా, ఆర్థికంగా, భావజాలపరంగా సారూప్యతగల గ్రూపు. కానీ బ్రిక్స్ ప్రతి కోణంలోను విభిన్నమైంది. జీ-7 అమెరికా నాయకత్వంలో నడిచే గ్రూపు. అయితే బ్రిక్స్ అలాకాదు. చైనాకు ఆర్థిక ప్రాబల్యం ఉన్నప్పటికీ అది అమెరికావంటి ఆధిపత్యంగా మారలేదు.

జీ-7 ప్రపంచం మీద ఆధి పత్యాన్ని చెలాయించేదిగావుంటే దేశాల సార్వభౌమ త్వాన్ని కాపాడేదిగా బ్రిక్స్ ఉంది. జీ-7 గ్రూపు కేవలం పశ్చిమ దేశాలకే పరిమితం అవుతుంటే బ్రిక్స్ వివిధ సంస్కృతుల, నాగరికతల సమ్మేళనంగా ఉంది. పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని కొనసాగించ టానికి పాత క్రమాన్ని(ఓల్డ్ ఆర్డర్) పరిరక్షించేందుకు జీ-7 కట్టుబడివుంటే, ప్రపంచ క్రమంలో మరింత విభిన్నతను, మరింత సమతౌల్యాన్ని సాధించటానికి బ్రిక్స్ దేశాలు కృషి చేస్తున్నాయి.

మోడీని ఓడించి దేశాన్ని రక్షించడమే మా లక్ష్యం : లాలూ ప్రసాద్ యాదవ్

పాట్నా : ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఓడించి, దేశాన్ని రక్షించడమే మా ప్రధాన లక్ష్యమని బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి అధ్యక్షులు లాలూ ప్రసాద్ యాదవ్ మంగళవారం తెలిపారు. 'బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మధ్య ఎలాంటి సమస్య లేదు. తేజస్వీ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారని నాకు తెలుసు. అయితే ఇక్కడ ముఖ్య విషయం తేజస్వీ ముఖ్యమంత్రి కావడం కాదు. కేంద్రం నుంచి బిజెపిని గద్దె దింపడం, 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించడం' అని లాలూ తెలిపారు. రాజ్యాంగాన్ని నిర్మూలించడానికి ప్రధానమంత్రి మోడీ అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, ఆయన్ని ఓడిస్తేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్నట్లని లాలూ అన్నారు.

'మోడీ మాట్లాడే విధానం చూస్తుంటే ఆయన స్పృహ కోల్పోయినట్లు తెలుస్తుంది. వచ్చే ఏడాది కూడా ఎర్రకోటపై జెండా ఆవిష్కరిస్తానని చెప్పుకునే ప్రధాని ఎప్పుడూ చూడలేదు' అని అన్నారు. మోడీ మళ్లీ ప్రధానమంత్రయ్యే ప్రశ్నే లేదు, మోడీకి ఓట్లు పడవని చెప్పారు. సుమారు ఏడేళ్ల విరామం తరువాత లాలూ ప్రసాద్ యాదవ్ తన భార్య రబ్రీదేవితో కలిసి తన పూర్వీకుల గ్రామం ఫుల్వారియాను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో లాలూ మాట్లాడారు. ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీష్‌కుమార్‌ను నియమించే ప్రతిపాదన గురించి ప్రశ్నించగా.. ఆ పదవీలో ఎవరైనా ఉండవచ్చునని లాలూ సమాధానం ఇచ్చారు.

తల్లీబిడ్డల హత్య కేసులో ఉన్మాదికి ఉరిశిక్ష

చిత్తూరు : తల్లీబిడ్డ హత్య కేసులో దోషికి ఏపీలోని చిత్తూరు కోర్టు ఉరిశిక్ష విధించింది. సంబంధించి ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి మండలం గంగిరెడ్డిపల్లికి చెందిన సయ్యద్ మౌలాలి చేపలు పట్టుకుని జీవనం సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన సరళమ్మతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. తాగుడుకు బానిసైన మౌలాలి... సరళమ్మ పెద్ద కుమార్తె గంగులమ్మపై అత్యాచారం చేసేవాడు. ఈ విషయం తెలుసుకొని నిలదీసిన సరళమ్మను 2020లో ఇంట్లోనే హత్య చేసి గ్రామ సమీపంలోని పెద్ద ఏరులో మృతదేహాన్ని పడేశాడు. తల్లి గురించి పిల్లలు ప్రశ్నించడంతో మీ అమ్మకు కరోనా సోకిందని, ఆస్పత్రిలో ఉందని నమ్మబలికాడు. పిల్లలతో సహా బెంగళూరుకు మకాం మార్చేశాడు. తన తల్లిని ఏం చేశావంటూ ప్రశ్నించిన గంగులమ్మనూ హత్య చేసి, మృతదేహాన్ని మాయం చేశాడు. ఈ రెండు సంఘటనలూ 2020 ఆగస్టులో చోటుచేసుకున్నాయి. తల్లీబిడ్డ కనిపించకుండా పోవడంతో 2021లో సరళమ్మ సమీప బంధువు ధనమ్మ తంబళ్లపల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మౌలాలిని అరెస్టు చేసి హత్య, పోక్సో చట్టంతోపాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విచారణ తుది దశకు వచ్చి నేరం రుజువు కావడంతో అతనికి ఉరి శిక్ష విధిస్తూ చిత్తూరు ఏడిజె కోర్టు న్యాయమూర్తి రమేష్ మంగళవారం తీర్పు చెప్పారు.